శ్రీ

స్యమంత కొాగంతము.

ఇది,

శ్రీమత్కవితాచతుర తురగా వెంకమ్మామరవాఁడి

రామయోభయ కవిప్రణీతంబై

దేశోపకారి పత్రికాధిపతులగు,

సత్తిరాజు-సీతారామయ్యగారిచే

సకలసుకవిజన హృదయాహ్లాదకరంబుగ

ఏలూరు

దామరాజు-శివరామయ్యగారి

శ్రీష త్రిపురసుందరీముద్రాక్షరశాలయందు

ముద్రింపించి ప్రచురింపంబడియె.

౧౮౯౩-సం॥

వెల అణాలు ౧

శ్రీ మేధాదక్షిణామూర్తయేనమః.

:0:

సీ॥ యేభవ్యలావణ్యశోభావితానంబు - తానంబుజాంబకుదర్ప
మార్చు । నేపుణ్యచారిత్రపుష్పాద్యాపదానంబు-దానంబుసల్పుఘోరైన
రాశి । యేమేటిసతతబుధేభ్యసన్మానంబు-మానంబుఁబాపుదుర్మనుజ
తతికి । నేయోగ్యకుశలదాయియశోవిగానంబు- గానంబునేయులోక
ప్రతాన । మతఁడుపార్వతీశ్వరావదాతచ్ఛద । మానసాయితాత్మ
మానసుండు । తేజరిల్లుసత్తిరాజుసీతారామ । య్యాభిదానమంత్రియ
నఘుతంత్రి॥

ఆ॥గీ॥ సుజనుఁడతఁడుత్రిపురసుందరీముదాక్షు।లాలయంబునందు
నచ్చుగూర్చి । మాననీయమీస్వమంతకోదంతప్ర । బంధమూర్వియందు
ప్రచురపరచె॥

అమరవాది-రామయ్య.

ఏతద్గ్రంథకర్త యీగ్రంథస్వాతంత్ర్యమును మాకొసగివైచిరి
గనుక గవర్న్మెంటువారి కాపీరైటుచట్టప్రకారము మాచే కాపీరైటు
చేయించుకొఁబడినది.

౧౨-౯-౩
ఏలూరు.

ఇట్లు,
సత్తిరాజు-సీతారామయ్య.

శుద్ధపత్రిక.

పుట	పంక్తి	తప్పు	ఒప్పు
౧	౨	భక్త్రైణ	భక్త్రైణ
...	...	గ్రహారంతర	గ్రహారాంతర
...	౧౮	రేఖానాసల్	రేఖనాసలు
౨	౬	దయిర్యా	ధైర్యా
...	౧౦	స్త్రిరతర	స్థిరతర
...	౧౧	రాందో	రాంధో
...	౧౯	కొరకయి	కొరకై
...	౨౨	భట్న	భట్టు
...	౨౯	ప్రాకృతి	ప్రాకౄతి
...	౯	శ్యమంత	స్యమంత
...	౧౧	ప్రాతా	వ్రాతా
...	...	భృతి	భృతీ
...	౧౪	శార్వరి	శార్వరీ
...	౧౮	యున్నదదియు	యున్ననదియు
౪	౨	లెవరోయంచుఁ	లెవ రాకొక్కయనుచుఁ
...	౭	వాసంబటు	వాసంబయి
...	౮	గోత్రాత్మభవాధిపాంగ్రి	గోత్రాత్మభవాధిపాంగ్రి
...	౧౫	తదిష్ట	తదిద్ధ
...	౧౮	ధాముదు	ధాముడు
...	౨౧	గానికడమ	గాకకడమ
౫	౨	గాడేయనుచుఁ	గాదేయనుచుఁ
...	౩	అరుదొడు	అరుగుదెండు
...	౫	బాలెమర్త్యగ్రా	బాలెమర్త్యగ్ర
...	౧౪	మన్ననని	వర్యుండు
...	౧౬	ననఘు	ననఘ
...	౧౯	సఖుడు	సఖుని
...	౨౨	చాతుర్య మెయి	చాతుర్యా మేయు
౬	౨౪	దైవుడైసోమేశ్వర	దేవుడైనసోమేశ్వర
...	౨	అనఘోష్టనిషదంజన	ఆనఘోపనిషదంజన
...	౬	ప్రొడులై	ప్రౌఢులై
...	౯	లెనకారు	వినకారు
...	౨౩	కందర్పాతి	కందర్పారాతి
౭	౨	యాబిధానులు	యాభిదానులు
...	౬	కులాహిబాజ	కులాహ్వాద్యన్నయాచార
...	౧౦	దర్శితోరు	ధర్శితోరు
...	౧౯	దృగ్వరయ	దృగ్వారయ

పుట	పంక్తి	తప్పు	ఒప్పు
...	౨౪	నిత్యవత్తా	నిత్యవ్రత్తా
...	౨౯	తత్త్య ప్రేతు	తత్త్యపేతు
...	౯	బాలంబ్బాల్చి	చాలంబ్బాల్చి
౫	౧౧	శాంబళీ	శాంబరి
...	౧౪	కీర్తిబే	కీర్తిధే
...	౨౩	కంకులమంవే	కంకులమండే
...	౨	నాయసుణ్	నాయమణ్
౯	౬	గాత్రిరె	గాత్రిలె
...	౨౯	అతని	ఆతని
...	౨౮	యెవ్వాని యోచనంబు	యెవని ఆలోచనంబు
౧౦	౧౨	వశంషద	వశంవద
౧౧	౨౨	పూర్దయి తేయు	పూర్ధరై చేయు
...	౪	శ్య	స్య
౧౨	౨౫	ధామంబు	నామంబు
...	౧౦	శ్యచుంత భాళ్య	స్యమంత
౧౩	౧౧	గోపాలాధ్యాత్మ	గోపాలాద్యాత్మ
...	౧౫	కుట్టికమాంబులు	కుట్టిమంబులు
...	౨౧	శేఖేయసాల	ఖేయసాల
...	౧౯	హారమయూ	హిరమయూ
...	౨౬	జంత్తురాసులు	జంతురాశులు
౧౪	౨౮	ద్వేవనందను వసుదేవ	దేవనందనుఁడవ్వసుదేవ
...	౨౯	ద్వివిథ ప్రళంబ	ద్వివిధ ప్రళంబ
...	౯	కాదేశంబున	కాధే దేశంబున
...	౨౦	పారాయణుడయి	పారాయణుడై
౧౫	౧౩	విహృతీభ	విహృతీఛ
౧౯	౧౯	రామకయింకర్య	రామకైంకర్య
౨౦	౩	తత్ జ్యోదితానఘ్యణ్	తద్యోదితంబైన స్యమంతమణ్
౨౧	౩	కామహాషణి	కామహర్షణి
౨౨	౫	శాత్యధిక	శాయ్యధిక
...	...	తృషిత	తృషిత
...	౧౩	[illegible]	దంతంతమణ్
౨౩	౮	చార్యుశ్చ్యమంత్ర కాంతు	చారుతరస్యమంతరుచి
...	౨౮	[illegible]	నిశ్చయంబుగణ్
...	౧౫	దెలిస్యో	దెలిసె
...	౬	నాతణ్ హృసదవన	నార్తిసరసదవన
౨౪	౩౦	దద్విజాతియా	ద్విజాతియా

పుట	పంక్తి	తప్పు	ఒప్పు
౨౬	౧౦	రాగంబున	రాగంబునన్
...	౧౬	ప్రతిత	ప్రజిత
...	౧౨	యొక్కొఢ	యొక్కడ
౨౭	౧౧	యూతని	ఋూతని
౨౯	౧౧	రువడిచేయుదము	బరువడిచేయుదము
...	౫	ముఖయిక	ముఖైక
...	౧౯	రాగోట్కక	రాగోల్కక
...	౨౬	ద్విశీష్మైణనముల్	ద్విశీష్మైణమ్ముల్
౩౧	౨	లత్రాంత	లతాంతా
...	౧౪	శక్రవజము	వశక్రవజము
...	౧౯	గృహ	గృహ
...	...	యొచటన్	ఋచటన్
౩౨	౯	జడిన	సెడిన
..	౨౪	కముద	కుముద
౩	౪	సౌరభ	సౌరభ
.	౬	మించు	వించు
.	౧౦	శలశమంతంబున్	స్యమంతంబున్
.	౧౨	శ్యమంతక	స్యమంతక
	౩౦	ఘనాఘనబ్బ్యుత	ఘనాఘనచ్యుత
౩౫	౯	భయిరవ	భైరవ
...	౧౦	జ్యోరుహా	జ్యోరుహ
...	౧౩	టోపులయిల	టోపులై
...	౨౯	నిక్కముఖిలా	నిక్కముఖలా
...	౯	గ్రహహాళి	గ్రహపాళి
...	౨౨	స్యాతాంత్రబో	స్యాతాంత్రమో
...	౨౫	భాస్వత్స్యర్ష ఘంబట్ల	భాస్వత్స్పర్ష పంబట్లు
...	౨౯	రభ్యద్రదనాగ్ర	ప్రారజ్యద్రదనాగ్ర
...	౩౦	ప్రాణాశుగాబీశ్వరా	ప్రాణాశుగాహీశ్వరా
౩౭	౩	ముహూముమ్ముశ్చ్వై	ముహుమ్ము పమ్ముశ్చ్వాద
...	౬	మచ్చయయిసత్వభూ	మిచ్చమైసర్వభూ
౩౮	౩	సమాత్ర	సమీక్ష
...	౫	గంవలయు	గుపలయు
...	౬	నీరజ	నీడజ
...	౭	సమీరవారికా	సమీరవాతకా
...	౧౫	పాంథద్విద్య్వవ	పాంథద్విడ్వ్యవ
...	...	కిరీట్లక్షైక్రాళోక	కిరీటకటక్రైకాలోక

పుట	పంక్తి	తప్పు	ఒప్పు
౩౯	౧	ధరాప్రద్ధృశ	ధరాదృద్ధృశ
...	౧౧	మచ్ఛ్రీపోంతర	మచ్ఛ్రీవోంతర
౪౦	౨	బంపువై	జంపులయి
...	౪	ప్రభాల	ప్రభాలు
...	౧౩	మం దర	మందుర
...	౨౫	సయికత	సైకత
౪౫	౬	భర్త్రి	భక్తి
...	౧౧	రతులేసగ	రుతులేసగ
...	౧౩	గుంజన్మంబు	గుంజన్మంజు
...	౧౬	మానిల్పుపేత	మానిన్యుపేత
...	౧౭	జనములుగ్రీవులై	జనములుద్రవులయి
...	౨౩	కృషుణ్డం గనతో	కృష్ణుండంగనతో
...	౨౪	భటుల్	భట్లు
౪౬	౭	నిజలేశ్యమునకు	నిజవెశ్యమునక
...	౧౩	గతాసవయి	గతాసులై
...	౧౪	భృత్సతతి	భృత్యతతి
...	౧౬	నగ్గింపధీరమణీ	నన్గింపదీరమణీ
౪౭	౧	పరులకు	పరులకు
...	౩	వృష్టి	వృష్ణి
...	౭౨	ఋతుమకులా	ఋతుకులా
...	౨౭	పూహింపంగవేకూ	పూహింపంగలేకూరకా
...	౨౮	తదియామముణ్	తదియ్యాఘమున్
౪౮	౩	దైతేయాసయిరించు	దైతేయారిసైరించు
...	౫	బ్రతుకటు	బ్రతుకబ్బటు
౩౯	౧౩	వచించిదీనతణ్	వచించెదనతన్
...	౧౬	మనోహరోపార	మనోహరాపార
	౨౫	క్వణనీ	క్వణన
౫౦	౩	సువరణ	సవర్ణ
	౩౦	కంకణార్మికల్	కంకణోర్మికలు
౫౨	౩౦	నాగల్	నాగలు
౫౩	౬	పాదద్వయంబట్టి	పాదద్వయింబట్టి
	౨౪	పరికరలిత	పరిక్లిలత
౫౪	౧౯	గయికాని	నైకాని
...	౨౩	వెల్వాడి	వెల్వాడే
౫౫	౫	యెల్లగండు	యెల్లదండు
...	౯	పాదోనిధాన	పాథోనిధాన

శ్రీ ర స్తు.

శ మ ం త కో ద ం త ము.

శా॥ శ్రీసత్యాఖ్యలతా శ్రితాంగదివిజోర్వీజప్రవాళస్మర। ప్రాసచ్ఛాయ జటాభమైణధరుగోరంటాగ్రహారంతర। ప్రాసాద స్థితువాసిరెడ్డికులభూరామయ్యా హృద్వర్తనుఁ। శ్రీసోమేశ్వరదేవుఁగొల్చెదనత క్షేమంకరుఁ శంకరుఁ॥౧॥ సీ॥ యేరామగిరిరాట్కుమారి యాటెరిగించునలఘునితంబ బింబానుకలన। నేదేవిజలజాక్షుసోదరి యాటదానెరపు పద్మోపమనేత్రగరిను। నేరాజవదనగజారివాహన యాటప్రకటించు మధ్యమభవ్యలీల। నేతన్విగజవక్త్రమాతయాటనిరూపణమొనర్చు నూరుకాండప్రశస్తి। నట్టిశ్రీవాసిరెడ్డి రామయ్యమాన। సాంబుజాలంబచికుర రోలంబరక్షి। తశ్రితకదంబవసితకదంబగమన। హసితకాదంబ జగదంబనంబగొల్తు॥ ౨॥ ఉ॥ శ్రీరుచిరంపుచన్నుగవచెంథరమంచమురంబునందుఁజె। ల్వారగలోకపాలనగతాంతరరాగఝురంబుపైఁబొం। గారెననంగదివ్య జటిలాళికిగన్పడు శౌరిమతుఁకృతి। ప్రేరణకార్యభిష్టకరుప్రేమ భజించెదనిప్సితార్తికిఁ॥ ౩॥ చ॥ సతతముమాకభీష్టశుభసంపదవుతలోకమాతవాః। పతితనుజాతచక్రధరభాస్వదురచ్ఛలపీఠికాంతర। స్థితిసముపేతనిర్జర సతీజనదాస్యసమేతలేశమా। త్రతతరకృపాకటాక్షధనదత్సకలాశ్రితజాతబేరిమిఁ॥ ౪॥ ఉ॥ చేతులుమోడ్చి మ్రొక్కెదవిశేషతరాయువుగోరివారిరు। ట్భూతికిభక్తకల్మష కఠోరధరాధరపాకభిద్భుజా। హేతికిసర్వలోకచయసృష్టిసముద్యమ నైపుణీతత। ఖ్యాతికిపాదనమ్రవివిధామరజాతిహంసవీతికిఁ॥ ౫॥ సీ॥ జలదంబుకైశ్యంబుచంద్రరేఖానొసల్‌చంచరీకావళిసదృష్టి। మదనదర్పణము సద్వదనముబింబమధరము మౌక్తికమాలఘంతపంక్తి। కౌముదిహాసంబుగళమంబుజమురోమపాళి యుత్పలమాలవసుమతికటి। భద్రకరంబులు భవ్యతరోరువుల్ సరసిజంబులు విభాస్వరపదములు। గానఖిలవృత్తమయదేహమైనిజేశ్వ। రాస్యవిభవోజ్జ్వలద్రసనాగ్రపీఠ। మందుగొల్వుండ శ్రీశతానందురాణి। వాణివిహరించుగా తమవ్వావసరణి॥ ౬॥ ఉ॥ చామ

రకర్ముభక్తకలుష శ్వసనాదిమనేత్రకర్మును। ద్ధామకరాగ్ర పూతకరణద్వైప
సరిద్ఘటితార్ణవార్ణునా। నామిళదంత్తరాయ మిషనాగసుపర్ణ సువర్ణవ
ర్ణవి। ద్యామహిమాభి పూర్ణుసతతంబుభజింతునభీష్టసిద్ధికిన్॥ ౭॥ సీ॥ నిజ
హేతువీర్యమగ్ని యదాల్పలేదమ్యో నితని తేజంబున కెవ్వడీడు తనపిన్ననా
డె ఘాతనతప్పుబట్టె నీదారకళాప్రౌఢికిదారయవండు। శరఘాతమునక్రౌం
చశైలంబె భేదించెనిమ్మేటి ధయిర్యానకెద్దియుద్ది। యాత్మాకృతికిమన్మథా
నుజలేమోహమెనసిరీతని కాంతికెవడుమాద్రి। యనుచునిఖిలసుపర్వులేయనఘు
నెంతు। రట్టియతిశూరునతుల విద్యావిహారు నసమధీరుశుభాకారునఘవిదూ
రు। హరుకుమారుకుమారుమదాత్మదలతు॥ ౮॥ స్రగ్ధర॥ జేజేయంచున్ భజింతున్
స్థిరతరశుభసంసిద్ధికై స్వోదయోద్భా। రాజద్వీరోగ్రరౌద్రున్ రసరుహసయో
నబ్రహ్మాముఖ్యాధ్వరాంధో। వ్యాజీభూతోరుదక్షాధ్వరపరికరవిధ్వంసనప్రీ
తరుద్రున్। భ్రాజత్సత్కామరద్రున్ ప్రధనజయరమాభద్రు శ్రీవీరభద్రున్॥ ౯॥
సీ॥ స్వహరితమస్థితి వరలించె నెవ్వాడు కమలాప్తకబళనోద్గమనగరిమ। నాత్మ
ప్లవంగనాయక తనెవ్వడు తెల్పె తటినీమనోహరోత్తరణపటిమ। నిజమహాసగచ
రనియమంబు నెవ్వాడు ప్రచురించె దైత్యగోత్రహరణమున। తనసదాగతివి
భూత్తమత నెవ్వడు సూపెనవనిజాకుశలాన్వితాగమమున। నట్టిధీమంతుబల
వంతునధికశాంతు। నమితదాంతు కృపాస్వాంతు నహితహంతు సుగుణవం
తుయశోవంతు సుకృతవంతు। భాగ్యవంతు హనూమంతు బ్రస్తుతింతు॥ ౧౦॥
మ॥ ప్రణుతింతుంజతురోక్తిసిద్ధికొరకయి ప్రాచేతసుంబాదరా। యణుశ్రీహ
ర్షుని కాళిదాసుజయదేవాఖ్యున్ మయూరార్యుబిల్హణుమాఘున్ భవభూతి
భారవిసుబంధాభిఖ్యసోమిల్లిమ। ల్హణుగీర్వాణ కవీంద్రులన్ వివిధవిద్యా
ప్రౌఢీమాసాంద్రులన్॥ ౧౧॥ ఉ॥ నన్నయభట్టుదిక్కహవి నాచనసోమనసల్లసా
నిపె। ద్దన్నహళక్కిభాస్కరుని తమ్మనతిమ్మన శంబుదాసుభీ। మన్ననురా
మకృష్ణకవిమల్లన సూరనపోతరాజునా। త్మన్నుతియింతుమత్కృతి సమాప్తి
కినాంధ్రకవిత్వధుర్యులన్॥ ౧౨॥ ఉ॥ కూరుపలేరుగాని మదిగొంకిసుమంతయు
లేకదుష్కవుల్। దారిదితప్పటంచు నలదాతలకున్ విరసత్వమాత్మనై। వా
రగసారె బక్కదురు బల్కనసేమిచమత్క్రియాపరి। షాక్కరతనొప్పుకబ్బ
మురసజ్ఞులహాయనిమెచ్చుకుందురే॥ ౧౩॥ చ॥ కవివిఘుతాపశబ్దబలిగాంచుచు
ప్రాకృతిసత్పదార్థశా। త్యవరజరత్పశుక్షు తనవామిషఖండములేకదృష్టిను। త్స
వమునగొంచు సజ్జనమదల్చిన కావనిబర్వుచుర్విగా। కవులవలెన్ బ్రవర్తిలెడు

కాకవులక్ గణుతింప నేటికిక్॥ ౧౪॥ వ॥ అని యిష్టదేవతానమస్కారణంబును
సుకవినివహబహూకరణంబును కుకవిప్రకరనిరాకరణంబునుం జేసి యస్మదీయ
హృదయాంబుజంబున బురాతనకృతసుకృతవాసనా విశేషంబున లభించిన కవి
త్వప్రాజ్యసాంమ్రాజ్యంబున కనుపూజ్యంబగు భగవదకల్పకథాకల్పనంబు కం
బె ఫలంబెద్దియని తద్దయు నూహించి తదుత్సాహకు తూహలదోహల ప్రాం
చితుండనై పాంచజన్యధరపరమగుణ మణిసంచయప్రపంచవర్ణ నాకర్ణ
నోత్కంఠితోదారసూరివరాదరణీయంబుగా సనాతననవినూతన మహాకవిగ్రా
మణిసమూహానుగ్రహంబున జతురవచనరచనాను బంధబంధురంబగు నొక్క
ప్రబంధంబు శమంత్తకోదంత్తాఖ్య నొనరింపంబూనియున్న సమయంబున॥
౧౫॥ సీ॥ నిరతక్షమాధురంధరమారుతాహారహారపాదాబ్జ భృంగాయితా
త్ము। డవిరతసత్యప్రతాపదేశా రామరామపరభృతి కృతామలోక్తి। శైవపు
రాణాది సత్కథాకాసారసార మరాళితోదారబుద్ధి। గురుబుధాలాపకంధ
రని నాదాభోగభోగాశనోత్తమిభూతచిత్తు । డెవ్వడట్టిజగద్విదితైకవాసి।
రేడ్డివంశాంబునిధి శార్వరివిభుండు। వీరయపితృవ్యుడయ్యెందుకూరివాసి। రా
మయాభిఖ్యుడాత్మాంతరంగమందు॥ ౧౬॥ క॥ క్షితిరుహముఖ్యాఖిల సంతతి
నాకులభించ్చెగాని తత్సంతతివి। శ్రుతిమూలంబగుకృతిసం। తతిచూడాభూ
షణంబొదవదయ్యెగదా॥ ౧౭॥ క॥ కవికిష్టార్థములిడపా। ర్థివుడక్ గానైతినె
ట్లుకృతి సేకురునై । నవిచారం బేమిటికిక్। శివునికరుణయున్న దదియు జేకుర
కున్నే॥ ౧౮॥ గీ॥ కృతిరచింపదగినకృతమతు లెవ్వరో యెరుగదగుమదీయహి
తునివలన। ననుచుదలకుతూహలాయత్తవృత్తివి। ప్పర్లకుప్పమునకు వడిగవ
చ్చి॥ ౧౯॥ చ॥ విధిసవనాగ్నినెద్ది ప్రభవించెతదంబు జసంభవాజ్ఞచే। పృథు
నృపకీర్తిసంస్తుతికి నెద్ది ధరిత్రికివచ్చెనట్టి మాగధకులమందుబుట్టినజగద్విదితుక్
సరికొండమందిరాఖ్యుధృతియుతుక్ మదీయహితుకోటమరాజును గాంచియిట్లు
నుక్॥ ౨౦॥ కృతమతివినాకనారత।హితుడవరసి చెప్పుమయ్యకృతి జెప్పింపన్।గు
తుకమొదవెనదినాకే। గతి జేకురునెవరు కావ్యఘుటనాచతురుల్॥ ౨౧॥ మ॥ అన
నానందము జెంది వందియనునయ్యా పైడికిక్ రత్నము న్చినయట్లయ్యెభవత్కుతూ
తోడు వరభృద్వైశ్మ ప్రతిష్ఠాదిశో।భనసంస్థాన శిరోవతంసమయి తత్ప్రఖ్యా
తికాధారమై। యెనయంజాలుకృతి న్వహించుటయు సెూ యేమందు నీభాగ్య
ముక్॥ ౨౨॥ గీ॥ వాశిరెడ్డ్యన్వయమున నుద్భవమునొంది। సకలబుధవర్యసంస్త
వ్యచమ్యుడవయి।నట్టిధన్యాత్మునకు నీకు నాత్మకులప। విత్రముగ భవ్యకృతిని జెప్పిం

పబోలః॥ ౨౩॥ క॥ నీయభిలాషముసఫలము। సేయంగలయట్టిసుకవి శేఖరులెవ।
రోయంచునించుకమన। స్తోయజమున నరసిమరలవో ద్రోసనివెఱ్ఱ॥ ౨౪॥ క॥ ధర
సమరవాదిరామయ। తురగా వెంకయ్య సాటిదొరయగలకవీ। శ్వరులగన లేము
వారల। కరుణబడయుదేనినీకుకబ్బంబబ్బుఱ్॥ ౨౫॥ మ॥ చనియాప్రాజ్ఞుల వేడుకొ
మ్మనిసహర్షంబంది మేనొంటిబో। యినసత్కావ్యతదీయదర్శనముజేయింపంగ
రమ్మంచునా। య్యనఘున్వ్వందికులీను దోడుకొనితానక్కామ్మటీడస్మదీ। యనివా
సంబటు యుల్లసిల్లమును గోడస్విటికిఱ్ గ్రన్ననఱ్॥ ౨౬॥ మ॥ అనురాగంబున నే
గుదెంచిహితుడౌ నవ్వందిమూలంబుగా। ననుగోత్రాత్మభవాధిపాంఘ్రిభ
జనానందుఱ్ హనూమత్కృపా। భినవోద్భూతకవిత్వలాభుదురగా వెంకయ్యనా
ముఱ్ సుధీం। ద్రనితాంతప్రియదప్రబంధరచనుఱ్ దర్శించిసద్భక్తితోఱ్॥ ౨౭॥ ఉ॥
చేతులుమోడ్చిదండమిడి సేమములారసి పల్కెనోసుధీ। నేతభవత్ప్రభావము
మనీషులుదెల్పగ వింటిమిమ్మువి। ఖ్యాతిగగంటినేదు ముదితాత్ముడనైతిసమస్త
సద్గుణ। శ్రీతమకొక్కవిన్నపముజేతుగృపామతి చిత్తగింపుడీ॥ ౨౮॥ ఉ॥ త్క్మారు
హావాపికాప్రభృతి సంతతులెల్ల లభించెతచ్ఛుభో। దారనిదానమైన కృతిసం।
తతిమాత్రము దక్కనోగుణో। దారతదిష్టసంతతి వతంసముమీకృపచేతగా
నిచేకూరదు కానమాకునదిగూరిచి ధన్యునిజేయుడీదయఱ్॥ ౨౯॥ సీ॥ తరళం
బులేనిముక్తాదామకము మాణిక్యకములేని విలాసవిపినమువలె। నమృతధా
ముదులేని యామినిచందాన చంచలాలతలేనిజలదమట్లు। జాలపాదములేనిజల
జాకరముబోలె వాసనలేనిపుష్పంబుకరణి। సౌధరాజములేని సాలంబువైఖరి
నలినబంధుడులేని నభముభంగి। కవివరుడులేని ప్రభునోలగంబులీల। గాదెస
ద్గ్రంథమేర్పాటుగానికడమ। సకలసంతాననివహంబుసంఘటిలుట। కృపను
మాకట్టికొరతమాయింపవలయు॥ ౩౦॥ ఉ॥ క్షోణివిభుండగాననుచు జుల్కన
జూడకుడయ్యనన్నుమ। త్ప్రాణసుతాలయాదివి విధస్వముదేవరవారిదంచు
న। క్షీణధృతిఱ్ మదాత్మగృపగీల్కొనబల్కనకమ్మటీసివా। క్షోణికిసాహసం
బున కరీణతరాద్భుత మందినామదిఱ్॥ ౩౧॥ ఉ॥ ఈనరవర్యుడార్యభజనైకప
రుండు పరోపకారసం। ధానియువాసికెక్కె బుధజనప్రభవుండునగణ్యపుణ్యాచ
ర్యానిరతాత్ముడట్లగుట నస్మదనుగ్రహ పాత్రుడంచునేం। తేనియుతన్మనోరథ
ముదీర్ప నొడంబడియిట్లుబల్కితిఱ్॥ ౩౨॥ గీ॥ తలపసరసప్రబంధసందర్భము
నకు। చతురుడస్మత్సఖుండుమత్సదృశుడమర। వాదిరామయగారునీవాంఛనే
ను। నాకవిగ్రామణియు దీర్తుమనిననలరి॥ ౩౩॥ క॥ ధరమీరిరువురుసమకావ్య

రసోజ్జ్వలులనుచు వందివరుడని యెఱఁగ మీ। రిరువురు నస్మదభీష్టము। కరుణం దీర్పుట శుభంబుగా జేయనుచున్॥ ౩౪॥ క॥ విదితసుకృతోద్యమవిశా। రదుఁడగు నవ్వాశిరెడ్డి రామయ యనుఁడెం। చుదమా కవివరు కడకీ। రుదయన్ నాతో సరగ నరుదెం డనగన్॥ ౩౫॥ అ॥ గీ॥ నిరతి నేను వందివరుడు కోటమరాజు కమ్మటీని వెంటగదలివేగ। నస్మదాప్తవాసమగు బాలెమర్త్యగ్రా। హారరాజమునకు నరుగుదెంచి॥ ౩౬॥ సీ॥ అమలకళానుభావము చేత నెవ్వాఁడు కువలయాహ్లాదంబు గుదురుకొల్పు। సన్మార్గవర్తన శాలియై యెవ్వాఁడు ప్రబలతమస్సంహరణ మొనర్చు। నాలోకమాత్రసమారూఢి నెవ్వాఁడు సకలారిహృద్భీతి సంఘటించు। బహుళపసుత్యాగను హిమచే నెవ్వాఁడు సంశ్రితవిబుధసంచయము మనుపు। నట్టిద్విజరాజు మత్సహాధ్యాయి నమరవాది రామయకవిచంద్రుఁ భాగ్యసాంద్రుఁ। ద్రౌపదీపరిణయమహాగ్రంథకర్త। దనరగ నిమన్నె మేటి ప్రార్థనము దెలిపి॥ ౩౭॥

క॥ చను దెండు మీరు మాతో। నని వేడి తదగ్రహారికాగ్రణి నిందోడ్కొని కృతిరతితో నిం। పెనయగ నయ్యెండుకూరికే తేరంగన్॥ ౩౮॥ గీ॥ ఆత్మగేహమున కునకొమ్మమన్ననని। మమ్మ దోడకొని ముదమ్మ నజని। యర్ఘ్య పీఠములను ఖాసీనులనొనర్చి। యసదృశానురాగమతిశయిల్ల॥ ౩౯॥ సీ॥ తన పెదతండ్రి నందననందనుండగు ననఘు। ప్రచారిసుబ్బయ్యగారి। దన తాతగారి పౌత్రుని పౌత్రుఁడగు సంవిదవధాను పెదవీరయాభిధాను। దనయగ్రభవు నగ్రతనయుని దారమత్యభిరాము చిన్నవీరయ్యనాము। దనకూర్మిమిత్రు తద్గ్రామణి గ్రామణి నల బెహరా వెంకయాఖ్యమంత్రి। దనసఖుఁడు చేవబసవయ్యధన్యు నాది। వివిధహితబంధుజనము రావించి ప్రేమ। దనయభిప్రాయ మెరిగించి తదనుమతిని, బడసి మాతోడ నిట్లనిపలెఁ భక్తి॥ ౪౦॥ క॥ మామకభాగ్యమున బుధగ్రామణ్యభినందనీయ కవితాచాతు। ర్యామెయులబ్బి తిరమౌ నామత్కౌతూహలంబు సఫలంబయ్యెన్॥ ౪౧॥ గీ॥ మీరలస్మన్నియోగంబు చేరచించు। కృతిని గోరంటవాసి మదిష్టదేవుఁడైన సోమేశ్వరస్వామి కంకితంబు। జేయుడయ్య కృతార్థత సేకురంగ॥ ౪౨॥ వ॥ అని కర్పూరతాంబూల జాంబూనదాభరణాదిప్రదానంబుల మమ్మాసత్కరించిన హర్షోత్కర్షతరంగితస్వాంతరంగులమై నేను నుమదీయసఖుండగు నమరవాది రామయ్యకవీంద్రుండును ప్రబంధనిర్మాణంబునకు పక్రమించితిమి తదాదికారణంబును కృతి తిలకాయమానంబునగు నేతద్భవ్యకావ్యకల్పనా ప్రేరణకరుండగు వాశిరెడ్డి రామయ వంశావతారంబభివర్ణించెద నెట్లనిన॥ సీ॥ ౪౩॥ సౌరతరంగిణీ సంభవస్థానంబు బలిపుణ్యజనశిరః పద్మరాగ। మలఘు

గయానసముజ్జ్వలమహీశ్వర ఫణాభృతమణీ తతఘృణిద్విగుణితంబు। సనకాదిము
ని మనస్సౌధప్రదీపంబు లక్ష్మీకరాబ్జోపలాలితంబు। ననఘోపనిషదంజనా
లోక్యనిధివిభాస్వర వికుంఠతపమాభాగ్యముద్ర। మైబరగునెద్దియట్టి కంజాక్షు
పాద। మందుదయమయ్యెమార్గణప్రాణ్యవనము। భూరిబాంసవపైకశృంగా
రవనము। సుకృతభూదేవభజనముశూద్రజనము॥౪౪॥ శా॥ ఆవర్ణంబునకొం
దఱుగ్రతరశౌర్యప్రౌఢులై స్వాంచితా। జ్ఞావర్ణంబుననొప్పుకమ్మ వసుధాచ
క్రంబునన్ భూరిసంరాధ్యాత్తింబరిపంధిసంఘములచేతన్ మ్రోడుగాజేసియెం
త్తేవర్ధిల్లిరికమ్మ వారననకుంఠీభూతభవ్యప్రధన్॥ ౪౫॥ ఉ॥ ఇమ్మహి కమ్మవా
రిగణియింపగనద్భుతశీలురందులో। కమ్మనికీర్తిచేతలెనకారువహించిరి వా
శిరెడ్డివం। శమ్మునబుట్టినట్టి నెరజాణలువారలత్యాగముగ్రశౌ। ర్యమ్మునుసా
హసమ్మునుమహావిభవమ్మునుతింపబోలునే॥ ౪౬॥ సీ॥ గిరిజామనోహరాంఘ్రి
పయోజమదచంచరీకదాత్ములువాశిరెడ్డివారు। వివిధవనీపకనివహసారంగ
వారిధరమూర్తులువాశిరెడ్డివారు। గంధాంధపరపంధిసింధురకేసరీకృతవిక్రము
లువాశిరెడ్డివారు। సజ్జనాపద్ఘోరసాగరోర్వాయితారిణ సత్త్వులువాశిరెడి
వారు। ధృతిజితసుమేరువులువాశిరెడ్డివారు। కృతిసదాసన్నుతులు వాశిరెడ్డి
వారు। వారిలోభూసతులుకొందరైరితకుల। నరులలోకీర్తిగనినాడునాగినీడు॥
౪౭॥ చ॥ పరులవచోనుభావముసభాస్థలినించుకసాగనీడుని। ర్భరనిజసంశ్రితా
శ్రితవిపద్దశలెన్నడుమూగనీడుగ్ర, చ్చరగనధర్మవర్తనములాత్మ పురస్థలినా
గనీడుద, బ్భరలకులోగ నీడుతనభావ మజస్రమునాగి నీడిలన్॥ ౪౮॥
క॥ ఆనాగినీడుగనియెన్। దానందనులన్ గురప్పనాయుడువెంకట। య్యానూ
నాఖ్యులనిజకుల। భూనాయకదత్తబిరుదపుంఖితయశులన్॥ ౪౯॥ క॥ అందగ్ర
జుండుజనదృక్సందోహానంద కరణసంపదలన్సొం। పొందెన్గురప్పనాయు
డు। కందర్పాతిభక్తికందంబగుచున్॥ ౫౦॥ చ॥ అరయగురప్పనాయనికినా
త్మజులేవురుసంభవించిరు। ర్వరనరసయ్యసుబ్బయ యుపాపయవెంకయ
రామయాఖ్యులీ। శ్వరశుభదాంఘ్రిపంకరుహబంభరితాత్ములు నైజదోర్మ
హిమా। పరిముదితాత్మవంశ నరపాలబహూకృత పారితోషికుల్॥ ౫౧॥
సీ॥ అన్యులకపకారమాచరింపగబోరు పరపురంధ్రీజనభ్రాంతి గొనరు స్వప్న
మందైననసత్యంబుబల్కరు న్యాయమార్గంబు నెన్నండువిడరు। వసుధామర
శ్రేణిపైభక్తిదప్పరా। గంతుకచ్ఛటలనుగసరుకొనరు। స్వకులభూవరులయా
జ్ఞాభంగము సహింప। రితరసంపత్తుల కీర్ష్యజెంద। రౌరయిక్కమ్మవారన।

నలగురప్ప| నాయనికుమారులేవురు నరససుబ్బ| యాహ్వయులుపాపయాయ
సువెంకయ్యారామ| యాభిధానులు విలసిల్లిరవనియందు||౫౨|| క|| వారలలోన
గ్రజుడగు, ధీరుడునరసయ్యాగాంచెదృఢగుణయుతుల౯| మారారిపాదభక్తి
వి| హారులచల్లయ్యా బుచ్చయసమాహ్వయుల౯|| ౫౩|| అందగ్రజుండు||
శా|| కల్లల్పల్కకయుంట విప్రవరపత్కంజాత సేవానిరూ| ఢోల్లాసంబుమది
న్వహించుట కులాసౌఖ్యాన్నయాచారసం| పల్లాభంబుననుంట పుణ్యములు
సంపాదించుటలెన్నికెపో చెల్లయ్యాయని భూజనంబనుటచే చెల్లయ్యానావర్తి
లె౯||౫౪|| క|| నయనిధియగుచెల్లయదా| నయవంతులలింగయాప్పయాభిఖ్యు
లను| బ్బయనరసయనామకులత| నయులగనియెధీసహితుల నల్వురనుర్వి౯||
౫౫|| సీ|| దక్షిణతోరువివాదధర్మ సూక్ష్మజ్ఞానకల నాధికుండులింగయ్యాగారు|
ష్మాజనస్తవనీయసత్యధాకేయచర్యాదోహళుండప్పయాభిధుండు| ప్రాజ్ఞలో
కోదితభగవత్కథా సంశ్రవణలాలసుండుసుబ్బయ్యగారు| ప్రాక్పుణ్యవాసనా
పరిలబ్ధధనసముత్కరగుప్తతాశాలి నరసయాఖ్యు| డాత్మహృదయాపదేశసౌ
ధాంతరాళ| సంచరద్ధరపరివృఢజామనోహ| రాంఘ్రిజలజా తులగుచుచల్ల
య్యాసుతులు| పేరుకెక్కిరితారందుకూరియందు||౫౬|| తే|| గీ|| అందుపూర్వజా
తుడైనలింగయ్యకు| సుతులుముగురువాడమిరతులమతులు| విబుధభక్తిరతులు
వీరయ్య లక్ష్మయచెల్లయాభిధులువిశిష్టవిదులు||౫౭|| ఉ|| ధీరయసత్యమానశివ
దివ్యకథాశ్రవణప్రమోదదృగ్వారయ వృత్తులన్విబుధవర్యసపర్యనయానుభావ
మం| దారయచుట్టుపట్టుననయారెసమానులులేరులేరయా| వీరయకమ్మటీని
కనిబేరొకను చుందురుధారుణీజనుల్|| ౫౮|| సీ|| శాశీరమణపాదనాళీకసం
తతవ్యాలీఢనైజచిత్తాళివర్యు| డార్యాభినంద్యసత్కార్యాచరణ గతానా
ర్యామలినయశోధుర్యసుకృతి| భాషావధూటికా భూషాయితోక్తిసంశ్లేషాఖి
లకవిసంతోషదాయి| నిత్యాపతాయితసత్యానులాప సాంగత్యాత్తవైభవత
త్యాప్రేతు| డగుచులక్ష్మయ్యచల్లయాఖ్యాత్మసోద| రద్వయముతన్నుభజియిం
పప్రబలెనందు| కూరియందునివాసంబుగొనుచునరస| మాంబికాపతిపెద్దవీర
య్యాసుమతి|| తదనుజద్వయంబు||౫౯||

శా|| లక్ష్మీశాంబకభక్తియుక్తులు బుధశ్లాఘ్యాను చారుల్సమగ్ర| ష్మా
దేవసమర్చకుల్ స్వకులమర్యావాభిమానుల్వచో| సూక్ష్మజ్ఞాన విశారదుల్
సుగుణవాసుల్ సుందరాకారులై| లక్ష్మయ్యాఖ్యుడుచల్లయాహ్వయుడుబాలం
బొల్చిరుర్వీస్థలి౯|| ౬౦|| క|| గలిగె౯సుతుడప్పయ్య కువిలసద్గుణగణయుతుం

డువినయయుతుడుని। ర్మలినేతిహాసలాలసు। డలఘుశమోజ్వలుడు వేంకయా
ఖ్యుండుర్విన్॥ ఉ॥ మానవపద్మసద్ముడ సమానవచోరచనుండుతుండభృ। ద్దా
నవభిచ్చుకక్రమనిదానవనస్మతి ధీరమోదసం। ధానుడుసద్యశోధనని ధానుడు
వెంకయ వెంకమాంబికా। మానవతీధవుండఖిల మానవసన్నుతుడాతడల్పుడే॥
క॥ స్వామితబాంధవిజనవిను। తామలసత్కీర్తి సుబ్బయాఖ్యుడు గనియెన్। రామ
యపిచ్చయవీరయ నామకులన్ కోటయాఖ్యునల్వురసుతులన్॥ ౬౧॥ ఉ॥ చెల్ల
యకూర్మితమ్ముడయి చెల్వగుబుచ్చయకున్ జనించిన। ధీవల్లిరివేంకయాహ్వా
యుడు ధీరుడుపాపయనాములిర్వుర। బ్బల్లిదులందుపెద్దయగు భాసిలువేం
కయగాంచెశాంబతీభిల్లపదార్చనారతుల పిచ్చయబుచ్చయరామయాఖ్యులన్॥
అనుపమనాశిరెడ్యభి జనాంబుధిచంద్రముడౌగురప్పనా। యనికడగట్టుపట్టిని
నయాధ్యుడు రామనగాకుకీర్తిబే। మనియెను వెంకటాద్రి వసుమత్యధిపాంచె
దపాంగవీక్షులన్। దనకులభించినట్టిపృతనా ప్రభుతోన్నతి తేజరిల్లగన్ ప్రల
సితకోపకాండియుతి రాడ్తనురక్తజలప్లుతోగ్రయు। త్ఖలమునదప్పలౌఘమను
కంకులమందెనుమట్టి కీర్తియన్। గొలుచుసరోజిజాండమను కొట్టుననించెను
రామధీరుడ। గ్గలముగవెంకటాద్ర్యవని కాంతశిఖామణి యాత్మమెచ్చగన్॥
సీ॥ లలితదిక్త్రిగళంబులకు దారావళుల్ తారావళులున భస్థానమునకు। రా
కారజనికిచంద్రప్రభాభోగముల్। భోగంబులాదిమభుజగపతికి। హారిశిరం
బునకుగంగాచ్ఛప్రవాహంబువాహంబు భూమిభృద్వరతనయుకు। కార్తికా
హమునకు। కాశప్రకాండంబుకాండంబఖిలసృష్టికారణునకు। గాగనెవ్వనికీ
ర్తులుగలయుబర్వె। నబ్జజాండంబునకున తండగ్రజన్మ। కృతశుభాశీర్వచనస
మాజితవిభవుడు। సారగుణపాళిరామన్నధీరమౌళి॥ మ॥ శరధింబోలినబా
వవీరయకుకం। జాతాలయాదేవితో బురడింపందగువీరమాంబసుతమైపొల్పా
రగానాయనున్। సరసీజాతుసదృక్షమూర్తి సముదంచద్వాసి రెడ్యన్వయా। భ
రణుండైనగు రామధీరుడు గొనెన్ భార్యామణిం గాధరన్॥ గీ॥ అనఘయగువీ
రమాంబికయందురామ। ఘనుడునలువురతనయు లగాంచెసుబ్బ। యాహ్వా
యుని వేంకయను నాగయాభిధాను। రామయాఖ్యునిసన్మనీషామహితుల॥ క॥ ఆ
నల్వురిలో నగ్రజుడై నెగడిన సుబ్బయాఖ్యుడనిశంబలరన్। దానంబున గానీనుని।
మానంబున గౌరవేంద్రుమాడ్కిన్ధరిత్రిన్॥ వ॥ తదనుజుండు॥ సీ॥ మరచిమైననున్యా
యమార్గంబుదప్పడు ఖలులతోస్నేహసంగతికిబోడు। భగవత్కథాసంశ్రవణ
మెడగానీడు కవులకునప్రీతిగామెలంగ। డన్నసంపదకసూయా పరత్వముజెం

దడరులకులోఁగి గ్రుమ్మరదలపడు। పరనికాయనుల లోపము లెంచి పలుకఁడు తె
గిమానహీనవృత్తికిఁ జోరండు। సాటిలేరీతనికటంచు జనులువొగడ। గ్రాలె స్వక
నిష్టసోదర రామయసుకృతి। సప్తసంతాన కోద్యమాంచత్సహాయు। డగుచు వెం
కఁటయ్యబుధమౌళిసుగుణపాళి॥ తత్క్రమంబున॥ క॥ భోగధరాభరణకథా।
భోగగభీరాపగాంబుపూర క్రీడా। నాగంబై యలరారెఁ। నాగయ్యాయనార
తంబునరులగ్గింపఁ॥ క॥ అతనితమ్ముఁడు రామయ।భూతలమున వెలసెసతతపు
ణ్యోద్యోగ। ఖ్యాతుండుబుద్ధిజితకంజాతాసనుఁడగుచుసుకవిసన్నుతు లెసఁగఁ॥
సీ॥ కట్టించెసోమలింగస్వామి కాలయంబల్ల గోరంటాగ్రహారమందు। గొట్టిం
చెనుదకంబుకొరత జెందకయుండ జెరువందుకూరిదక్షిణపుదిశను। బెట్టించెన
న్నంబుబృధ్వీసవనభోజివితతికిషడ్రసోపేతముగను। బట్టించె శైవభాస్వత్కథా
మృతమునిష్కుటిలాత్మ హృదయాబ్జపుటమునిండ। వనము ద్రవ్వించె వంశపా
వనముగాఁగ। నన్నికర్జంబులకుసహాయంబుదనకు। సన్నవెంకయ్యయొనరింపన
వనిలరె। ధృతిసురధరుండు రామసుధీవరుండు॥ గీ॥ అనఘతరగుణశాలీనల్వురం
డు వెంక। యాహ్వయుడువీరమాంబికయందుఁగనియె। భవ్యచరితులవరవిప్రభ
క్తియుతుల। బ్రశుభనిరతులసత్కథారతులసుతుల॥ సీ॥ సంస్థానవాసి రాజన్యప్ర
దత్తమర్యాదానువర్తివీరయ్యధీరు। డచ్యుతేందుకళాధరాభేదభక్తిప్రభావ
భావుండుసుబ్బయ్యసూరి। యాశ్రితశ్రేణికార్యచ్ఛటా నిర్వహణసమర్థతాశా
లినాయుడమ్మ। లలితాన్యతేతరాలాపదీక్షాప్రోత్తమాన సాబ్జుండు రామయ్య
నాము। డకుటిలాత్ముఁడుశ్రీవెంకటప్పయాఖ్య। డంగజసమానమూర్తినాగ
య్యశౌరి।నయగుణాఢ్యుండుమౌళయ్యనానతండు। పృథివిజెన్నొందిరతులకీర్తి
యుతులగుచు॥ ఉ॥ వీరలలోననగ్రజుఁడువీరయతండ్రియుతండ్రితమ్ముఁడుఁగూరి
మిసేయుపుణ్యములకుంబెనుప్రాపుగరాఘవేంద్రజి। ద్వైరులకల్లనాఁడుపవనా
త్మభవుండునుబోలెనిల్చె।న్నారెడుభక్తిసల్పెసుజనాగ్రణులాత్మలయందుమె
చ్చఁగఁ॥ ఉ॥ మానకభక్తిసల్పును ఉమాసురకోటికిదల్లిదండ్రియా। జ్ఞానియ
తింజరించునిజజానిపతివ్రతలచ్చమాంబికా। మానవతింప్రియంబెసఁగమన్నన
జేయునుసోమశంభునిఁ। మానసమందు నిల్పునసమానుఁడువీరయకీర్తిధుర్యు
డై॥ సీ॥ శశిమౌళిపదజాలజాల పాదామలమానసం బెవ్వానిమానసంబు। స
రసజింహ్వాంచలాచలరంగశాలికా నర్తనం బెవ్వానివర్తనంబు। దస్యుఘటా
దర్పదర్పకాంగోగ్రాగ్నిలోచనం బెవ్వానిలోచనంబు। శ్యామామనోజ్ఞాత
జాతలజ్జాంభోధిమందరం బెవ్వానిసుందరత్వ। మతఁడు శ్రీవాసిరెడ్డి వెంకయ్య

గారి । పంచమసుతుండు కృష్ణమాంబావిభుండు । బాడబాశీర్వచోలబ్ధవైభ
వుఁడు । వెంకటప్పయ్యధీరుండు వెలయుచుండు॥ క॥ ఆనయవంతు పితృవ్యుం
డౌ నాగయ హనుమయాప్పయాభిఖ్యులస। త్సూనులని మువురఁ గులసతి। యైమె నెగ
డినజోగమాంబయందునఁ బడసెన్॥ ఉ॥ వారలలోన నగ్రజుడు వారిజవైరికిరీట
పాదసే। వారతుఁడార్యసూక్తనయవాక్ప్రవణ ప్రవణుండు లక్ష్మమాఁ। బార
మణీమనోహరుడు భక్తిసమర్చితధారుణీసురుండై రహిఁ వాశిరెడ్డి హనుమయ్య
ప్రవర్ధిలె ధీరులౌననన్॥ తదనుజుండు॥ సీ॥ రమ్యజిహ్వారంగరంగన్నటీభూత
శారదుండఖిలవిశారదుండు । సకలాపదుజ్జ్వలజ్జ్వలనఘనాఘనపావనుండన్వ
యపావనుండు । సరసహృత్సారససారమరాళిత శంకరుండు సుహృచ్ఛంక
రుండు। గర్వితాహితగంధగంధవాహాదిమభోగవంతుఁడఖండభోగవంతు।డ
గుచు విలసిల్లె బహువిధయాచకజన।మండలవ్యాజమధుకరమాధ్వికాయితాసమ
త్యాగపూర్తి శ్రీవాశిరెడ్డి। యప్పయాభిఖ్యమూర్తి విఖ్యాతకీర్తి॥ క॥ జంగావెం
కయపుత్రిగు । రంగాక్షిన్ పిచ్చమాంబ రమణిం గ్రహియిం । చెంగొలుకమున
చె వేరింగానప్పయ్యవాశిరెడ్డి కులుఁడొగిన్॥ గీ॥ తత్పితృవ్యుఁడనఘ । తముఁడురా
మయనిజా। ధాంగలక్ష్మియైన యంజమాంబ । యందుఁగాంచె మూరితారా
తివితతుల।సద్గుణచ్ఛటావసతులసుతుల॥వారలవివరించెదము॥ సీ॥ తల్లిదండ్రుల
యానదప్పబోడెన్న డయాస్తోకశాలివీరయ్యశౌరి।సతతయాచనకపంచజనసం
తానసంతానధాత్రీజంబునాయడంమ । విహితసందోహారవిందబృందప్రభా
తారకాబింబంబుకోటయ్యఘనుడు। సోమలింగేశనిస్తులభక్తిసంపూర్ణమానసా
బ్జుండు సోమయ్యశౌరి। యనిశచారణనుతుడు వెంకయ్యధీరు। డతులమానోన్న
తుండు మాళయ్యనాము। డంజమాంబాజఠరశుక్తియందు మౌక్తి। కములునా
గల్గి వెలసిరి క్ష్మాతలమున॥ సీ॥ శైలజావల్లభచరణాబ్జములకు నాత్మాంతరంగం
బుపద్మాకరముగ। భామానిరీక్షాళిపఙ్క్తికాత్మతనుబంధురధాళధళులు మధూళి
కలుగ। భూరినీతిచ్ఛలాంభోధికాత్మ మనీషతతజలగ్రాహియంత్రంబుగాఁగ।
మనుజజిహ్వాకాయమానంబులకు నాత్మశీలమన్వితలతాశ్రేణిగాఁగ । నలరెశ్రీ
వాశిరెడ్డిరామయ్యసుకృతి। యగ్రనందనుఁడగు వీరయాభిధాను । డనుజపంచక
యుతుఁడౌచు నగ్రజన్మ। వరవశంవదచేతఃప్రవర్తనమున॥ శా॥ రంగేశాంఘ్రి
సమర్చనాభిరతుఁడార్యశ్లాఘ్యచారిత్రుఁడౌ । జంగావెంకయకూర్మిపుత్రి జలజా
స్యన్నీనమాంబన్మనో। జ్ఞాంగిన్ పాణిగృహీతిగా బడసి వీరయ్యాఖ్యుఁడొప్పారె
సా। రంగాంకాభరణాంఘ్రివారిరుహసారంగాంతరంగాంతుఁడై॥ సీ॥ ధవళా

జ్ఞినంపును డెంపాకదుగ్ధసరిద్వరోర్మికా। డోలలనూగుచుండు । నలసముద్రంబు మంజులకాంచియగుచునందముగులట ధాత్రియెందాకనిలుచు । నాధాత్రిను రగరాజనిశంబునిజఫణాతతులపై నెందాకవాల్చియుండు। నాయురగేశ్వరుం డం దెవ్వైయెందాకతరుణేందుధారి పాదమునసలరు। దరుణశశిశేఖరుం డెంత దాకరజితశిఖరినార్యాసమేతుడై సుఖముగాంచు । నంత దాకనువాసిరెడ్యన్వ యంబు। శిరిగౌరతతెకయభివృద్ధిజెందుగాత॥ సీ॥ తనభక్తవరుడనుదకసోదకీ కృతాపారశైవాలినీభర్తయయ్యె। దనశిష్యుడస్త్రవిద్యాపరిశ్రమనియుక్తాంబ కచ్ఛద్రితాహార్యుడయ్యె। దనవాహనముసముద్గాఢఘోణారంధ్రగతమరున్నశ కితగరుడమయ్యె। దనపాదకటకమాత్మస్ఫుటో పరిసర్ప పచ్ఛరాచరధరాధార మయ్యె। నిట్టిచోదనమాహాత్మ్యమెన్నదరమె। యట్టిసృష్టిస్థితిప్రళయాధినాథు। బుగనాథునుమానాథుబుషితసాధు। దలపనిష్టార్థసంసిద్ధిగలుగుటరుదె॥ శ్రీ

షష్ఠ్యంతములు.

ఎతాదృశచర్యునకుస। నాతనవాక్ప్రూతసపర్యునకుధీషణపూ। ర్దయి తేయవిభీతామర। జాతావనకార్యునకునచలధైర్యునకున్॥ క॥ ఖండశశాంకపి సద్ధశి। ఖండునకుండుండనిచితకాండునకుగుణా। ఖండునకుగలుషమీనత। రం డునకుంగళకలితగరళపిండునకున్॥ క॥ బంధురతూణీరీకృత । సింధునకున్శీ ర్షతలవసితనాకౌకః। స్సింధునకున్నతరక్షా। సంధునకున్లోకవినుతసత్సం ధునకున్॥ క॥ కరుణావరుణాలయునకు। శరణాగతమనుజదురితజాలలయు నకా। భరణీతవిలేశయునకున్। హరిణాంచితశయునకున్ గుణాతిశయున కున్॥క॥ ధీమనకశేషజగదా । ధారునకిభదైత్యపర్వతశతారునకున్ । గౌ రంటపూర్విహారున। కారూఢసమర్చితామృతాహారునకున్॥క॥ శ్రీవాసిరెడ్డిరా మయభావావసథునకుగచితవనదపదునకున్ సేవితవిధునకుసోమే। శావనిర ధునకువినిర్మలాత్మకధునకున్॥ వ॥ సమర్పితంబుగా మాయొనర్పంబూనినశ మంతకోదంతంబను ప్రబంధంబునకుగథాక్రమంబెట్టిదనిన॥ ఉ॥ శ్రీరహియిం చుఘూరిసురసిద్ధసమాగమలబ్ధపుణ్యవి । స్తారముతాపసప్రవరసంస్తుతి తా రముఘోరపాపని । స్తారముసంస్మృతిచ్ఛలరసాధ్రిశతారమునైమి। శాఖ్యా కాం। తారముసర్వతోవృతవనస్పతి ముఖ్యనగావతారమై॥ శా॥ ఆకాం తారమునంద పారనియమవ్యాపారులై మోక్షులా । భైకాస్థన్ భగవద్గుణ శ్రవణసాంద్రాసక్తులైయొప్పు । నిష్ఠాకాంక్షుల్ శుకశౌనకాదినిఖిలాంచ త్పారికాంక్షుల్ కథాసీకోపేక్షుని సూతునింబలికిరుస్నేహాను రాగంబునన్॥

కం॥ కథకోత్తమపృథులకృపన్। బ్రథితపురాణేతిహాసభావుకబహుధా। కథలధికముగాబోధిం। చిధరన్ధన్యులను మమ్ముజేసితివిగదా॥ మ॥ భవదాత్మాబ్జముమాధవాలయము త్వద్వ్యాస్యమంభోజసం।భవదారైకగృహంబుత్వద్యశముదిగ్భామాలికిన్ హారవై। భవధానుంబుభవత్ప్రబోధితవచోభావంబుకైవల్యలా। భవదాస్యంబు భవన్మహత్వము గణింపంబోలునే సూతజా॥ కం॥ ఎన్నికథల్ విన్నను బుధ। సన్నుతహరికథలువిన్న చందంబునవా। హ్వాన్నలినంబులుతనియవు। వెన్నునిచరితమునకున్న వేసదృశకథల్॥ కం॥ స్ఫురితంబులుసకలజగ। ద్భరితంబులుదూరితోరు భవబంధమహా। దురితంబులుదేవముని స్మరితంబులువిష్ణుదేవు సచ్చరితంబుల్॥ కం॥ సుకరంబులునిర్ధూతా। వకరంబులుభువనవనజ వనతరుణసహా। ప్రకరంబులుశ్రీకళ్యా। ణకరంబులుశౌరివరగుణప్రకరంబుల్॥ కం॥ శరణంబులుకామితఫల। కరణంబులుజన్మదుఃఖకైతవకంథ్యుత్తరణంబులుబుధకర్ణా। భరణంబులుచక్రిపదశుభస్మరణంబుల్॥ సీ॥ తాపత్రయోరుసంతమసాలిరుచిమాలికలుషవల్మికవర్తిగరుడమూర్తి। ప్రతిబంధదుఃఖపర్వతకోటిశతకోటి। భవదవాఘూసారవర్షధార। మూషప్రవర్తనాపుంజారికంజారి। గాఢదైన్యమృషాళికనకపాళి।పరుషనారకనిశాచరజాతిహరిసూతిపృథులాపదభ్రాళికేల్వలాళి। పంకజదళాయతేక్షణ। భవ్యచరిత। కీర్తనంబట్టిహరిగుణకీర్తనంబు।సతతమేకాగ్రభక్తితోసలుపునట్టి। వారికిష్టార్థసిద్ధిచేకూరుటరుదే॥ ఉ॥ తాదృశకామితార్థ ఫలదాయిమురారికథాసుధారసా। స్వాదనలబ్ధికంటె వెరసౌఖ్యములున్నవెసర్వసత్కథా। వేదివరేణ్యసూకొకటివిష్ణుకథోత్తమమానుపూర్విగా।బ్రోదినెరుంగదెల్పిమముపుణ్యులజేయుగదయ్యనావుడున్॥ మ॥ శయముల్మోడిచిశౌనకాదులకుహర్షస్ఫూర్తిచేతఃకుశే। శయముల్నించగ సూతుడిట్లనుభవత్సంబోధితున్నన శుభా। శయముల్గోరుటస్వాంబువర్ధితపయస్సంభృత్తువారింజలాశయముల్గోరినమాడ్కిగాదెభవదజ్ఞాతార్థముల్గల్గునే॥ ఉ॥ ప్రావృతకీర్తులారభవదాత్మలనాయడగల్గుకూర్మిచే। నావలనన్వినందలచి నారదిగావునదావకాను కం। పావిధినామెరింగినరమాధవగాథలలోననెద్దిమీకేవినుపింతు చెల్పుడనసింపనసిట్లనిరమ్మునీశ్వరుల్॥ సీ॥ వనరాశిమధ్యమందునవిశ్వకర్మదానేటికినగరంబునేర్పరించె।నందమందానందసందోహమొదవగోవిందుండునీతిగోవిందుడగు।సుసుచితపద్ధతినొప్పుచున్నవేళ శమంతకాఖ్యరత్నాపహారాపవాద।మేలశౌరికిఘటియించెనానిందనప్పద్మాక్షుడెట్లంగిబాపుకొనియె। పరమభక్తిసత్యభామస

త్రాజిత్తు। హరికొసంగెమేల పరిణయంబు। జేసెదీని నెల్ల జెప్ప వయ్యాసవిస్త
రముగననుడు సంమదమున జెలగి॥ కం॥ వినుచునదిశౌరికథయట। వినియెడువా
రఖిలతత్త్వవిదులట। నేనిమ్మునులకు నేతచ్చరితం। బును దెలుపుటకంటె వేరెబు
ణ్యముగలదె॥ కం॥ అనిపొంగిరోమహర్షణ। తనయుడుతద్భాగవతవతంసజ
టాభృ। జ్జనకామితభగవచ్ఛోభనగాథాబోధనప్రపంచితమతియై॥ మ॥ పటు
సంధ్యానసమయోగ్రతాండవకరస్వర్గాద్రికోదండప। త్కటకాఖండఝళంఝ
ళీనినదముల్ దన్మస్తకస్థోల్లుఠ। త్తటినీఘుంఘుమరావముల్ గదిసీయుందంబైనచం
దానను। ద్భటవాచార్భటినిట్లనున్ మునులతో ప్రాగల్భ్యమేపారగన్॥ శా॥ లీలా
మానుషవిగ్రహుండగుచునోలిన్ ధారుణీభారముం దూలింపంగ జనించినట్టిభ
గవంతుండైనకృష్ణుండు గో। పాలాధ్యాత్మజనంబుగోడనివశింపన్ దన్నియుక్తిం
బురిన్। శ్రీలొప్పారగవిశ్వకర్మసృజియించెన్ వార్ధిమధ్యంబునన్॥ శా॥ సాలంబు
ల్ పరిఖల్ ప్రతోళికలు ప్రాసాదంబులున్ హర్మ్యముల్ జాలంబుల్ మణికుట్టిమాం
బులును గోష్ఠంబుల్ నిషద్యల్ చతు। శ్శాలల్ మంటపముల్ ప్రఘాణములు లాస్యస్థా
నముల్ మందురల్। కేళీకాననముల్ సరోవరములుం గ్రీడాద్రులొప్పన్ బురిన్॥

గీ॥ ఆపురముద్వారకాభిఖ్యనడరువిబుధ। దండహస్తరసాధిపార్థదసమ
స్వ। తమయిప్రాగ్దక్షిణాపరోత్తరదిశాధి। నేతృపురములతోబురణింపనగుచు॥
చ॥ కలశజుడిర్వ్వరన్ దమనుగానినొనర్చుటవైరివైరినెచ్చలియగుటన్ మిథోహి
తముచేగవగూడి యగస్త్యతోహళా। హళినెదిరింపగానడరు నంబుధివిం
ధ్యములోయనంగన। స్తులితగభీరతోన్నతుల సొంపగునప్పురి శేఖేయసాలము
ల్॥ ఉ॥ బంగరుమేడలుల్లసితభర్మపయోజములద్రిభిచ్ఛిలా। ప్రాంగణవర్గమం
తరయుగర్కభవౌఘముసంత్తతారణ। న్మంగళతూర్యనాదములుచారిమరా
ళరవంబులైతగన్। రంగగువీటి హారమయరథ్యలు గాంగఝరంబులోయనన్॥
క॥ జరఠుండగుటం బ్రజ్ఞా। స్ఫురణము చాలదనిపద్మజుని మెచ్చరుబం। ధురబుద్ధి
చాతురిగృతా। ధ్వరులునిగమగరులు నగరధారుణ్యామరుల్॥ చ॥ సదయనచూ
ళిబంటుయిన స్వర్భవసంగతిచేద్రిపూర్జయం। బుదొరయనేమిరాఘువ్రుడు పోట
రిమైననుబొంచిశక్రపు। త్రుదునుమనేమియెంచునగిదూరుదురుద్భటశౌర్యశక్తి
మై। యదుమరువృష్టి భోజకుకురాంధకరాజకుమారులప్పురిన్॥ గీ॥ ప్రబల
రత్నాకరుండయ్యెరత్నసంచ। యంబునిజజాలడబ్ధి రత్నాకరుండె। యనుచు
తత్ప్రాబులిత్తురుగొనుదురమిత। విభవులగుచు కిరాటకుల్ వీటనెపుడు॥ చ॥ ఒక
వృషభం బెభూర్జటికి- నొక్కలులాయమెదండపాణికొం। డొకరికిమాకనేక

పశులున్నవిమూఢ్యశులే మహేశ్వరాం। త్రికులనుచుంగిలాప్పుచుఘనంబుగనం
జలపుంజలందుభ। వ్యకృషిసమస్తసస్యములు పండనొనర్తురనూద్రులప్పురిన్॥
క॥ ఖ్యాతంబులుశుభవిభవమ। పూతంబులువల్లి తాదిఘనయోధానోపేతంబు
లుజవనిర్జిత। వాతంబులునగరసైంధవవ్రాతంబుల్॥ క॥ బంధురములుబహుదా
నధు। రంధరములుగాత్రరుచిపరాజితవర్షా। కంధరములుంగతిచలితవ। సుంధ
రములుపట్టణస్థశుభసింధురముల్ క॥ తుంగంబులురణరంగా। భంగంబులు
తూణచాపబాణశ్రేణీ। సంగంబులు ధృతజవనతు। రంగంబులు నగరకర్బురశ
తాంగంబుల్॥ చ॥ పిడుగులనైనహస్తముల బట్టుగబట్టి యడంచివైతురేపడర
గవ్యాఘ్రుసిహ్మములనైనవడింబడికెళ్ళమొత్తిచా నముతుము। కాలుతోడనయి
నన్ వెనువియ్యకమోహరింపగా। జడియరుపట్టణస్థరణసాహసవీరరసోద్భటు
ల్భటుల్॥
ఉ॥ కామదుఘోపమానగవికల్గునొకోయనిధాత్రిదుర్బరే। షామ్యమతిచేతదా
బహుసహస్రసహస్రములీనెనోయనం। గామెరయుంబురిన్వివిధకాలసమగ్ర
పయఃప్రసన్నముల్। వామతనుల్సమస్తవిషవర్ణగవాఘములెన్నియేనియున్॥
కం॥ ఆరాజధాని నలపం। కేమహలోచనుడు దేవకీవసుదేవ। స్ఫారతపోఫల
రూపుడు। దారుమకృష్ణుండుసంతతముపాలించున్॥ సీ॥ తనపదాబ్జంబులుస
నకాదియోగిహృద్భవనంబులకు ప్రదీపములుగాగ। తనభవ్యగుణసముత్కర
ములబ్జభవాండదంభపేటికిరత్నతతులుగాగ। తనగర్భమఖిలలోకసతాంతజం
తురాసులకునౌదుంబరఫలముగాగ।తననామకథనంబుదగ్రకల్మషతమిస్రాళికి
దరుణాంశుమాలిగాగ। బరగుబహువిధఖరనరప్రకరభరిత। శరధిరశనాతిదు
ర్భరపరుషభారహరణకరణార్థఘనవనమోహనసరావ।తారఘూర్వహనైక
విహారిశౌరి॥సీ॥చాణూరధేనుకశకటాసురాసువిదారకుండార్యమందారకుండు।
దృఢముష్టిపీడితపృథుతృణావర్తగ్రకంఠముండువనాగ్నికంథరుండుబాహుదం
డాగ్రదీప్రచ్ఛత్రితోరుగోవర్ధనుండర్జునవధనుండుబహుగోపశాబకసహ
వర్తితైకబృందావనుండాత్తనందావనుండు। బకవినోదిప్రజీకదంబకవినోది।
భావుకుడసిక్షురితకేశభావుకుండు। దేవనందనువసుదేవనందనుండు కేవలము
మనుజమాత్రుడె కేశిదళనా॥మ॥ అలపద్మాక్షునకగ్రజుండగు ననంతాంశప్రభూ
తుండు। మాంసలబాహాగర్గళఘోరసీరముసలస్ఫారాయుధుండాజిని।దర్శితో
గ్రద్వివిదప్రలంబఖరుడార్యశ్లాఘ్యచర్యాసము। తలికుండాబలభద్రుడేప్పు
కలుషగ్రావాళిదంభోళియై॥ సీ॥ పేదరికంబుహామోదరేతరవినోదమునంద్లీను

తిహరిధ్యానమంద। పక్షపాతముభాగవతులందయ్యెనుసద్గతివిష్ణుసత్కథాక
థనమంద। సంసక్తిచక్రిపూజనమందపారవశ్యము దైత్యారిపుగుణస్తవనమంద।
మాత్సర్యమురవైరిమతభేదవిధులంద। నిస్పృహశౌర్యన్యనిష్ఠలంద। శ్రద్ధనీరే
జనాభుదాస్యంబునంద। చింతలక్ష్మీధవపదాబ్జసేవయంద। సంతసముశౌరిజ
మంగళోత్సవమునంద। గలిగివర్తింతురనిశముకర్కటకజనులు॥ క॥ ఆరీతినొప్పు
నప్పురి। వారలలోఁగీర్తనీయవైభవమునను। ప్పారుఁ సత్రాజిత్తను। సారత
పోబలుఁడుహరికి। సామంతుండై॥ క॥ ఆసత్రాజిత్తుతమ। శ్శాసకునకుభువనక
ర్మసాక్షికినిద్రయూఁవాసునకుభక్తుఁడైతదు।పాసనమునసంతతంబుబరివర్తిల్లుఁ॥
శా॥ అరీతిఁదనరారుచుండియొకనాఁడమ్మోటిదుర్వారకాం। తారక్షోణికినే
గియందఘుదమ్మైదైవారుగంగాపగా। పూరంబందఘమర్షణాఖ్యమనువాక్యపూ
ర్వంబుగాఁస్నానమిం। పారంజేసితదీయసైకతముఁడాయంజేరిసుస్థారతిఁ॥
సీ॥అమలస్థలంబుననధివసియించిగాత్రమునభస్మోర్ధ్వపుండ్రములుదీర్చి। సాంధ్య
కృత్యంబునుసవరించిగాయత్రిజపియించిమరిజగచ్చక్షుగూర్చి। ధరబాటవ్రే
లూనిదగనూర్ధ్వబాహుఁడైశబ్దాదివిషయముల్సడలపరిచి। నిర్మారుతాలయ
నిశ్చలదీపికా కళికాక్రమంబునగరమునాత్మ। చిత్తమేకాగ్రసంగతిఁజేర్చిదృష్టి।
నట్లనిల్పి। త్రిమూర్త్యాత్ముఁడైనకర్మసాక్షినెంతయుధ్యానంబుసలుపుటయును॥
సీ॥ అహిపాశబద్ధరథాశ్వధావనహేతుదృఢకశాకరవైనతేయుతోడ। నానా
త్రయీసూక్తనైజమంత్రోచ్చరద్వాలఖిల్యాదితాపసులతోడ। ఛాయాసఖీ
ఝణంఝణితకంకణకరాందోళితచామరపాళితోడ। బృథుహేమదండసంభృ
త్ప్రాణిమాఠరవాదితసాహోరవంబుతోడ। బహుపరిష్కృతరత్నసువర్ణమ
కుట। కటకహారాంగదారుణగంధమాల్య। వస్త్రములతోడనప్పుడవ్వనజహి
తుఁడు। కరుణచిగురొత్తమ్రోలసాక్షాత్కరించె॥ వ॥ అట్లుసాక్షాత్కరించునం
శుమాలింగనిహర్షపులకిత గాత్రుండునువినయవినమితోత్తమాంగుండునునైక
రకమలంబులుజోడించిసత్రాజిత్తిట్లనిస్తుతియించె॥ దండకము॥ శ్రీమజ్జగన్మి
త్రవిఖ్యాతచారిత్ర నానాకృతస్తోత్రకల్యాణగాత్రాజగద్వేల్లదుద్వేలగాఢాం
ధకారోరువల్లీలవిత్రామదాంధీభవద్ఘోరమందేహసందోహభూరుటఖనిత్రా
బృహత్కానఖశ్విత్రపాద్వంఘ్రికస్ఫోటకాసక్షయాద్యామయామేయపాసీయ
ముద్ఘాటఝంఝానిలాపాపవన్యానలాద్వాదశాకాడథారేయన ప్రచ్ఛటాభా
గధేయావరామ్నాయమూర్తీవియన్మార్గవర్తీవిభూతాశ్రితార్తీమునీంద్రా
దులేనేరకున్నన్ద్వదీయప్రభావంబుభావింపనేనెంత వాఁడంద్రిమూర్త్యాత్మ

కస్వామివౌనిన్నుగాకన్యుల న్వేడబూడఁ జడుఁ జ్ఞానహీనుఁ దురంతాఘయు
క్తుఁ మహాక్రూరచిత్తుఁ భవత్పాదభక్తుఁ ననుం బ్రోవ వయ్యాదినేశాదయా
వాహినీశాజగద్వల్లభాపద్మినీవల్లభాకర్మసాక్షీసదావిష్ట పాక్షసముద్దండసా
హస్రహస్తాసుపర్వప్రశస్తా నమస్తేనమస్తేనమః॥ వ॥ అనియిట్లుదన్నుసన్నుతిం
చినప్రీతుండైదివాకరుండు సత్రాజిత్తునీక్షించి భక్తాగ్రేసరానీభక్తికిస్నేహం
బునకునిష్టాగరిష్టత్వంబునకు మెచ్చితిననినిర్వ్యాజతేజోవిరాజమానంబగునొ
క్కదివ్యరత్నంబు జూపిదీనిభవన్నిమిత్తంబు దెచ్చితిగొనుమిచ్చెద దీనిపేరుశ
మంతకంబిది దినదినంబునెనిమిదిబారువుల కనకంబుగురియునిది కలనియంబున
క కాదేశంబుననుండునాదేశంబునకు నిఖిలరోగారిష్టదుర్భిక్షభయోపద్రవాదు
లుకలుగనేరవనిమణిప్రభావంబెరింగించితద్రత్నంబొసంగియాదిత్యుండంతర్హి
తుండైనసత్రాజిత్తు పెన్నిధిబడసినపేదవడువునహర్షపరవశుండగుచునయ్యు
దాత్తరత్నంబుకంఠపీఠిఁధరియించిదగద్ధగితమణిప్రభా ప్రరోహతిరోహితది
శావకాశుండగుచుమధ్యందినవిభాసమాన భాస్కరుని భంగివెలుంగుచుద్వార
కాపురంబుడాయంజేరుసమయంబున॥ శా॥ పౌరుల్భాస్కరభక్తునామణిఘృ
ణిభ్రాజిష్ణునీక్షించిత। త్పారిరజ్యన్మణికాంతిగుచ్ఛనివహప్రచ్ఛాదితాలోకులై।
క్రూరధ్వాంతవిదారకుండయిన సూర్యుండంచుశంకించికం। సారిఁడాయఁగవ
చ్చియిట్లనిరి సాంద్రాసక్తితోనందరున్॥ మ॥ జయదామోదరశంఖచక్రధరకం
సధ్వంసకాగోపికా। ప్రియనారాయణవత్సభంజన హరీబృందావనీచారిశౌ।రి
యమూర్తంసకనందనందనపయోభృన్నీలదేహాకుశే। శయనేత్రాభువనాభినం
ద్యగుణాకృష్ణాదేవకీ పుత్రకా॥ మ॥ భగవంతుండవునీవుగూఢ తరరూపస్ఫూర్తి
దార్వంతర। గ్నిగతిన్యాదవవంశమందు మనుటన్దేవోత్తముల్నిన్నుగాం।
చగగాంక్షింతురుగామహాత్మయదెతేజచ్ఛాదితాశాంతుఁడైజగదాప్తుండొవిరిం
చియో యొకఁడుపజ్జంజేరనేతెంచెడిన్॥ వ॥ అనిపలుకుప్రకృతిజనంబుల- పలు
కులాలకించినగి- సకలభువనప్రవర్తావిభుండగు యదువిభుండురత్నసంయు
క్తుండయిన సత్రాజిత్తుఁడుగానికమలమిత్రుండుకాఁడనిపలుకుచున్నంత సత్రా
జిత్తుఁడమందసుందరంబగునిజమందిరంబు నానందంబునజేరి మంగళాచారవిధి
పూర్వకంబుగా భూసురులచేసద్దివ్యరత్నంబు నాత్మదేవతా గృహంబున ప్ర
వేశంబొనర్చి మణిప్రవేశోత్సవంబుగావించిప్రతిదినంబును నమ్మణిగురియుసు
వర్ణంబున నిష్టాపూర్తంబులుసలుపుచునహరహాధిక ప్రవర్ధమానవిభవుండైమ
హోత్సవంబుననుండెనాదేశంబును దద్దివ్యరత్నమహాత్మ్యంబువలనసలవంబును

రోగారిష్టదుర్భిక్షతస్కరబాధాదులు బొరయక సుఖంబుండెనంత॥ మ॥ తన
తాత్పర్యమెఱుంగనొక్కతరి సత్రాజిత్తునా రత్నముం। దనకిమ్మంచు మురారి
గోరఁ ధనలుబ్ధస్వాంతుఁడై యాతఁడే। బనియేమయ్య బహుప్రశంసంబెనసి సంపా
దించుకొన్నట్టినా। మణినీకిమ్మని కొంచకాఁడెదవు నీమర్యాద గానంబడెన్॥ ఇది
నీకర్పణమే నొనర్పునది లేదీకున్న నన్నేమిసే। సెదు పొమ్మంచు నరత్నమీయక జ
గత్సేవ్యున్ జగత్ప్రాణు నబ్జదళాక్షున్ మదిసంశయింపక దిరస్కారంబుగా
వించెదు। ర్మదమోహాస్పద చిత్తవృత్తులు చితప్రస్తావముల్ నేర్తురే॥ గీ॥ అంత
నొక్కసమయమందు సత్రాజిత్తు। సోదరుఁడు ప్రసేనుఁడాదరమున। వేటకేగఁద
లఁచి వేగనాఖేట।లీలానుకూలవేషమావహించి॥ ఉ॥ సంతతవైభవోన్నతిప్రశ
స్తిగరమ్యవిభావృతాఖిలా। శాంతము బ్రత్యహార్పిత మహారజతోత్కరమోది
తాశ్రిత। స్వాంతము నా శమంతము వెసన్ గళమందు ధరించి ప్రాగ్దిశా।భ్యంతరదీ
ప్యమానరవియట్లు మహోజ్జ్వలుఁడౌచు వేడుకన్॥ శా॥ ధారాపంచకధావనాస్వి
తము బ్రోద్యన్మారుతాతిత్వర।ప్రారూఢంబు మహోన్నతంబుభయపార్శ్వాబ
ద్ధకోదండతూ। ణీరాస్త్రంబు మనోజ్ఞరూపసుషమానీకాశమా ఘోటకం। బా
రోహించి ధృతాసియై సనియె ఘోరాగ్రాటవీవాటికిన్॥ చ॥ చనునెడ నా ప్రసేను
నకు సాంద్రరజోభ్రమదాశుగాధ్వనం। తనిబిడదుర్నిమిత్తములు తత్పురబాహ్యా।
మునందుదోచెదో।చినమృగయాపరివ్యసనశేముషనక్కఱగాను లెంచకేపున
జనియెం గ్రియారతుఁడు ముందరిఘోరమెఱుంగనేర్చునే॥ మ॥ చని ప్రోలం గనియెం
బ్రసేనుఁడు మిథస్స్పర్ధ్యావిరోధోగ్రభం।డనకార్యుద్భటపుండరీకగజగండక్రోడభే
రుండవా।హానవిద్వేషితరక్షుభల్లుకమృగేంద్రాష్టాంఘ్రిజాతానవ।ద్యనినాదా
ర్భటిదీర్ణఖస్పృగ్గకాంతారంబు గాంతారముగ్॥ వ॥ కనియప్పుడిదంపుటడవి
జొచ్చి యచ్చటఁ జటులమృగవ్యక్రీడారటత్పిల్లపల్లవాధరీభుజాదండమండిత కో
దండశింజినీటంకారప్రతి స్వనదఖర్వోర్వీధరా గ్రస్థలీఘుమంఘుమార్భటికా
పూర్వకపరిపతితనిర్ఝరధారాపతనవేగ ఖనీభూతశిలాతల భయంకరధ్వా
నభయాకులితయుగ పద్ధాపత్క్రౌంచకారండవ చక్రాంగరథాంగముఖనిఖిల
జలవిహంగమగరుత్పుటపటాత్కారాదభ్రవిభ్రమవిభ్రాజిత సరోవరంబులు
ఖ। బ్రభూతప్రపాతమధుమక్షికా ఘటితపరిణతమధురమధు చ్ఛత్రనిర్గళితా

క్షుద్రక్షౌద్రరసస్రవణమాద్యదచ్ఛభల్లభల్లోపమానఖరనఖరవిదళితవల్మీకరుం
ధ్రరంధ్రోద్గతనిర్నిద్రకాద్రవేయనికాయకబళనోన్మత్తకేకిలోకకేకారవవ్యా
కులితదరీపరిసరప్రవర్ధమాన మాలతీమాధవీమల్లికాదివల్లీ మతల్లికావేల్లిత
మంజుకుంజపుంజంబులును। సమంజసప్రభంజన ప్రసారాసకృత్ప్రసృమరప
రస్పరసంఘర్షణరణత్క్రియా భీషణఘోషణాభ్రంకషసాలతూల మాలూ
రరసాలాదిసాలషండమండలంబును। స్వస్వప్రవర్ధితతృణధ్వజవ్రజ నిర్యాన్మలన
ప్రాప్యమానతదగ్రపచేళిమధాన్య గ్రహణనిమిత్తోచాత్తఘుర్ఘురనిర్ఘోషణపు
రస్సరాతిదారుణ రణకరణస్తబ్ధరోమస్తోమాన్యోన్యఘట్టనప్రభగ్నదంష్ట్రాం
తరనిర్ముక్తముక్తాఫల పరంపరాతరంగిత శృంగాటకంబులును। బల్లవితసల్ల
కీతరుతల్లజభంజన పరోన్నమితహస్తప్రశస్తవిన్యాస విలాసధురంధరసింధుర
బంధురఘీంకారసంకులావరణాంకురితోద్వేలశాద్వలతృణభక్షణాక్షీణహరిణ
గణకంఠలుంఠనపరిస్రవదస్రధారాసంసేవనమాంసలప్రచండపుండరీకప్రకాం
డసముద్భటఘుటఘుటధ్వని ఘూర్ణమానసానువులును। సందర్శించి యందం
దగ్రందుకొను గజగవయ గండభేరుండ శరభసైరిభ క్రోడప్రముఖమృగం
బులను ధనుర్గుణంబు సలిపియుశంఖంబుబూరించియు జేదశిలివిసరియునడిదం
బు ఝుళిపించియు దురంగంబుబరపియు ననలయంత్రంబుజూడియు జోపువెట్టి
న॥ గీ॥ నిదురలుడుగునవియు బెదురొందునవియు। మత్సరము లేడలునవి
యుజతలువీడు! నవియునగుచునెలవులందుండి భోరున। నఖిలమృగచయంబు
లలుకవెడలె॥ క॥ ఆసమయమునబ్రసేనుం। డాసకలమృగాళిడాసిహాసోత్సా
హోల్లాసాత్ముడగుచువేగన్ । భాసురమృగయా విహారపారాయణుడయి॥
క॥ గండంబుపజ్జబరువిడు। గండంబుప్రసేనుడరసిగడియదునీకీ। గండంబనిదు
నిమెమహో। ద్గండంబుగవెసప్రచండకాండ ప్రహతిన్॥ క॥ దారుణఘీంకృతి
సీధుమ। దారుణదృష్టియయి పయికినరుదెంచుమహా। వారణమున్దునుమాడె
న । వారుణపుంఖానుపుంఖవరశరనిహతిన్॥ క॥ గంధర్వ్వలభినుతింపగ। గంధ
ర్వ్వముబరపిఘోరకాననధావ। ద్గంధర్వ్వముదునిమెనుయా । గాంధోర్వ్యాచ్ఛ
యశుడా తడతులాస్త్రమునన్॥ చ॥ గురువెడుచున్నికుంజమునగూరుకుక్రో
ల్పులిగాంచియొక్కబల్।శరమడరింపనుల్కి పడిచండతచేనదికాంద్రుమంచు।కి

ట్టరచుచువచ్చి వెండియొకయమ్మిడఁగానదియుఁ గణింపకే। త్తరపయిబర్వనా
తడువడిఁ గడిమింబోఁడిచెన్చి డెంబునఁ॥ చ॥ హయమునుగాంచినంతనెమహో
రుషచేనొక సైరిభంబుతద్దయుపదఘట్టనాప్తినిలదద్దరిలంగఁగిలాచుఁచున్ మదో
చ్ఛ్రియగతివచ్చి తద్గురుశరమ్ముల గొమ్ములజిమ్ముచుఁ వడింబయిపడిగూలెద
చ్చితకృపాణహతింగులిశాహతాద్రినాన్॥సీ॥ ప్రియకంబు గెడపె దోఃప్రియక
లంబంబున శంబరస్థితిజంపెశంబరంబు। నచ్ఛభల్లము ద్రుంచె నచ్ఛభల్లంబున
రంకుబోకార్చె నిరంకుశగతి। గండళిదునిమెహృతఖండళితాసక్తిశల్యంబుదూ
టాడెశల్యయుక్తి। సృమరంబుధృఢలత్యసృమర దృష్టివధించెఖడ్గంబు దెగ
టార్చెఖడ్గధార। శరభగరుదంబకంబునశరభమేసె। గదలిదూటాడెశరహతి
గదలిపడఁగ। రామమునగల్చె శౌర్యాభిరామపటిమ। గోలమునుగూలిచెలకో
రికోలనతఁడు॥ క॥ యీకరణిమారిమసగిన। జోకందనకెదురులేని శూరత్వము
చే। నాకానప్రసేనుండ। స్తోకమృగావళులదునిమితూటాడునెడఁ॥ సీ॥కల్పాం
తరుద్రుడకాఁడంతార విహృతీభమృగవరాకృతి జనియించెననఁగ। నందంద
మండువనానలంబేకమై క్రందుగానొకఁడ చోగ్రాలెననఁగ। నిలప్రసేనునిపాలి
మృత్యువు సామజద్వేషియై మూర్తిభవించెననఁగ। జాతాళగతఫణీశ్వరహాలా
హాలకీలి పృథివిమీఁదికినంకురించెననఁగ।నొక్కకంఠీరవంబుక్రోధోగ్రమూర్తియ
గుచుఁగవినుండి వెల్వడియద్రులద్రువ। ఘోరితరఘుర్ఘురధ్వని బొబ్బలిడుచు। శీ
ఘ్రగతిబారుదెంచె ప్రసేనుపైకి॥ వ॥ అత్తెరంగునంబరతెంచు పంచాస్యంబు
గాంచికించిత్తుగొంచకుదంచదవక్రవిక్రమోల్లాసభాసురముఖుండై ప్రసేనుం
డుద్దండభుజాదండతాండవిత కోదండపాండితి మెండుకొన గాండంబునిండఁగు
ణంబు సారించివేసారకాసారపూరంబున రసాధరంబుగప్పు ఘనాఘనంబు
గండున బ్రచండకాండ ప్రకాండంబులుతండోప తండంబులుగాఁదుండి వైరి
నిండించిన గండరకవ్రేటులకుదప్ప దాటుచు దప్పనివి కుప్పళించి పెళపెళను
రుమాడుచుగాడినవాడితూపులలెక్కింపక గ్రక్కుననకంఠీరవంబువెగ్గలంపు
టుగ్గలికతోడగ్గరు నెడప్రసేనుండఖండతరపరుషశరపరంపరగురియుచు।నపా
రపరాక్రమప్రఢిమాధురంధరతానుబంధబంధురంబగు సైంధవంబు సింధు
రపరిపంథికంద నీకనమందొదార ధారితవల్గిత రేచితాదిగమనచాతురింబరప

నకేసరి వేసరకెట్లుకుప్పించిననట్లు కుప్పించుచు నెట్లేగిననట్లేగుచు నేమొగం బయిననామొగంబగుచు బ్రబలపదఖరనఖరకఠోరకుఠారంబుల బ్రహరింపుచు దురగంబు గిరిగీసినపగిది గదలనీకవీకంబయింబడి నిష్ఠురతరదంష్ట్రాగ్రంబుల గంఠంబకుంఠితోత్కంఠంబట్టి నెట్టననట్టిట్టు ఘట్టించిన ఘోట్టాణంబు సంక్షీణిత ప్రాణంబై క్షోణింబడు నాలోబ్రసేనుండు ధరణికిలంఘించియని వార్యశౌర్య ధుర్యుండగుచు గదాదండంబున మోదియుగుంతంబున గ్రుమ్మియుబిడెంబునబాడిచియుగటారున దూటాడియు నెన్నియొనర్చిననన్నియు నెన్నక ఘోటకంబు గీటడంచి తనపైకడరిననతడు మణిచూడంబగు కేడెంబుహరిచరణ నఖరప్రహారంబులకొడ్డుకొని యపరంజిపరుంజు క్రొంజికిలిబాకున గుడియెడమలవిసరుచు సవ్యాపసవ్య చిత్రగతిభ్రమణంబుల బరిభ్రమించుచున్నాహార్యక్షుంబక్షీణరూక్షభావంబున గన్నెనబయింబడి నఖకులిశకోటుల నాప్రసేనువాలునుంబబుకయు నులినులిచేసిరోసంబున మైకత్తళంబుదుత్తురుమురుగావించిపడందిగిచి పదంబులనిరికించి శిరంబునదోరంపుకోరలగుత్తుకనుత్తరించిక్రొన్నెత్తురుగటగటం గ్రోలితదీయదివ్యరత్నంబు గ్రహియించియుదగ్రతరాగ్రహంబున జటులఘుటఘుటధ్వనులిడుచు గడిమింబరచెనంత॥ సీ॥ ఒకకొండనుండివేరొకకొండమీదికే ఘనుడుదయాస్తాద్యగములదుమికె। గైలాసమునజాసుకాండప్రహతినే ప్రబలుడుదైత్యోర్ధ్వితా చలముగల్చె। బలియజ్ఞవేళనే బల్లిదుండమరముఖ్య సభాసదులకు చోద్యంబొనర్చె। శ్రద్ధబ్రదక్షిణత్రయివిశ్వపూర్ణత్రివిక్రమస్వామికే విభుడుసల్పె । రామకయింకర్యధుర్యత నేమహాత్ముడలఘులంకాసురులనేకులవధించె। నట్టిధీమంతుడతిశాంతుడధికశౌర్య। వంతుడలజాంబవంతుండు సంతసమున॥ ఉ ॥ స్వస్థితియుక్తశైల దరిసయ్యనవెల్వడి యోగిసన్నికృష్టస్థవి శుద్ధపుష్కరిణిస్నానజ పక్రియలాచరించిని। స్థాస్థనిజాశ్రమాచలగుహాంగదియంజను దెంచుచుండియ । గ్రస్థలిబర్వుదివ్యమణికాంత్యభిసాంద్రమునమ్మృగేంద్రముఖ్॥ఉ॥కాంచిమృగంబస్రుకలితగాత్రముతోమణితోరయానసే। తెంచుచునున్న దెన్నిదిధీరునాకానొక వేటకానిదుం। డించితదీయరత్నమువడింగొని యేగెడునట్లుగానిచో। జంచ[illegible]క్నరీరమును సన్మణియుంగలుగంగ నేటికిక్॥

క॥ అనినిశ్చయించిసింగం। బునుమునిమితదీయరత్నముంగొనజిత్తంబునను
త్సహించితాన। య్యానసింగమునడ్డగించియనికడరుటయ్యెఁ॥ మ॥ అదిఘోరంబు
గబొబ్బరిల్లుచును శౌర్యస్ఫూర్తిబైరాజయా। స్పదబాహాగ్రనఖప్రహారములనా
పంచాస్యమున్ జంపిత। ద్విదితానర్ఘ్యశమంతముఁ రుచిరదీప్తిచ్ఛాదితా శాంత
ముఁ। ముదమొప్పంగొని జాంబవంతుడరిగెఁ భూభృద్దరీవాటికిఁ॥ క॥ ఆ
నియిట్లుశౌనకాదుల। కనురతిగధకుండుచెల్ప నాలించిముదం। బునదేలిభవిష్య
త్కధ। ననఘావినుచుమని సూతునడిగిరితపసుల్॥ మ॥ ప్రణుతప్రాభవసంగ
సంగరహతాపారత్రిపూరున్మద। తృణదాటప్రబలాంగలాంగలధరాచ్ఛస్ఫార
హారాళ్యంఘ్రిభూ। షణితాబ్జాదిభుజంగజంగమవళత్సుత్స్మోధరభ్రాంతికా। రణ
గోరాజతురంగరంగదురుగోరంటాగ్రహారస్థితా॥ క॥ కమలముగయనచికురక
రకమలవిరాజద్విలాసకమలకిశోరా। కమలాకరవిశిఖాకర। కమలాధిపభాణనార
కమలతృహైణా॥ ఉత్సాహ॥ సకలజాల, కలుషజాల, శకులజాలనిర్జర। ప్రకర
సాల, శిఖరసాల, పనరసాల, వాలపా॥ వకితఫాల, చకితబాల, భయవిఫాల
లోకదా। హకకరాల సద్గరాలయత్కరాలకంధరా.

గద్య॥ ఇదిశ్రీమత్కవితాచతుర తురగావెంకయామరవాది రామ
యోభయకవి ప్రణీతంబైనశమంతకోదంతంబను మహాప్రబంధంబునందు ప్ర
ధమాశ్వాసము.

సంపూర్ణము.

శ్రీ ర స్తు.

ద్వితీయాశ్వాసము.

మశ్రీద్ఘోరంటాఖ్య గ్రామస్థితవాశిరెడ్డి రామయసుకృతి। గ్రామణ్యాభిప్రతిష్ఠిత। సోమేశ్వరదేవవిబుధ। శుభకరభావా॥ తే॥గీ॥ అవధరింపుముశౌనకాద్యఖిలతాప। సేంద్రులకురోమహర్షణియిట్లుబలుకు। నట్లుభల్లూకలోకేశుడాత్మగిరిగు। హాంతరాళంబునకుబ్రీతినరుగుడెంచి॥ సీ॥ ఏలలనాలోకధాళధళికినోడిహరిణికాతరదృష్టినధిగమించె। నేమహిళాగండధామలీలకు జంకిశశిరేఖ బహుళకృశత్వమూనె। నేరామచారూరుసౌరందలేకదుర్భరజడస్థితిరంభశిరమువంచె। నేసతినఖరవిలాసంబు నెనయనోపక తారవేలవెలబారనయ్యె। నట్టిదివ్యాంగనాతిశాత్యధికరూప। వతికిజాంబవతి సమాహ్వయకుదనదు। నెనరుసట్టికికేళికుర్చనముగాశ। మంతకముజాంబవంతుడొసగ్గెనంత॥ చ॥ క్షితిదనపేరిటన్ బ్రతుకుసింహ్వముజంపియునాత్మరత్నముద్ధతిహరియించె ఋక్షవిభుడంచురుషన్బడినట్లుపాటలా। కృతియయియేకనామమువహించుటనాహరిమృత్యశౌచని। ర్గతికిమునుంగనేగెననగాజనియెన్రవిపశ్చిమాబ్ధికిన్॥ క॥ అపరదిశాగామిదినా। ధిపరథహయఖురఖురాహతిక్షుపితాస్త్రా। ప్రిపృథులగైరికధాతువ। రపరాగంబనగసాంధ్య। రాగముబొలిచెన్॥ చ॥పరగిరిదంభవల్మీకముపైకరుదెంచురవిచ్ఛలాండజేశ్వరుగని భీతిచేదదధివాసముబాసిరయానపాఱిపుష్కభృ। ద్దరులకుజేరబారునసితస్ఫటిపంజ్ఞులోకోయనంగమే। దురముగబారెనీడలతిదూరసమావృతరీతిచాఱిచికిన్॥ మ॥ చరమాశాంతవనాంతరోజ్వలకవోష్ణద్యోతదంభోగ్రదు। స్తరదావోద్గతధూమమాలయొ దినాంతగ్రీష్మవేళాంతదు। ర్భరసంధ్యాతటిదంశుపూర్వనిబిడాభ్రిశ్రేణియోహార్య గో। చరసిర్ఛితిచరతఁరిచ్ఛటయొనాత్మాంబర్వి గ్రాంజీకటుల్॥ చ॥ పతివిరహార్తిమూర్ఛిలినభంగిపయోజినివాడబారెద। ద్గతిదినభర్తకున్ దెలుపదత్ప్రియతంబ్రియబాసియేగనో। జతవిడిహేళిజూడబడిచక్రమునెవ్వగనేగెకాలసం। గతిరవికబ్బుటన్ముదముగాంచెననన్గుముదంబుశోభిలెన్॥ సీ॥ నటదుమాధవశిరోంతరలుఠత్సరిదున్నమద్వారికణపరంపరలనంగ। హరిదంతరాళ మన్విరివిపళ్ళికనిశాకుకిఁటిబెట్టినగ్రుడ్లనంగ। గగనోపవనమునఘుస్రాంతచైత్రసంప్రాప్తిబూసినసుమప్ర

కరమనగ। సంధ్యార్వపూర్వమైజగము ముంచినతమోంబుధి వెల్లిబొడము బుద్బు
దములనగ। ఖరకిరణ దంభదాశార్హ కరవిదళిత। బిసరుహభవాండకువల
యాపీడనోగ్ర। కరటికుంభోద్గళిత మౌక్తికప్రతాన మనగనవతారకాసమూ
హంబులడరె॥ క॥ అత్తరిద్వారకసత్రా। జిత్తాత్మగృహంబునకు బ్రసేనుడురా
మిక్। జిత్తమునదీని కేమిని। మిత్తంబని తద్విచారమేయుండగుచుక్॥మ॥ పసు
లూరంబడి మెన్నిరుకుకూరనిదోపన్నాగెఖద్యోతముల్ మసకంబారెదిశలకూరో
రపుటిరుల్ ఝ్మానిండె గూళ్ళన్విహాయసము ల్సేరె। నుడుల్గనించెను నభంమ్మంతం
తకుంరాత్రిపెం। పెసగక్ జొచ్చె బ్రసేనుడింటికకటా యే తెంచడయ్యె న్గదా॥
సీ॥ ఇంతరాతిరియైనకాంతారమందుండి యే తెంచకుండుటకేద్దియొక్కొ। ఘో
రవిపత్తుచేకూర నౌనన్నైన వేటయందెటువంటిభీకరోగ్ర। మృగముల నేనియు
మేకొనితూటాడుబలుపోటరియకాకవానిచేత। మడియుసాతడు గాడు మత్ప్రి
యానుజుశక్తిమదినే నెరుంగనామరిదలంప। నెవ్వడోయొకకూడుదురాత్ముడవ్వ
నమున। కస్మదనుజుడుజను దెంచుటాత్మనెరిగి। రత్నహరణేచ్ఛగహనాంతరము
నకేగి। ధృతకపటయుక్తినతని వధింపబోలు॥ వ॥ అనియోచించిగ్రక్కునబ్ర
త్యుద్గతపూర్వస్మృతియైయాసత్రాజిత్తుండంతరంగంబున॥

చ॥ వెనుకటికొక్కనాడుమణి వేడినచోదనకేనొసంగకుండినపగనాట
గోలెదనడెందమున న్వహించియియున్నవా।డనయముసాసుదేవుడిపుడాతడె
నాయనుజు న్వనంబునన్దునిమి తదీయరత్నమునుదొంగిలినాడిది నిశ్చయంబు
గక్॥ ఉ॥ ఎంతకువచ్చెకృష్ణుడిదియేమియధర్మము రత్నమీనిదు। ర్దాంతమనోవి
రోధమునుదాలిచికాలము వేచియుండివ। న్యంతరసీమనాయనుజునోర్చిమణి
న్హరియించెగాయయో। యింతటిదుష్టులున్ననికనెట్లి తరుల్ బ్రతుకంగలారి
లక్॥ క॥ మానకమణికైకొనిన। న్మానెంగరుణా విహీనమతియాచుమదీ। యా
నుజునూరకదునుమెక్। దానకటాదీన నేమిదనకులభించెక్॥ క॥ అనిసత్రాజిత్తు
డుతన। యనుజుమహరిచేతమడిసె। నని వెసజిత్తంబుననిశ్చయించిఘోరునన। నను
జున్మరియించియిట్టులని విలపించెక్॥ క॥ పరమోత్సవంబుతోభీ। కరమృగయా
ఖేలనంబు గావింపంగా। నరుదెంచికృష్ణుడనును స్థిరమృత్యువుపాలబడి నశించి
తెతండ్రీ॥ ఉ॥ చారుశమంతకాంశుతతిచంచలగాగ్రుత దోశ్శ్వసాసటం।కారము
గర్జగానిబిడకాండపరంపరచే మహోమృగ। స్ఫారదవాగ్ని నార్పుచు నెసంగుబ్ర
సేనఘనాఘనంబుర్యా। పారిచె గాయమోజలరుహాక్షుసమీరముదాకిదైవమా॥

ఉ॥ ఎక్కడికేగినన్నరలనెప్పుడువత్తువకోయటంచులో । స్రుక్కుచుతావకా
గతికిజూచుచునుండగవచ్చిభక్తితో। మ్రొక్కకవుంగలింపుకొనిమోదితునన్నొ
నరింతువిప్పుడీ। వెక్కడనుండివత్తువనియేనెదలోదలతున్నహోదరా॥

సీ॥ పరుషతపోదీక్ష దరణినారాధించి కాంక్షనేలశమంతకముబడశితి
బడసిననేమియన్నడు రానిజలజాక్షుడేటికి మనయింటికేగుదెంచె। నేగుదెంచి
ననేమిబాగుగావనితల్ప కాశమంతకమేలనాతడడిగె। నడిగినవెంటనే నధికవైర
ముబూనబడదనిమణినేల నిడగనైతి। నిడకయుండిననేమినేడడవికేల। నదియధ
రియించియరిగితీ వరుగుజాడ!॥ యేలశౌరికిదెలిసిహా యింతచర్య। మొనయుట
త్వదీయ మృతికిగాబోలుననుజ॥ వ॥ అనిబహువిధంబుల విలపించివెండియు॥
ఉ॥హాయనుభవ్యరూప నివహాయనునర్గళ దృశ్యమానచా। హాయనుసాంద్రవి
క్రమవహాయనునిర్జిత విద్విషత్సమా। హాయనుధైర్యదైవత గృహాయనునాశ్రి
తబాంధవానుమో।హాయనుసన్మనోజలరుహాయనుసువ్రత ఘూర్వహాయనుజ॥
ఉ॥ నాయనుసంభవాయను ఘనాయనుదూరిత మత్తచిత్తమా। నాయనుచం
ద్రబింబ వదనాయనుకోవిదవర్ణనీయదా । నాయనునాతజసంస దవనాయ
నుకోమలవాక్ప్రకాశమా। నాయనుసద్గుణౌఘభవ నాయనుయాదవ నం
దనాయనుజ॥ఉ॥ రాయనునన్నుబాయు నగురాయనునామొర నాలకింపవే।
రాయనుగూర్మిగన్గొనుము రాయనుబలిష్ఠ బలుడవీవదే। రాయనునంకపాళి
నిడరాయను నాప్రియసోదరాయనుజ॥వ॥ ఇవ్విధంబున సత్రాజిత్తుపుత్రమిత్ర
కళత్రాద్యఖిల కుటుంబయుతుండై ప్రసేనుగురించికన్నీరు మున్నీరుగా భోరు
భోరునవాపోవుచున్న నారోదనధ్వానంబువిని పౌరులందరం దులకుంబరదెం
చిసందడులం జడియుచునిదియేమికారణంబని యడిగిననయన కోణంబులదిగ
జారునశ్రుధారల దుడిచికొనుచు నెల్లరువిననప్పౌరముఖ్యులతో సత్రాజిత్తుం
డిట్లనియె॥చ॥ వెనుకటికొక్కనాడు నరవిందదళాక్షుడు మాగృహానకుజ
జనువునవచ్చి నాకినుడాసంగుశమంతక మిమ్మటన్ననే। దనకదియీకయుండి
ననదామదినాయెడ నాటగోలెబా।యనిపగబూనిరత్న హరణార్థముకాలనిరీ
క్షితాత్ముడై॥ ఉ॥ మామకసోదరుండల శమంతముకంధర దాల్చినేడువ।న్యా
మహీవేటగ్రుమ్మరగ నాతనిజంపిమణిన్హరించెనే। నేమనిచెప్పువాడనిక కృష్ణుడు
మమ్మనంగనియ్యడ । యీ్యామిముబోంట్లువిన్నదన కొచ్చమటంచు దలంచ
డేమొకో॥ ఉ॥ ఎంతకువచ్చెకృష్ణుడిది యేమియధర్మము రత్నమీని। దుర్దాంత
మనోవిరోధమును దాలిచికాలము వేచియుండివ। న్యాంతరసీమ నాయనుజు

నార్చిమణిన్హరియించెగాయయో। యింతటిదుష్టుఁడున్ననిక నెట్లితరుల్ బ్రతుకంగలారిలన్॥ క॥ మానకమణిగైకొనినన్। మానెన్ గరుణావిహీనమతియాచుమదీ। య్యానుజునూరకదునిమెన్। వానకటాదీననేమిదనకులభించెన్.

ఉ॥ ఈతడుధర్మకర్తయట యెల్లవివాదలు దీర్పఁ పట్లనా। హాతనకిట్టిదుర్నయము లర్హ మెదుష్టతమామకానుసం। జాతునిజంపినట్టి కలుషంబదియెప్పటికైననిప్పయో। జాతదళాయతాత్మునకు సంఘటియింపకయూరకేగునే॥ తే॥గీ॥ మొదటవెన్నలుహరియించె బిదపగోప। కన్యకాంశుకహృతిసల్పెగడకునస్మ। దుపలనుగ్రహించె బాల్యంబునుండిచోర। వృత్తిచేగదబ్రతుకుటకృష్ణుడహహా॥ వ॥ అనిగోవిందునిందింపుచుగ్రందుగావందురు సత్రాజిత్తునసద్వ్యస్నముచితాలాపంబుల నూరార్చియటదరలి తమలోదారొండురుతో గృష్ణుండెంతజేసెనను వారునుమహాత్ముండగునతండిట్లేలజేయుననువారును దీనినిశ్చయింపనెవ్వరితరంబను వారునునగుచు నప్పౌరులు నిజనివాసంబులకుంజనిరంత సత్రాజిత్తుండును యవీయవియోగాస్తోక శోకానల దందహ్యమానమానసుండగుచు నిద్రాహారంబులుజ్జగించి క్షణక్షణానుజాను జేత్యనులాపంబులగూయిడుచునారేయి వేగుచున్నంత॥ మ॥ అనుమానంబున శౌరిదూరికలుషంబార్జింపకీవంచుగ। ద్దనినాత్మప్రియశిష్యుడౌటనల సత్రాజిత్తుబోధింపనిం। పెనయన్వాసర నాయకుండనుపగా నేతెంచుదద్దూతలా। గునప్రాచిన్బొడిచెన్ మిణుకుఁరనివేగుంజుక్కస్వచ్ఛచ్ఛవిన్ ॥క॥సఖియోగకోకదృగ్గల। నివహమ్మృషావర్షవిరమనిశ్చత్యయుకై। తవశారదవేళోద్భవ। నవధవళాభ్రమనదూర్పునందెలుపారెన్॥ తనకున్శౌరికి హర్యభిఖ్య ధరసందర్భించుటంజేసిత। ద్ఘనసౌజ్ఞాభ్యనుబంధ బంధురతిసత్రాజిత్తు దుర్నీతిని। ద్దనుజారాతికిదెల్ప వచ్చెననప్రాతఃకాలవాతూలమొ। య్యనవిచెన్దరఫుల్లపంకజ కషాయామోదసంపాదియై॥ వ॥ అవనినభోంతరాళగ హనాంతరసంచర దంధకారకై। తవమదనాగమున్నమయదంభకిరాతుడు వేగుచుక్కకై। దువనరుకన్పొరిందొరగుతోరఫురత్క్షురంబనంగన। బ్జవనహితోదయ ప్రథమపాటలదీధితి పొల్చెదూర్పునన్॥ శా॥ సత్రాజిత్తుసహోదరుంగురిచిత త్పద్మంబునన్మ్రోయుని। ర్మాతాత్రిఘధ్వనియో యన్నలకలారావంబుగావింపుచుం। బత్రిశ్రేణులుగూళ్ళవెల్వడెదదాబాలప్రవృద్ధార్తికిన్। ధాత్రీజంబులుజాలిబడ్డకరణిన్ జారెన్దుషారాంబుపుల్॥ ఉ॥ పావనజాతశోభ బెనుపన్గుముదాళిశిరిన్హరింపగా। గేవలరక్తిమైనిను డాగింజనుదేరగ దద్విజాతియా। గావునవొంటిమైనెదురుగాగనుపట్టగరాద

టెంచు నెంతే వడిఁ జోడు గూడినగతిన్ గవఁగూడె రథాంగమయ్యెడన్॥ శా॥ మా
నానాండజ జాతినేలుగరుడున్మన్నించువాఁడట్టి రా। ధానాథున్మదిగొంకకూరక
యసత్రాజిత్తునిందించె గా। బోనీకీతనిదుర్నయంబు హరికిన్ ముమ్మాటికిం దెల్ప
మా। కౌనంచున్ద్రివిధంబులన్స్మరయుచాయస్గానే గోళ్ళెల్లడన్॥ ఉ॥ తేనియ
నిగ్గుబొట్టునిడి తేటులకాటుక దిద్దికర్ణికల్। బూనిరజోహరిద్రమెయిబూసియు
కంకణహంసకవ్రజస్వానమెసంగఁగ్రొందరగపద్యోదజారగసన్ముఖాబ్జయై। భా
నునికంటెవెల్గొలుతపద్మినిమేల్కనియుండెనింపునన్॥ మ॥ తనభక్తుండుప్రసేను
నగ్రజుఁడుదుర్దాంతార్తిచేసున్నవా। డనివానింగృపనాదరించుటకుడాయంవచ్చె
నాబ్రాచినె। ట్టనసూర్యుండుదయించెగల్యానృపచూడారత్నమైతోనమి। స్నాన
కుఁబ్రాకెనవారుణాతపముతన్నాత్మాంగరాగంబునన్॥ వ॥ అయ్యవసరంబు
ననారేయిసత్రాజిత్తుఁడొనర్చుకృష్ణవిషయంబైననిందాప్రశంసకర్ణాకర్ణికగా
బురంబునెల్లెడవిల్లి విరిసిపరస్పరపుగుసగుసలెసగమెసగు చుండెనటశౌరిహ
జారంబున॥

సీ॥ తేజోపహ్నుతవసుదేవుండు వసుదేవుడుచిత్రక్రియోద్ధవుండుద్ధవుం
డు। నానార్యపూజనానందుండునందుండు। వైరిభీకరణనా-సీరిసీరి-భూరిప్ర
ణోద్యమాక్రూరుఁడక్రూరుండుచకితలోకకృతవర్మవర్మ। సతతప్రతితశౌర్యసా
త్యకిసాత్యకికల్యకుంఠితభుజాగదుఁడుగదుడు। నాదిగాగలబాంధవులర్హపీఠి। కస్థు
లైయుండకవినటగాయకముఖ నిఖిలజనములు తమతమనియమితస్థలులవసిం
చియథావిధిబలసికొలువ॥ సీ॥ నికటస్థలినెసంగునిజసద్యశోవిక్రమములట్లశంఖ
చక్రములువెలయ శ్యామలాభ్రోజ్జ్వలచ్చంచలాకృతిమేనహొంబట్టుజిలుగురెం
టెంబువరల। బ్రథమాద్రిపైనొప్పుబాలార్కబింబంబు గతిగిరీటముమస్తకమున
నమరం। నాత్మస్థభక్తాంచదను రక్తివెలిబర్వుపగిదిబెరెదకౌస్తుభంబునెలగ। హార
కుండలకటకకేయూరముఖ్య। భూషణద్యుతులెల్లెడబొరయువంది। మాగధుల్
సంస్తుతులొనర్పమాధవుండు। నిండుకొలువుండెగన్నులపండువగుచు॥ వ॥ అ
య్యవసరంబున సహరహంబుబురంబున గ్రుమ్మరునమ్మధుసూదనువార్తావ
హులరుదెంచిసముచితభయభక్తిసంభ్రమంబులు మనంబునబెనంగొనవినయ
వినమితశరీరులైకరకమలంబులుముకుళించియిట్లనిరి॥ క॥ దండంబుజగద్రక్షక
దండముజలజాతనయన దండముశౌరీ। దండంబుదేవకీసుత। దండముఖలహార
ణనిపుణదండముకృష్ణా॥ అనినమస్కరించిమోడ్పులనిలుచున్నవార్తావహులంగాం
చికృష్ణుండునగరవార్తావిశేషంబులేమియనియడిగినవారలిట్లనిరి॥ శా॥ సాం

దేవరవారికే మనుచువిజ్ఞాపింతుమీరేయిను। ద్దామప్రీతిబురింజరించు నెడస త్రాజిత్తు గేహంబున। స్త్రీమార్తధ్వనిభోరునక్ దివిభువుల్ నిండంగమ్రోసెంద దీ। యామేయార్తరుతిన్వినక్ బడెనవాచ్యాశ్రావ్యవృత్తాంతమున్॥ వ॥ అదియా ద్దియనిన మున్నొక్కనాడుమీరుసత్రాజిత్తుగృహంబునకు విచ్చేసితదీయశమం తకంబడిగిననతఁడిడకున్ననాటంగోలెమనంబునబగబూనియుండినిన్నతత్సహో దరుండలప్రసేనుండమ్మణిధరియించియాఖేటక్రీడకడలికరిగిననెరింగివానివనంబు నజంపితద్రత్నంబుహరించితిరనినిజాదరణకరణనిమిత్తగృహాయాతపౌరజనంబు తోఁజెప్పుకొని దుఃఖించెనవ్వార్తయేకర్ణాకర్ణివశంబున నెల్లవారితరేతరంబు గుసగుసలంబోవుచుండిరని విన్నవించినసుల్లంబులుఝల్లుమన నెల్లసభాసదు లును పరస్పరాలోకితముఖులయి యతివిస్మితచేతసులై రిక్కృష్ణుండునునట్లన మైనిజమనంబున॥ అక్కటనింతకంటెవిన నబ్బురమెయ్యదిపూర్వమెన్నఁడో। యొక్కఁడమానికంబడిగియుండితిగాకదియీఁకయున్నచో। నెక్కడవైరమూని తిదిమెక్కఁడిముచ్చటతద్యలీయునే। నెక్కడప్రాణమారిచితి నెక్కడిమానిక మున్హరించితిన్॥

ఉ॥ వానిసహోదరుండువనవాటికిబోవుటయేనెరుంగన। మ్మానికమే డగొంటిననుమాత్రమునెమ్మదినెవ్వరెట్టివా। రైనదెరుంగలేకజడులైయతడేసి దిచేసితంచునా। పైననుమానమూనియపవాదమునూరకగూరిచెన్గదా॥ శా॥ న్యాయన్యాయములెన్ననెవ్వనితరంబాలించువారెల్లనా। హాయానానిదికాదు కాదనెడువారల్గాకసారాంశమున్। దీయంజాలుదురే తలంపనకటానించా భరంబూరకన్।నాయందేర్పడెదీనినింకమరలన్మాయించుటేమాటిఁకో॥ఉ॥నే డిదినాకకారణపునిందఘటించుటకున్ నిదానము। న్జూడగనాత్తభాద్రపదశుద్ధ చతుర్థిపయోఘటోడుస। మాడెనుబింబదర్శనసమగ్రతసూశశిగూర్చి విష్ణుగా జాడినశాపవాక్యముయదార్థముగాకదియేలవేరగున్॥ వ॥ అనిమనంబుననూహిం పుచునానిఖిలగుణగణాలంకరిష్టుండగుకృష్ణుండెల్లవారలువిననిట్లనియె॥ సీ॥ విను డేనుమున్నొక్కదినమునబంధుభావమునసత్రాజిత్తుభవనమునకు। సరవినేతెం చిప్రస్తావవశమ్మునతనిభావమెరుంగనాశమంత। మిడమంచుగోరితినింతయు గాకింకనేకల్మషక్రియనెరుగనిట్లు। నూరకనిందనేకూరెనాయెడదీనినెభ్భంగి నైసమాయింతుగాని। పూర్వమందుజతుర్ధినంభోజవైరి। గాంచువారికినపనిం దకలుగుగాక। యనుచుజంద్రుగురించిగజాస్యుడాడు। మాటనేడిట్లునాపట్ల నూటిపడియె॥ చ॥ అనవినిసభ్యులెల్లవిననాహరితోహలియిట్లనుక్సుధాం।

శునిమహినెవ్వరేనియును శుద్ధచతుర్థినిగాంచినన్ సడిం। గనిమెదరంచు నేలను
డుకాంతుశపించెగజాస్యుడద్దినం। బున నెశశాంకుదర్శనముబొందగ నేటికినీకు జే
కురెన్॥చ॥ అనిబలదేవుడాడనలినాయతనేత్రుడు తత్కథాక్రమం। బునిఖిలమ
గ్రజాతునకు బోధమొనర్పగనుత్సహించియి। ట్లనుకుసుమాయుధాహితశిరోం
తనితాంతసరిన్మహచ్ఛహు। ర్జనితతరంగరంగదతిసాంద్రఘుమంఘుమనాద
మాధురిన్॥

శా॥ దిక్కాంతాభిముఖస్థదర్పణమనన్ దీపించు రౌప్యాద్రిస। మ్యక్కౌ
తూహలవృత్తిసర్వసురసమాశ్రిటోత్కటికోల్వస్మణీ। భాకూటంబున భద్రపీఠి
నుమయున్ భర్గుండుగూర్చుండిమే। ల్పైకొప్పన్భువనావనంబరయుచుం బే
రోలగంబున్నచోన్॥ క॥ జననీజనకులకింపుగ। గణనాథుడుబాల్యకేళికాపరు
డై పె। ల్చనకుబ్జాకృతినచ్చట। ఘనముగగ్రీడింపుచుండగనిచంద్రుడెదన్॥ఉ॥ యా
తనికన్నులెంత మొగమెంతయుదోజ ఘనంబులెంతకా। ల్సేతులవెంతయీగిట
కసీదిలకింపగరోతయంచురా। పాతిశయస్మయంబునగిలార్చుచుబకకనవ్వ
నవ్విసన్। శీతమయూఖునుద్దవిడసింధురవక్త్రుడుగాంచిచెచ్చెరన్॥ చ॥ కినిసిమ
హోగ్రుడౌచుబలికెన్నిరతంబునశేషలోకవీ। క్ష్యనిబిడచారుమూర్తినసిగర్వము
చేనవమానదృష్టినై। కనిననునవ్వెదత్ఫలముగాంచెదుగాకచతుర్థిచంద్రునిం।గ
నినజగజ్జనంబునకకారణనిందనమావహిల్లెడున్॥ మ॥ అనిశాపంబిడినంతనేవెర
చియోయయ్యాజడాత్ముండనై। యనఘుక్ నిన్నుహసించినాడమదినాయజ్ఞాన
మున్ సైచవే। జనముల్నక్ గననట్టియొచ్చెమెనయన్జాలంగృపావీక్షణం। బున
నన్నున్దిలకింపుమంచుశితధాముండార్తిబ్రార్థించినన్॥ శా॥ కారుణ్యాత్మకుడైగ
ణాధిపతివకాణించెమచ్ఛాపదు। ర్వారాలాపమమోఘమెందునదితప్పన్జాల
దేతత్ప్రతీకారోపాయమొకండొనర్చెదనువేడన్నన్నుకల్పోక్తినా- ప్పారం
బూజయొనర్చువారలకువేయానిందబాయున్శశీ॥ఆ॥ నావ్రతంబుసలుపునరులకు
నపవాద।మడగుటేమివింతయట్టివారి।కీప్సితంబులెల్ల నేపారుననియుమా।సూను
డబ్జవైరికానతిచ్చె॥ ఉ॥ అప్పటినుండియున్మనుజులబ్జవిరోధిచతుర్థిజూడగా।
నొప్పరుదప్పిదారియెపుడొక్కెడదైవకృతిన్ హఠాద్గతిక్।దప్పకగాంచనైనని
దానపునిందఘటిల్లుదానికై। యప్పరభిత్సుతవ్రతమునాచరియింతురనారతం
బుగక్॥ చ॥ చనినచతుర్థినాడెచటచంద్రుడుగన్పడునోయటంచునే। ననయము
నప్రమాదమతినారయుచుండెతినున్ననేమిడా। సినవిధిదప్పనేరుచునె క్షీరఘ
టాంతరమందునాకుదో। చెనమృతధాముడకటతముచేసెనిటులూరకభూరుచేకు

ఱేన్॥ మ॥ అపనిందాహరణార్థమీప్సితసమస్తైశ్వర్య సంసిద్ధికై। విపులశ్రద్ధన నేక దేవతలునుం బెక్కండ్రు రాజర్షిభుల్। ద్విపవక్త్రవ్రతమాచరించిరనుచున్ విన్నారమంచుఁ గరమా। ధిపు డేవంవిధి దెల్పసీరివిని దైతేయారితో నిట్లనుఁ॥

క॥ పరుషానిదాననిందా। హరమఖిలేప్సితశుభావహంబగు నేత। త్కరివదనార్చావ్రతమున్ రువడి జేయుదనుమనము బరమప్రీతిఁ॥ అనదోడ్త్రోపురిజాట బంచిశుభవాద్యవ్రాతముల్ మ్రోయుతా। రనుమోదంబున రామకృష్ణులుకృతై కాభ్యంగనస్నానులై ఘనభూషాంబరగంధమాల్యమహితాకల్పాఢ్యులై చాంధవా। ప్తనికాయంబు పురోహితాది బహువిప్రశ్రేణి వేష్టించి రాఁ॥ గీ॥ ఆత్మదైవతగృహమున- కరుగుదెంచి- కనకపీఠస్థులవుచు గాంచనవితర్ధి। విమలమణిపీఠి సౌవర్ణ విఘ్నరాజ। విగ్రహంబు ప్రతిష్ఠ గావించి భక్తి॥ క॥ కల్పోక్తపూర్వకము గన। నల్పపురోహితముఖయికనానార్యసభా। జల్పితవాగనుగతిసం। కల్పము గావించి సాంద్రకౌతూహలులై॥

సీ॥ ధ్యానంబు శైలకన్యాతనూభవునకు నావాహనమ్ము గణాధిపతికి। నర్ఘ్యపాద్యంబులు హరుకూర్మిపట్టికి నభిషేకము మతంగజాననునకును। లలితపుష్పాంజలుల్ లంబోదరునకు నిర్మలపుగంధంబు ద్వైమాతురునకు। ధూపంబు మూషకతుఖ్యారునకు దీపము రగభుగ్వాహపూర్వోద్భవునకు। మోదకోదనముఖ్యనివేదనంబు। విఘ్ననాయకునకు నంచు వేడ్కనొసగి। భక్తరక్షారతాయకృపాయుతాయ। యఖిలదాయ నమోనమోయనియొరిగిరి॥ శా॥ ఈరీతిన్ వివిధోపచారములచే హేరంబుబూజించి దీక్షారాజచ్ఛుభకంకణాత్తకరులై సంతుష్టి బొందించిరిం। పారఁ భూసుర కోటినిష్టతరమృష్టాన్న ప్రదానాప్తిప్రేమారూఢోక్తుల భూరిదక్షిణలచే నానీలపీతాంబరుల్॥ క॥ అనుమోదితులగుచు బ్రాహ్మణులనిశాభీష్టార్థసిద్ధిరస్తని నెయ్యం। బున బలదేవాంబుజలో। చనులను నాశీర్వదించి జనిరిరువులకున్॥ శోషితవైరిసీరియను। బుంజలజాక్షుని జూచిభోగిరాడ్భూషసుతవ్రతంబు పరిపూర్ణముగా నెర। వేరెదత్కృపాశ్లేషతనిప్రయత్నము ఫలించునుగావున నాశమంతకాన్వేషణ మాచరింపుమికనీ। వపనిందదలంగనావుడున్॥ క॥ తనచేతస్సంకల్పం। బునకు నిజాగ్రజుని వాక్యము ఖుసూటిపడన్। మనమున హర్షించిరహిఁ। వనజాక్షుండనియె నెల్లవారలు వినగన్॥ శా॥ మాత్రాతీతశుభంబె సంగగణ సన్మాట్పూజ గావించితిన్। ధాత్రిం ధన్యుడనైతి నెయ్యడశమంతంబున్న శీఘ్రంబునన్। సత్రారాతిసుతప్రసాదము

నవేసాధించిదోడ్తెచ్చియా సత్రాజిత్తునకిచ్చెదం తదుదితా గ్రావ్యోక్తిమా
యించెదన్॥ వ॥ అనిమహోత్సాహంబున బలికిశార్ఙగదా ప్రధానదివ్యసా
ధనసహితంబుగా రథంబాయితంబొనరించి తెమ్మని దారకునియోగించినతివే
లశౌర్యరసలీలా హళహళికదనుత్రాణశిరస్త్రాణంబులు ధరియించిసుదర్శనపా
ణియై శమంతకాన్వేషణప్రయాణోన్ముఖుండగుటయు॥

సీ॥ భీషణాభ్రంకష హేషాపరాభూతశాత్రవసైన్యమౌ సైన్యమూన్చి
ఖురవిఘట్టిత ధరాభరనతాశేష సుగ్రీవమైతనరుసుగ్రీవమూన్చి। ధారాజితాం
భోనిధానోర్మికా మేఘపుష్పమైదగు మేఘపుష్పమూన్చి। వాలవిక్షేపనోద్భట
వాతధుతబలాహకమై వెలయుబలాహకమునూన్చి। యరదమాయితమొనరిం
చియందుగరుడ। కేతనంబెత్తిముంగలగేలుమొగిచి। దారకుండున్నభక్తమందా
రకుండు। నరసఖుదదగ్ర ధారోహణంబుజేసె॥ మ॥ ఖగరాట్కేతు విఘుంతు
దాక్రమిత చక్రస్వామినేమ్యుగ్రనా। దగణక్షోభితదిక్కరిశ్రవణ బృందంబౌశ
తాంగంబుపైనొగలంగిలార్కనిదారకుండు గవికేల్నోళ్ళందు సళ్ళించిపె। ల్లుగ
దోలెన్ హరులంగరాగ్రవిలసల్లోలత్కశావల్లినై॥ ఉ॥ అంధకభోజవృష్ణికు
కురాంధకవీరచ మూపరంపరల్। సింధుతరంగబృందముల చెల్వునపైపయిరా
గభేరికా। దంధణదంధణంధణనదధ్వనిసంచయముల్ దిగంతపుం। సంధులుప్రీలజే
యనరుసంబలరారగ బోయిచెగటన్॥ స్రగ్ధర॥ కనియెన్ కృష్ణుండుసైన్యోత్క
రములిరుగడన్ గ్రందుగారాగభల్లూ। కనికాయఘ్రాణరంధ్రోద్గతపవనచయా
కర్షితాఖిలవల్మీ। కనితాంతోత్క్రాంత దర్వీకరనికరశిరఃకంజరాగోల్మకా
లో। కనజాతత్రాసదావద్గహనమదగజగ్రామకాంతారసీమన్॥ మ॥ కనిప
ద్మాకరముల్ దరుల్ సోరెలు వాకల్ గుంజముల్ శైలపా। దనికాయంబులుగండ
శైలకటకస్థానంబులున్ మత్తవా। రణపాదాంచల ముద్రితస్థలులు వ్యాఘ్రక్రో
డముఖ్యోగ్రజీ। వినిశాంతంబులు శౌరియయ్యెడ వినన్వేషించుచుం బోవగన్॥
శా॥ తత్రత్యస్థలులం బ్రసేనకరకోదండచ్యుతాస్త్రచ్ఛటల్। గాత్రంబుల్ దెగిప
డ్డశల్యచమరీ గంధర్వవాహాసుహృ। త్పోత్రివ్యాఘ్రతరక్షుగండకమృగేట్తుండి
ద్విశీర్షైనముల్। చిత్రంబైకననయ్యెశౌరికినతక్షేమక్రియాకారికిన్॥ మరియును॥

క॥ ప్రేంఖత్కంఖాణోత్తమ। రింఖాటంకాంచలక్షురితధాత్రీరధ। ప్రెంఖోళ
నమాపిచమూ। శంఖంబులతోడశార్ఙ చాపుడుకనియెన్॥ మ॥ అలధారాట
ఖురాగ్రకర్షితవన జ్యామార్గముల్ దొట్టియ। వ్యాలభోగన్నడె సింహశాతనఖ

రప్రత్యుణ్ణదంతావళిన్। జ్వలకుంభచ్యుత మౌక్తికోత్కరములున్ వాహిద్ధని
ర్యాణదం। తలత్రాంతామిషముఖ్యముల్ దనరుగోత్రాభృద్గుహాదేశమున్॥
శా॥ దానిం జూచుచు రాఁగ గాయమునఁ బీడన్ బూనుచున్ బత్రికా। శ్రేణుల్
పెన్రోఁదలాచరింప విలసజ్జింహాంజిరంజీవిసం। తానంబుల్ వెలికిద్వమాక్మైడ
నుగోత్రంగూలియున్నట్టియా। జానేయంబుయి దూద్వహుండుకనివెన్ సై
న్యాళితోఁ జెంగటన్॥ క॥ కనియిది ప్రసేనుతురగం। బని తనవారలకుఁ జెప్ప చరి
గెడుయదునం। దనునకు బ్రసేనుపీనుఁగ। గనులంబొడగాననయ్యె గంతార
మునన్॥ మ॥ నరశింహోజ్జ్వల శాతదీర్ఘన్ నఖదంతక్షుణ్ణ దైత్యేంద్రు మా। దిరి
గా సింహాపునర్భ వాంచలపిశ్ఛదీభూత సర్వాంగుఁడున్। ఖరవజ్రోపమ దంష్ట్రికా
గ్రవిదళత్కంఠుండుదంశీపరుం। పరితుండుం బలిపృష్టపీడితతనూ మాంసుండు నై
యున్నెడన్॥

మ॥ కదియంబోయి మహోగ్ర కేసరినఖాగ్రచ్ఛిన్న సర్వాంగుఁడై।
చదిసెన్ పీడె ప్రసేనుడంచు స్వసుహృత్సంఘంబుతో జెప్పి త। చ్ఛదముల్ శోధన
జేసి దివ్యతరరత్నం బందు లేకుంటుటన్। గదలెన్ సింహము చన్నమార్గమున నా
కంసారి సానీకుఁడై॥ ఉ॥ గబ్బు వెడంద నోటశక వ్రజమీగలు మోగ్రియగా
ట్పుపై। ప్రబ్బి సటల్ జలింప బెను బాతులు గ్రద్దలు కాకులుం గరం। బుబ్బుచు ము
కుకలందర సమూఁడిచి మెకర్గ జచ్చి పడ్డబల్। బొబ్బ మెకంబు గాంచెయదు
పుంగవుఁడేగుచు గొంతదవ్వనన్॥ వ॥ కాంచి పంచత్వంబునొందిన పంచాస్యం
బు చెంగటికరుగుదెంచి యకాకంచనాంబరుండనుచర సంచయంబులన్ గనియిట్ల
నియె॥ క॥ సత్రాజితో్సదరునల। గోత్రగృహానికటసీమ గూలిచి యెచటన్। గా
త్రంబు వాయుసామజ। శత్రువడుగు జాడమనకు సర్వము చెలసెన్॥

చ॥ ఇదివోకయచ్ఛభల్ల నఖహేతిహతిం దెగటారినట్లు నాహృదయములో
నదో చెగనుడిచ్చటదచ్చరణాంకముల్ లభిం। చదు మణి ఈడ భల్లుకము జాడన బోఁ ఇ
తి మేని జేతిక। బ్బ దెయదిరండటంచు యదువల్లభుఁడేగుచు సుండెనయ్యెడన్॥ సీ॥ ఢ
క్కామహోగ్రఘాంఘాన్నినాదార్భటల్। భటులసందడి మోత్రబలసి పెరుగ।
బహుపదాతిచ్ఛటాపదపరాగములు పరాగముల్ ముసుగొందబ్రాకేదివికి। ధీర
సైన్యశకోటీరంపు వెలుగులు వెలుగులరాజిగుల్వియ్యమంద। నిశితవాలప్రభాసీల
వితానంబు నీలవితానమైనింగి బర్వ। నడచెయదు వృష్ణి కేకయాంధకముఖోరు। సై
న్యకంఖాణశఫపుటక్షతధరాధురాప్రభుగ్నస్ఫటస్ఫటిప్రభువతంసు। డగుచు హరి
భల్లుకేశ్వరునడుగు జాడ॥

శా॥ కాంచెఁ బంకజపత్రనేత్రుఁడలఋక్షస్వామిగుప్తాత్మమ।ధ్యాంచద్దివ్య
మణీపరిగ్రహణకార్యాయాతనై జాఁగ మో।దంచల్లాభకృతార్థభూధరనుతిధ్యా
నౌఘధీకృన్మరు। త్సంచారోగ్రనదద్గుహన్ గురుతరధ్వాంతచ్ఛటాధూర్వహన్॥
క॥ అలగహ్వరీధరమహా। బిలపర్యంతంబుఋక్షవీరుపదాంకం। బులుగలుగుట
దన్నికట। స్థలిదాశార్హుండుసానుచరుఁడై చేరెన్॥ ఉ॥ ఈగతిఁజేరికృష్ణుఁడునిజేష్ట
లనందరఁగాంచినేమనే। నీగుహఁజొచ్చిరత్నముఁగ్రహించివడిన్ జనుదెంతునిచ్చ
టన్। బాగుగనిల్వుఁడీయనియపారతమఃపటలీప్రవేల్లితో। గ్రాగబిలాంతరాళ
పథమందరిఁగన్ పృథుధైర్యశాలియై॥

క॥ భువనములుజడిసినాఁడు। ర్ణవముననొకమఱ్ఱియాకు నంబడియురులె
కుక్షియగుతరిభాసిలుమా। ధవుఁడలుకునెకొండ గవిబాదలుచీకటికిన్॥ ఉ॥ గ
హ్వరమందుఁగారుకొనిన గాఢతమచ్ఛటయోజనార్థమా- బాహ్వభిభూతశేషు
డగుపద్మదళాక్షుఁడు బోయిఁగన్గొనెన్। బహ్వరవిందముల్ మధుపపంక్తులురా
జమరాళముల్రథాం। గాహ్వవిహంగముల్గల మహాకమలాకరమింపుమీఱ
గన్॥ వ॥ వెండియుజెండమయూఖుండు దర్యఖండధ్వాంత మండలంబులంబు
రుడింపబహురూపమండితుండై జొచ్చెనోయనసముత్తాల ప్రభాపాళికాతి
వేలమణీజాలాలవాలంబులగు కూలంబులును। రంగదుత్తుంగతరంగాభంగడో
లాసమాలోలమరాళబాలికావళక్షపక్షాక్షీణ వాతోత్క్షేపితజలబిందుపరంప
రాసంభరితముక్తికా శోరవారంబులును। వదాన్యపురుషావదాతకీర్తిచ్ఛటా
ధాళధళ్యకాంతులందెగడుపాండురసితాభ్రఖండంబులు కాండాధిపతికనీరా
జనంబులీసమకట్టికమలావధూటిస్ఫాటికపాత్రలందు నాటించెనోయనదరీభా
గభాగమలినాబ్జకాంతోపలఫలకోపాంతకాంతంబులగుఫేనోత్కరంబులును।
సత్యలోకంబుపోలికకుశేశయజాతోద్యోతితంబై। వైకుంఠంబువడువునచక్రవి
క్రమప్రకాశంబై కైలాసంబుచందంబునభృంగ్యనిశాశ్రయంబై।సుగ్రీవసైన్యంబు
భంగిఁకుముదసంయుతంబై।సరస్వతీబాహుదండంబుగతికచ్ఛపీశోభితంబై। య
భంగామృతపూరంబయ్యునుభంగామృతపూరంబై। యవిసారాభిరామంబ
య్యునువిసారాభిరామంబై నారాయణతుందంబుగతి భువనపూర్ణంబైవెల
యు నజ్జలజాకరంబు గడచిముందర॥

సీ॥ పోవఁబోవఁగఁదోఁచె పుష్పితఫలితరుక్మమయరంభాదికక్ష్మారుహములు
జనజనబాడఁగన్బైమణిసాల సౌధగోపురసురాలయపథనాకరగృహములు । న
డువనడువఁజూడ బడెరత్నపట్టభంగిస్ఫ్యాత వరదీర్ఘికాచయములు। సాఁగసా

గంగగాంచగనయ్యె బహుచిత్రవర్ణముల్ గలిగినపక్షితతులు । నరుగనయుగంగ జూపట్టెననిశమఖిల। శాస్త్రచర్చాప్రథితకీరశారికాళు। లేగ నేగగనంబడిరిందుముఖులు। హర్మ్యభాగంబులందునారాయణునకు॥లయగ్రాహి॥ సారఘనసారసుపటీరముఖసౌరభవిహారపృథుభూరిగృహవారములనెల్లన్ । మీరియుమసారమణిహారపుహజారములఁజేరజనపంజరపుకీరనికరంబుల్। బేరెలుగుతోనితరహూయడిటుజొచ్చెనిపుడారసిగనుండనుచుసారెకువచింపన్। నేరుపునమించుసదగారములగొన్నిటినిధీరుడటు గాంచియదువీరవరుడంతన్॥ శా॥ కైలాసాచలశృంగమట్లలరురంగజ్జాంబవత్యంగనా। కేళీసౌధముపట్టభంగసరణింగృష్ణుండు పై కెక్కి-దల్లీలనెమ్మిచ్చుచులోని కేగికనియెన్ దివ్యప్రభాకాంతమున్ । త్రైలోక్యస్తుతిమంతమున్ వరశమంతంబున్ శుభాక్రాంతమున్॥చ॥ ప్రకటముగాకయుండపదపద్మములల్లన మోపుకొంచునం। దకధరుడేగి పైముడినిదావదలించగమూపుపైశమం। తకమణివ్రాలెఋక్షపసుతామహితాధరపద్మరాగమి। ట్లకుటిలవృత్తిభావిసమయంబునఁజేకురునన్న కైవడిన్॥ గీ॥ జాంబవత్పుత్రికాధాత్రిశౌరిగాంచి। బెగ్గడిలిఋక్షనాథునిబిలచినీదు । నందనీకేళికాకుర్దనమణిగొనగ। వచ్చినాడిటుదొంగజవమునరమ్మి॥క॥ అనియాక్రోశధ్వనిజే। సినవినియయ్యచ్ఛభల్లశేఖరుడురయం। బునసంవర్తాంతకుచా। ట్పునదస్థలికరుగుదెంచె। భూమిచలింపన్॥ చ॥ ఉరువడిజేరికృష్ణుగనియోరిగజారివసించియున్నకం। దరమునకున్ శశంబుగతిదల్పకమద్గృహమైనయీబిలాం। తరమునకేగుదెంచితిగదామరియంతటబోకరత్నత। స్కరతయొనర్పజూచితిరసన్ బ్రతుకంగగలావెదుర్మతీ॥ చ॥ తిరిపెముగాగ నేనడిగిదెచ్చినరత్నముగాదు లోకభీ । కరమృగరాజునొక్కెడనఖప్రహతింబెకలించికొన్నభా। సురమణిదీనిగైకొనగజొప్పడదెంతటివారికైననీ। వరయకవచ్చితౌ తొలుగుమా బ్రతుకంగదలంపుగల్గినన్॥మ॥ అరవిందాసనుసూనుడన్ బటుజవోద్యద్బాహుయుగ్మండదా। శరధిన్గారిచిత్రేతనాడసురులన్ జక్కాడిద్యావాధరాం। తరమందచ్చపుకీర్తినించినమహాధన్యుండనేనేజసా। నిరుపాయుల్ నరులేడపొమ్ము దయనెంతేనిన్నుమన్నించితిన్॥మ॥ అనిపలుకన్గనులెత్తినందతనయుండాభల్లుకస్వామితో। ననియెన్ స్వస్తుతిసల్పుకొంటివిఘనంబానేహరింజంపియీ। మణిజేకొంటమెరింగినిన్ను బలిమిన్ మర్దించి గైకోదలం। పునసేతెంచినబల్లిదుండనెటకున్ బోనీనురమ్మాజికిన్॥అనిపలుకుచు॥ శా॥ గానందుకున్న పైడికాశబగయుంగా జేసిసద్భూషణ । శ్రేణుల్జక్కగదిద్దిముంగురులనర్థింబైకిగీలించిక। ల్పానూనోగ్రఘనాఘనధ్వతనినాదాభీలదోఃస్ఫాలన। ధ్యానుండైయదుభర్తని

ల్చెవిలసద్దర్పాతిరేకంబునన్॥ చ॥ అతఁడనుమాటలన్ నిలచినట్టి తెరంగునుజూచి
లోహిత।ద్యుతులు గనుంగవం జెదర దోర్బలధుర్యుఁడు జాంబవంతుఁడ। ప్రతిమమృ
గేంద్రనాదవిసరత్రుటితాష్టదిశావశాధిప। శ్రుతిబిలుఁడై వడిన్నడచె శూరతగంస
విరోధిమీఁదికిన్॥ క॥ పరిఘుఁగొని జాంబవంతుఁడు। వరకౌమోదకినిఁ దాల్చి పాష్ణేయు
డుని। ష్ఠురతరకోపంబులఁ దా। కిరిలోకత్రాససమరకేళీరతులై॥ వ॥ యిట్లునజ్జాం
బవజ్జాంబూనదాంబరు లుద్దండసంవర్తకాండమార్తాండ మండలద్వయంబు
మెండున నభంగోత్తుంగభంగప్రతాడితవిహంగరంగంబగు తరంగమాలియుగం
బుభంగిప్రళయసమయకుపితయమయమళంబుకొమరున విలయవేళాభయంకర
శశాంకమౌళిఫాలస్థలనిర్యత్శిఖాలావద్యుగ్మంబుపోలిక నక్షీణపక్షంబులై సర్వక్ష
మావలయంబునం దారుకులక్షోణీధరద్వంద్వంబుచందంబునఁ గల్పాంతానల్పసాగ
రోదరవిముక్తోర్వియుగళంబుపగిది దగిలి చుట్టుపేరెంబుగాఁ బరచి చదలఁ ద్రువగద
లుద్రిప్పుచు పరిఘాఘట్టనంబుల వ్రాలుకీలాఘట్టంబులనంతరంగంబున బాంగారప
ముద్భటపద్ఘాతంబుల గోత్రాతలంబు గంపింప విశేషరోషోద్రిక్త దృక్తోయజవి
ముక్తరక్తప్రభాజాతంబులు ప్రద్యోతనాతపంబులరీతి వ్యాపింపఁ బ్రళయవేళోగ్ర
నిర్వ్యగ్గర్జాభీషణాన్యోన్యతర్జననిర్ఘోషణంబుల శేషగుహాస్థలంబులమార్మ్రోతలుపు
ట్టింప నాళీఘాదిపాదహతుల నురగపతి గుదులుకొన కూర్మంబు గ్రుంగఁగ గిరిరా
జోరుగగకుభిభంబులు దిటతప్పి చతిలబడ దరిమి చిత్రగదాసారణవిధంబులనుదుప
ధంబునకు వినూతనఖ్యాతి యుదయింప స్వస్వాభీలబలరయ విక్రాంతులు సమా
లోకిలోకంబునకద్భుతం బాపాదింప నంతంతకధికంబగు మదంబునన్ బొదలె
డు భుజాయష్టుల నిష్ఠురద్రవిణనైపుణిఁ బొగడ చండాట్టహాసంబుల నొండొరులనా
దరింపక నొండు దెసంబూన్చి యొండు వైపునన్ జబురుచు గాయంబు వంచించి వ్రే
టుదప్పించుకొను చు వీలయినతరి మహోత్తాలతాలప్రమాణంబులగు నిజసాధనం
బులచేఁ జెండుచు సానుమద్బిలంబునఁ గరిల్లు పెరిల్లుమని ప్రతిస్వానంబులీన మిథఃపరి
ఘాప్రహారంబుల నాగుచు నప్పుడప్పుడు ప్పరంబెగసి పయింబడఁ గుప్పించుచు వ్రేటు
మేనుమీఁద నాటనీక దాటి మగుడ। డాసి రోసంబార వ్రేసి మీసంబులు దువ్వుచు గట్టు
బోరియపైఁ బెట్టు తలలు ముట్టఘట్టించి దుముకుచు గట్టులుకన నట్టహాసంబు జేసి యిదు
గోబెట్టు బెట్టెద నెట్టు దప్పించుకుందువోయని మందలింపుచు నమందదర్పంబునఁ గా
లసర్పంబులగతి రోజియుతరేతరాయుధాహతుల గిర్యంతరకర్పంబు బగుల్చుచు
నిరుపురియపుగులభారమ్మునఁబడి గెదాల్పుటూడయనికిగడు మోపడరవృత్త భ్ర
మణాయత్తులైన డుచుచు దమతమ నొప్పిదప్పులకులుకక బెద్దదడవు గ్రద్దరితనంబున

య్యెద్దరుబోరు నెడ॥ మ॥ పరుషక్రోధముతోడ ఋక్షపతి గోపాలప్రభుం బూచియి। త్తరిని జీవము గొందునంచు బరిఘాదండంబు వ్రేయం మిణుం। గురులీలంబర తెంచు దానివిలసత్తూర్ణరోగ్రగా మోదకిం। జిరుసగ్గ్యపడ జేసియా త్రిభువనశ్రేణుల్ కష్టంబెగ్గిలన్. క॥ తన పరిఘువ్యర్థమైనన్। గని భల్లుకరాజువహ్నికణసంచయముల్। గనులన్ద్రొలుగగ సాలా। వనిజము బెగలించి వయిచె వనరుహనాభున్॥

గీ॥ దానిపొడిపొడి సల్పనాతండు రోష। వివశుడై చేరువ నెసంగు వృక్షతతులు। లాగికొని వృష్టి సేయ శైలధరుడాత్మ। గదవడిగ ద్రిప్పి చూర్ణంబుగా నొనర్చె॥ ఉ॥ చేరువవృక్షపాళులు నశించిన గండశిలాపరంపరల్। గ్రూరతవైవ దార్క్ష్యేతురగుండు గదోగ్రవిఘట్టనంబులన్। బారగ దట్టిభయిరవరవంబున నార్చె ఖగప్రతానముల్। జ్యోరుహపాళిజచ్చి ముదరాకుల చాడ్పున బిట్టుగూలగన్॥ మ॥ శిలలుం జెట్టులు శూన్యమైన పటుముష్టిం గ్రుమ్మరాగా గరో। జ్వలకౌమోదకి దవ్వగా నిలిపి సాళ్వద్వేషి రోషించి ఋ। క్షలలామున్ వడిడాసె మల్లరణకాంక్షన్ సాయుధాటోపులయి। కలహన్యాయవిదుల్ నిరాయుధులదాకంబోరు జన్యస్థలిన్॥

క॥ స్రష్టకొడుకు బూనినబలు। ముష్టిని దప్పించుకొని విపులసత్వమునన్। ముష్టిక విరోధ్యనుజుడు। తత్పృష్ఠంబుగ నెట్టె భువిజతికిలబడంగన్॥ క॥ బడిలేచి విలయకాలుని। వడువున గనులెత్తి వృష్టివల్లభు గనిక। న్గడలక వెడలెడు నిప్పులు। జడిమైమెగుహ నిండడాసె। సాహసవృత్తిక్॥ శా॥ దీనన్నీయసురార్తునంచ శనితో దీటౌ మహాముష్టికీలానైకంబులు వారనెత్తి శిశుపాలద్వేషి నేయక్ గడుం-దానిందప్పగ గ్రుంకితోనవిలసద్దర్పంబుతో విశ్వస్ప। ట్వానుక మల్లునదన్నె శౌరిగవినస్తోకస్వనంబీనగన్॥

వ॥ తాకిన సోలి తెలిసి వెండియు॥ సీ॥ బడలాగినను గిరిప్రతిముడై యదుభర్తమించియవ్వాలికిలంఘించి నిలచి। కేలెత్తి వ్రేయుచో గికురించి పీఫువైపున కేగియట సేయబుద్ధినిలిపి। మెరసి పైరౌమ్ము మీది కొడ్డుకయుండు ఘనముష్టితతులలోగాకనాగి। జొచ్చి రావంగి యాసునపిడికిలి కోటచాట నీకెట్టులాతట్టుబారి। వడిసిసిగబట్టుకొని రాగబాడవు గాగ। నెగిరి ముకురచెదర దన్ని దెగువ నురికి। జాంబవంతుండు కృష్ణుడీసరణి రణము। జేసిరిరువది యెనిమిది వాసరములు॥
క॥ నగధరుడష్టావింశతి। యగు వాసరమందు భల్లుకాధిపు మేనం। దగిలించె బిడుగుతునకల। దెగడు చెటుల ముష్టితతులధికరౌద్రముగక్॥ శా॥ ఆ వ్రేటుల్ మెయినాటి బెగ్గడిలి ఋక్షాధీశ్వరుండీఘనుం। డా విశ్వంభరుడౌటనిక్కమఖిలప్రాణంబులార్పక్ మహిక్। దేవప్రార్థితుడై జనించెననియం తే బుద్ధి యోచించిగ। ద్దావి

ర్గ్భావముడించి ప్రమోకేఁ విజయవ్యాపారికిన్ శౌరికిన్॥ ప్రమోకేఁ యిట్లనియె॥ చ॥ జయమధుమారణా వినుతచారణ సృష్ట్యవనాంతకారణా। జయగుణరంజనా దురితజాలవిభంజన సన్నిరంజనా। జయనతలోకరక్షక నిశాచరశిక్షక సర్వదక్షకా। జయశుభదాయకా గిరిశసాయక భవ్యవికుంఠనాయకా॥

సీ॥ నినుఁ బ్రాతమగవానిననఘువిష్ణుని ప్రభవిష్ణుగా దెలిసితి విశ్వరూప। ప్రాణప్రతాపధైర్యబలంబు లఖిలభూతంబులకీవ మార్తాండనిలయ। సర్వంబునకు సదాస్వర్గస్థితిలయంబు లెవ్వరు గల్పింతు రీవగాక। యింతటికొడయుండ వాత్మకుబరమాత్మ వీశ నీమహిమ నే నెరుగఁగలనె। మనువులు ప్రజాపతులును దామరసభవుడు। భవుడు దిక్పాలకులు శేషఫణిసమస్త। సురలు గ్రహాళిక పిలాదిసూరివరులు। తావకాంశజులగుట సత్యము ముకుంద॥

హరిపరమేశ సూరినిచయాచరితైకసమాధిభేదవి। స్ఫురితమహాంసధర్మపరిబోధ్యము భవ్యకపాలమార్గమం। దరయఁగలబ్ధమాత్రుడవునై సుఖివై దగునివిలక్ కళేబరము లకుద్భవస్థితివివర్ధనహేతువుగానొసంగితా॥ గీ॥ క్షితివినుతషడ్గుణైశ్వర్యయుతుడవైన। నీవు వెలుగుదాత్మారామభావమెనసి। యమితమాయామయుండవై। యఖిలసాక్షి। వై ప్రకాశింతువయ్యా చరాచరముల॥ సీ॥ తతగుణసర్గభావితుడవై నైకవిచార ప్రమాణవిస్తారములగు। తర్కశాస్త్రంబులకర్కశులగుచు దురాగ్రహవాదులయినట్టి విబుధ। సంతానవాదానుసరణపరంతములౌన స్తినాస్తీతిముఖ్యానులాప। ములసర్వమాయాప్రపూర్ణుండవై స్వకప్రకృతిచే గానంగబడక యుక్తి। గోచరుడవై విషయరూపకోటినలరు। దనిలభుగ్భ్రాంతిరజ్జువునందదోచు। పగిది ద్రవ్యాంతరముల బ్రపంచభావ। మగుపడియె బ్రహ్మమైననీయందశౌరి॥ అవతారదశకము॥ మ॥ శ్రుతిచోరాసురహృత్స్థలాసితపలస్ఫూర్తాంత్రబోనాగనం। చితవైవస్వతరాజవాసతరణిక్షిప్తాయత ప్రగ్రహాం। బలిదార్ఢ్యస్థితివ్రేలదేజరిలు శృంగాగ్రంబు బ్రహ్మాండభాం। డతటిన్ రాయలయాబ్ధిగ్రమ్మఁగవెసీన పాణివై కేశవా॥ మ॥ చరమాంగోగ్రనికర్షణ ద్రఢిమవజ్రకూరపాతంబు సం। స్మరణంబం దెడిమంద రాచలము భాస్వత్పర్ష పంబట్లు తే। జరిలన్ వీపున దాల్చి కచ్ఛపమవై సంద్రంబునందుండిని। గ్గరరించ్ఛ్రోళికనత్యయాషధపుగంబీవె మున్నచ్యుతా॥ తారోర్వీధరకూటభాసితసురేంద్రప్రస్థరంబట్లు మం। దత్క్షారుహదీర్ఘ పుష్పనివసన్మత్తాళిమాడ్కిన్ భవ। త్ప్రారభ్యప్రదనాగ్రిదేవమునగోత్రిందాల్పవే మున్మహా। వారాశింగిటివై హిరణ్యనయనప్రాణాశుగస్వా॥ సీ॥ కులగిరుల్ నాసికానిలవేగమున గందుకంబుల ట్లెగురుచు గడలఁదొ

ల్లి। చరణాహతినినదీశైలకానన సంయుతోర్వ రాగోళముల్భ్రాంతలూఁగ। చ
లితసటాఛటోజ్జ్వలవాతమునశింశుమారచక్రంబుబల్మారుడూల। నాళీకజాండ
భాండంబు ముహుముర్ముక్తవ్యక్తఘోరరవంబులనోడువార।నుగ్రనరసింహమూ
ర్తివై యొడసిభర్మ। కశిపుదేహంబుఖరనఖాగ్రములజించి। సరసభక్తప్రచారు
రాక్షసకుమారు। బ్రోవవే దేవదేవ సంపూర్ణభావ॥ మ॥ అళిద్రైమిషిన్నొక
పాదపద్మమునడాయన్ మచ్చయయిసత్వభూ। వలయంబొండొకయంఘ్రిదే
శమునసంభావింపనాకాశమం। డలముక్తష్మొతలమాక్రమించిబలినంటంగట్టివే
క్రిందికిఁ। బలిమిఁదోచినవామనున్నినుసదాభక్తిఁ బ్రశంసించెదన్॥ చ॥ ద
విలిప్రదక్షిణించితిగదా జగదాక్రమణుండవైననా। డవలవిరోచనాత్మజుడహం
కృతిదక్కి-భవత్పదాంబుజ। స్తవమొనరింపనాతనితో ద్వారముంబాయకనిల్చి బ్రో
తునం।టివిభువిభక్తిసాధ్యుడవునీవనవద్యకృపాపయోనిధీ॥ఉ॥సారవిలాసమూర
గవసంతపుమద్యు లగూర్చినై జవి। స్తారజయాంబుజావసుధపైబలుదోసిళులెత్తి
జల్లిన। క్షారసమస్తరాజనివహక్షత జహ్రదముల్ఘటించిత। ర్ధారలదీర్చితీవు
పితృతర్పణముల్ జమదగ్నిసూతివై॥

మ॥ ఖరవంశంబుననంటితాళములమ్రగ్గంజేసిహర్యుద్భవ। స్థిరదర్పంబు
హరించిఘోరవనరాశింజూడి మాద్యన్మహా। శరపుంజంబులవాయుజాతసహ
వాసపాథిధిచేరార్చిభా।స్వరమాత్వద్రఘురాడ్జనిప్రథితశుష్మంబెన్నగా నేర్తునే॥
మ॥ భవదుద్యద్భుజశౌర్యపావకసముద్ధ్వాంతస్ఫులింగచ్ఛటల్।దివికింబర్వైనవం
బ్రిలంబసురవిద్విట్ఛీర్షరక్తౌఘబిం। దువితానంబులు ఘోరముష్టినిహతిన్ ద్వ్యో
మార్గమున్గప్పనీ। భువివెల్గొందినరేవతీశుసుయశఃప్రోతాశునిన్గొల్చెదన్॥ మ॥అ
నిశాసాధ్యపురాసురీసుచరితవ్యాజైణదింభోళినా। య్యనబాఘోషధీవాగురాల
తనుదాయంజేసిబంధింపనే । ర్పునసంధించినకట్టుకంబమనసీబుద్ధావతారంబు
గం॥ భిబిబొల్పొందుసరోరుహోదరసుధీబృందారకత్మొరుహా॥ మ ॥ తతదోః
ఖడ్గసమీరుచేశబరమాద్యత్తరంధరాళుల్సనీ। కతలచ్ఛద్మవిహాయసంబునవిభం
గంబందికీలాలముల్। క్షితికింజిత్రముగానోసంగదురగశ్రేష్ఠంబుపైబొల్చునిఁ।
బ్రితఘుస్త్రంబునుతింతునోకలికి రూపావార్థికన్యాధిపా॥సీ॥కౌశికుజన్నంబుగా
తమిబన్నంబుభరియించెహరియించెగరుణనెవ్వ।డీశానుచాపంబుభృగురాట్ప్ర
తాపంబుగారించెవారించెగడిమినెవడు। ఖరనిశాచరరాజు సరసిజాప్తతనూ
జు।శిక్షించెరక్షించెక్షితినెవండు।తటినీశుతోయంబుదశకంఠుకాయంబునెండించి
ఖండించెనేఘనుండు। మాదృశాశ్రితకోటికినూవధూటి। నెలమిలాలించెబా

లించె నెవ్వడట్టి॥ రాఘవుడవీవెకావెపురాణపురుష। మరచినీకెగ్గుసల్పితిమరువ
వలయు॥ ఉ॥ దేవకిపట్టివై వరదదీనజనావనతొల్లి విశ్వసృద్దేవుడు డాసి వేడజ
గతీభరమార్పజనించినట్టిల। క్ష్మీవనితావిభుండవుసమాకతలంబులకంసముఖ్య
ర। క్షోవరులంభయంకరులగొందరగూల్చితవార్యశూరతన్॥ క॥ క్రీడయుపొలె
గువలయా। పీడోత్సాహంబడిచితివిగదకువలయా। పీడోత్సాహముగాగన్। నీ
రజసామ్రాట్తురంగనిశితరథాంగా॥ శా॥ నీవీయాదవమూర్తివయిఖలజనానీ
కంబులన్దుంపము। న్నీవిశ్వంభరబుట్టుదంచరసి మానీశావళుల్సెప్పగా। నే
వింటింనినుగంటినిర్మలుడనంటింమంటిచాణూరర। క్షోవీరాసుసమీరవారికకరా
త్మోద గ్రరగగ్రామణీ॥

చ॥ అనివినుతించినన్ ముదితుడైయదువంశవిభుండుజాంబవం। తునిని
జహస్త వారిజముతో సవరింపుచుగూర్మిబించవా। వనచరితుండవార్యుడవు
భక్తిపరుండవునీసమానులెం। దునుగలరయ్యయంచుకృపదొట్టినబుద్ధిబ్రియోక్తి
దేరిచెన్॥ క॥ అనియిట్లుశౌనకాదుల। కనువుగసూతుండుదెల్ప నాలించిముదం।
బునదేవిభావికథమా। కనఘావిననానతియ్యుమనిరకళాధరున్॥

శా॥ పాంథద్విడ్యమగర్వదుర్వహతమఃపద్మాప్తపద్మాప్తవా। గ్బంధుక్ర
త్వశనేణ్ణతిస్ఫురితపత్కంజాతకంజాతవా। తాంధోరోద్ధుతభుక్కిరీటకైకా
లోకకాలోకహృ। ద్గంధగ్రంధివిభేదనోద్యమనటత్సంధ్యానసంధ్యానటా॥ క॥
వీధ్ధారాటసఖయువి। ద్విడ్ధామకధర్మచిత్రవిగ్రహదనుభూ। రాడ్ధామకగోత్రశ్రుతి
గో।రుద్ధామనిధిరథచరణరుచిమత్కరణా॥ పంచచామరము॥ ప్రణమ్యమానధా
తృభూపురస్సరోదభుగ్గణా। గణప్రధానభక్తలోకగాఢరక్షణక్షణా। క్షణైక
మాత్రవిష్టపౌఘసంక్షయాదికారణా। రణద్గుణాఢ్యవాశిరెడ్డిరామయార్చనా
చణా॥౧౫౦॥

గద్య॥ ఇతి, శ్రీమత్కవితాచతుర తురగా వెంకయామరవాది రామ
యోభయకవిప్రణీతంబయిన శమంతకోదంతంబనుమహాప్రబంధంబునందు ద్వి
తీయాశ్వాసము.

సంపూర్ణము.

శ్రీ ర స్తు.

తృ తీ యా శ్వా స ము.

క॥ శ్రీదయితజధక్స్వార్యధు। రాద్రుద్ధృశవాశిరెడ్డిరామయభక్తా।సాది
తగోరంటపాౢ।సాదనివేశాపటద్దిశాసోమేశా॥గీ॥ అవధరింప్రముశౌనకాద్యఖి
లజటిల।వర్యులకుసూతుడిట్లనిబలుకునట్లు। సదయుఁడైకూర్మికృష్ణుండుజాంబవం
తు।నురుకరుణనాదరించి।గ్రమ్మరవచించె॥మ॥ దనరుస్మత్పురిలోననొక్కఁరుడు
సత్రాజిత్తుడన్వాడతం। డనఘుండైరవిగూర్చిచేసెతపమత్యాస్థఁసరోజాప్త
డా।యనకర్పించెశమంతకాహ్వయమణిఁతద్రత్నమేగోరితి।మ్మనివాడీననెజేరి
తంతటమదీయాగారమింపారఁగ॥గీ॥ కడిమిసత్రాజిదనుజుండుగాద్పవోని।హ
యము నెక్కిశమంతకంబురుతదాల్చి।కాననకాఖేటవృత్తిమైగదలిపోయి।రామివగ
నొందినన్నుఘోగముగదూరె॥ ఉ॥ తమ్మునికానలోపలహతమ్మొనరించిశమం
తకాఖ్యర।త్నమ్ముగ్రహించెగృష్ణుడుహితమ్ముగునేయనునిమ్నసూతివా। దమ్ము
లువచ్చ్రిపోంతరగతమ్ములు నైశితకంకపత్రపా।తమ్ములభంగిబొల్చినకతమ్మున
నేవనసీమఁజొచ్చితిఁ॥గీ॥ అరిగికాంతారసీమనాడాడఁగంటి। జీవములుజన్నహరి
నిప్రసేనుశవము।మరియుఁగనుగొంటినడిచిసామజవిరోధి। నొక్కఁచోవిగతాసు
వైయున్నదాని॥చ॥ అడుగులజాడనీగిరిగుహాంతరమేజొరబారివచ్చి।యిక్కఁడఁగ
నుగొంటినిమ్మణిని గావలెమా కిదిదీనివీడినఁ। నడివిడిపోదునీమదివిచారముమాని
యొసంగిపంపుమి।ప్పుడుదడవాయమత్పురికిబోయెదజాంబవదృక్షనాయకా॥ఉ॥
నావినివాడుపల్కెఁయదునాయకనాయెడనింతభేదపుఁ। భావమొనర్చ దేటికిఁబ్ర
పంచమునఁ భవదన్యమెద్దినా। జీవముసర్వవస్తువులుజేకొనసీయవికావె।ప్రేమ
నే।డీవుశమంతకంబుగొనియేగుముమత్తనయాయుతంబుగఁ॥ఆ॥అనివచించిస్వ
తనయాధాత్రిగనిజాంబ।వతినలంకరించివడిగదోడి। తెమ్మునాగనదిరయమ్మున
నెపథ్య।రచననూన్చిబుక్షరాజుకడకు॥క॥ కొనిరాజాంబవతీదే।వినిగనికృష్ణుండు
మోహవివశుండైగొ।బ్బునహర్షలతలుహృదయం। బనుపందిరిబ్రాకనిట్టులనివ
ర్ణించెఁ॥శా॥ శైవాలంబులనీటదోప్రిచిమఖవాశ్మశ్రేణులఁఘూసపుం। బోప్రివుల్

మెక్క గజేసిభూరిబలభృత్పుంజంబులందుర్గమ। గాత్రివాళింజరియింపబంచినలు
పూరంబంపువైధాళిధ। శ్యావిర్భావము లైదళంబులయిచెన్నారెన్ గురుల్దీని
కిన్॥గీ॥ దీనిముంగురులళులెసందియము లేదు। గానిచోనివిభ్రమరకఖ్యాతిబడయ।
నేమికారణమాననతామరసము। పైనెసగ నేల మేచకప్రభలనిగుడ॥గీ॥ ఈపెచె
కుకాలగురులయం దెల్లనాడు। ప్రకటమయ్యె మహాదర్శవైభవంబు। కంఠదేశంబు
నంటువ ర్తింబునందు। భళిభళీయబ్జభావంబుపొందుకొనియె॥ఉ॥ సారమసారరో
చులనెసంగెడుభూ ్రిమిషకార్ముకంబులన్। నేరుపుతోడనేత్రనవనీరరుహోచ్ఛలకం
కపత్రముల్। గూరిచిధాత్రి పాంథమృగకోటిజయించుచునీపెయావన। స్ఫారవ
నంబుబాయ కలశంబరవైరివిలాసమూ ర్తియై॥ గీ॥ కంధరోర్ధ్వస్థలమునప్రకాశ
మగుట। గళలనలరుటదీనివ ర్తింబునకును। శశిరకరమండలమునకుక్షితితలమున।
వేరుగానంగబడు నెభావించిచూడ॥గీ॥ సరసలావణ్యసుధనించిమరుడునిల్పి। నట్టి
దొప్పలెదీనిశుత్యవయవంబు। లట్లుగాకున్న జూచుమర్త్యాళికనిమి। షత్వమబ్బుట
యిదినిదర్శనముగాదె॥ ఉ॥ మారుడయారెస్వారిడుపహుమాయికిమందరసేయ
బోలునీ। సారసగంధివ క్త్రిమిదిసత్యము గానియెడన్ సదాశుకా। హారము లైదన
ర్చెడురదాంకుర దాడిమబీజముల్నవో। స్టారుణబింబపక్వఫలమచ్చట దేజరిలంగ
నేటికిన్॥ఆ॥ కలికినాసచంపకము గానియెడనీకు। ణాపదేశబంభరాళిపార్శ్వ।
ములనెసంగకంపమువహింపనేటికి। పరిమళంబులచటప్రబల నేల॥మ॥ కలకంఠీమ
ణిచన్నులదు ్రిలెసుమీ గాకున్న హారంబులన్। సెలయేరుల్ ప్రవహింపనెందుకొర
కక్షీణైణనాభిచ్ఛలెూ। జ్వలనీలాంబుదమండలంబనుసరింపంగారణంబేమిని। శ్చల
వృత్తస్థితిచేరసాస్పదతచేశ స్తంబు లేలయ్యెడిన్॥గీ॥ అంగజేందు ్రిందునిల్పియున్న
ట్టియావ। నామృతపుకుంభములెయిూమృగాక్షిచన్ను। లట్లుగాకున్న మెరుగునూ
గారుచిల్వ। సామిడాసివసించుట కేమికతము॥క॥ నాళీకయుతము లైనమృ। ణాళం
బులభంగియంగనకు పాణులతో। మేళనములగుచుమృదుబా। హాలతలలరారు
చుండుననిశమయారే॥ ॥ గగనముగాంచిమధ్యముగాంగతరంగపరంపరల్
నుడిన్। దగబరికించిసద్వళులు నాభిబిలంబునుసయికతంబురీ। తిగనినితంబమబ్జ
భవదేవుడు సృష్టియొనర్పబోలునీ। డుగనిటులుండు నేయివికడుంబ్రతిగన్గొనిది
ద్దకుండినన్॥ క॥ నిరతంబుజడస్థితిచే। శిరమె త్తకయుంటకదళి చెడెతొడలతో।
సరి [illegible]లకలజ్జా। భరమున గాకొండుకలదెపరికింపంగన్॥ క॥ భావజనిషంగ
కములో। భావుకరుచియుతములయిన। వరిపొట్టలోజం। ఘావయువముల్ జాం
బవ। తీవనితకుభేదమింత దెలియుమభళిరా॥

క॥ బురదంజనియించినపం। కరుహంబులుకఠినగుణముగలపగడంబుల్। గురువిందరత్నచయమీ। తరుణీపదయుగళమునకు దరమే ధరణిన్॥ మ॥ పగలేడంగనరాకదొంగలగతిన్ ధ్వాంతంబునం దేరికంటగరాకుండెడు చోటడాసిచను బెన్నుంజుక్కమొత్తంబులీ। నగవక్షోరుహపాదహస్తములవిన్నాణంబులౌగోళ్ళక్రాం। జిగిచేనోటమిజెందెగాకకలదే జేట్పాటొకండుర్వరన్॥ క॥ అనివర్ణించెడుయదునా। థునిగూడుకయున్నయెలుగుదొరగడకురయం। బునదాదిజాంబవత్యం। గనదోట్కొనివచ్చునట్టికాలమునందున్॥ ఉ॥ ఋక్షపపుత్రికన్గానియెసిద్ధసరోజదలాక్షుయాదవా। ధ్యక్షుజితాక్షురాక్షసజయవ్రతదీక్షునజస్రపాండుభూపక్షురమాసముజ్జ్వలితవక్షుబుధావనదక్షువిక్రమత్ర్యక్షునిజోదరాంతరగతామిత పద్మభవాండలక్షునిన్॥ చ॥ కనితలయూచిమెచ్చియిటు కావలెనోచిననోముపంటచ। క్కనిమొగడబ్బెనాకిపుడుకంతుజయింతవసంతులీడుగా। రనుపమరూపమందితనినారపురాతనజన్మవేళజే। సినమదగణ్యపుణ్యాముప్రవచింపగవచ్చునె బ్రహ్మకేనియున్॥ అనిమరియుదనలోనిట్లనియె॥ ఉ॥ లాలితశాతమన్యవశిలారుచిరంబఖిలాంగమింద్రశుం। డాలప్రతుండమెంతటిఘనంబనినవ్వభుజంబులున్నతిం। దేలెడుమూపులక్షులతిదీర్ఘములైశ్రవణద్వయంబుబె। జ్జాలబడందొడంగెను విశాలమువక్షమయారెవీనికిన్॥ గీ॥ రమ్యమగునీలమేఘసారంబుదీసి। వెసముసారరజము జల్లిపిసికిధాత। యుత్పలరసంబుతోబదునొసగివీని। జేసెగాకున్నగలదెయీజిగియొడలికి॥ ఉ॥ ఇందునిగేరునాస్యమున్మృగేంద్రునిహాస్యమొనర్చుగౌనుబల్। సందెడునల్పులైనిడుపుసాగినకుంతలముల్ గవాటము। ట్లందముగుల్కుచుండునురమమ్మక చెల్లశిరీషపుంజముక్ బందెముచేసిగెల్చుగదెపాదతలంబులువీనికారయన్॥

ఉ॥ వాతెరనొక్కిగుబ్బకవవక్షమునంగదియించిచేతులం। జేతులుదూర్చిపట్టితమిచేతదొడల్దొడలంబిగించివీ। తేతరచింతనై మరగియీతని కౌగిటిలోకిరానియ। జ్జాతదళాయతేక్షణకు జన్మమదేటికిరూపమేటికిన్॥ గీ॥ అనుచుసంజనితత్రపనైనతాస్య। యగుచుయదునాయకమణిహారాంతరగత। నాయకమణినిగనుపట్టినాతితదవ। లోకనావిఘ్నమున కెదలోననలరె॥ అంత॥ చ॥ అడుగులశోణకాంతులునఖాళిసితచ్ఛవులబ్జరాగపున్। దుడుముఁహీరపంక్తులుగదోచుచుభూమినొసంగదిక్కులం। దొడలిమెరుంగు దట్టముగనూనికడానియలందినట్లుగ। న్బడనుపమాతతోగలసివచ్చె సతీమణితండ్రిపాలికిన్॥ క॥ చనుదెంచినజాంబవతీ। వనితనుదొడమీదనిల్పివాత్సల్యముగా। బ్బనసూరముద్దుగొనిక్రు।

ష్ణునితోనిట్లనియె బ్రియవచోయుతుడగుచున్॥ సీ॥ విభుడయీశ్యామసుప్రథిత
ప్రసన్నభావంబుచెన్నారజేపట్టవయ్యా। యబ్జారిధారియీయార్యనేకీభవింపగ
జేయునీమేననగణితముగ।బ్రేమచేచతురాస్యయీమంజువాణినీమాటపట్టుననుం
చిమనుపవయ్యా।పద్మాభిరామయీపద్మినికరమునననంటియింపొనరింపుమభినవము
గ। నంబుజాంబకయీఋక్షపాత్మజాత। ననవరతకేళిదేలింపు మాస్థతోడ। న
సుచుమణిసహితంబుగా। దనయనపుడు। కృష్ణునకొసంగెనలభల్లుకేశ్వరుండు॥
క॥ తదనంతరమునగూతురి। వదనమువీక్షించిఋక్షవల్లభుడనియెన్। సుదతినీనో
ముఫలం। బిదుగోఫలియించెవిభుడుకృష్ణుండగుటన్॥ క॥ యికనిన్నిప్పుడుకోడం।
ట్రికమునకుంజొచ్చినట్టి। నిలయంబునకే। న్నికపుట్టింటికిగీరితి। ప్రకటంబగునట్లు
మెలగవలెనమ్మసుతా॥ మ॥ అనిబోధించికుమారికామణిని గృష్ణాధీనగావించి
ము। న్వనజాతాసనదత్తమైదగు విమానంబిచ్చివీట్కొల్పినన్। ఘనతద్రత్న పరం
పరాధికవిభాకాండోద్ధుతోగ్రాంధకా।రనికాయాద్రిగుహాందరించెహరిదా।రా
మాసమేతంబుగన్॥ ఉ॥ అంతకుమున్నెకందరముఖావనినిల్చినయాదవేడ్చమూ।
సంతతులారునారుదివసంబులుజూచి విభుండురామికిన్। జింతవహించిద్వారక
కుజేరి ప్రసేనునిజాడజన్నవృత్తాంతము శౌరిగహ్వరపదంబునజిక్కుటవిన్నవిం
చినన్॥ గీ॥ అప్పుడవ్వార్త నిర్ఘాతమట్లువీను। లందునాటినరాధాముఖాంగనా
ళి॥ దేవకీవసుదేవులు దీవ్రశోక। తప్తులైరెల్లపౌరులుతల్లడిలిరి॥ మ॥ కొడుకా
కంసముఖక్షపాచరులనుగ్గుల్జేసిలోకస్తులం! గడగుండ్లంబడనీకమన్చి పృథురా
కాచంద్రసాంద్రద్యుతిం। గడవంజాలెడుకీర్తులెల్లెడల శృంగారించియున్నట్టిని।
న్గడిగాక్రమింగనెగహ్వరాననమునన్। గ్రావేంద్రుడుగ్రాటవిన్॥ ఉ॥ గారవ
మంచియున్నచెలికాడునుమేనమరందిపార్థుడీ। ద్వారకకేగుదెంచి ప్రమదమ్మున
మాకడనిల్చిబావగా। రేరియటంచుమమ్మడుగనేమి వచింపగనేర్తుముగ్రకాం।
తారమునందుఘోరవసుధాద్రబిలంబునజిక్కెనందుమే॥ ఉ॥ గారమునీయడన్
మిగులగానిడియున్నలతమ్ములందిర। స్కారమొనర్చినిన్నువిభుగా వరియించిన
సాధ్విరుక్మిణి। వారిజగంధికొందలము బాపగజాలుదుమెట్లుసేగిము। న్నీరుద
రింపనేరుతుమె నీరజలోచనసాకుమారకా॥ మ॥ రతనంబుల్మనయింటలేవెను
తసత్రాజిత్తురత్నంబుగో। రితివివెందుకొకండుదుర్యశము బర్వించంగ దానిం
న్వని। షుర్భాతిగావింపగబోయి కొండగవిలోజిక్కొండితొమర్త్యుడీ। క్షితి
దానొకటిదల్పదైవ మొకటిన్ సిద్ధింపజేయుంగదే॥

సీ॥ తొలుతసత్రాజిత్తునిలయంబునందున్న। రతనంబుగాంచిగోరంగనే

ల। గోరితిబోయీకమీ రెగాక బ్రసేనుడరుత దాలిచి వేటకరుగనేల। నరిగెబో
కాంతారమందు గ్రకేసరిశాతనఖంబులజావనేల। జచ్చెబో సత్యమెంచకనిమ్మ
నూతియీయాదుషీరిత్రిసీమీద। దొలుపనేల దొలిపెబోయీయాచకటవినిదూరనేల।
గూరివెదకితిగాకంధకారభరిత। కుధరగుహజొచ్చనేటికికొడుకయిట్టి। కథకు
మణినీవడుగుటయేకారణంబు॥ఉ॥ గట్టుసొరెన్నిగాఢముగగార్కొనుచీకటిలో
నమార్గమి। ట్టట్టనిదోచకునిర భయమందిననంచితి వాకొ్కసింగముల్। రట్ట
డియెల్గురేండ్లజగరంబులు మ్రింగనొవంతనొందుచా। పట్టునమమ్మునేమియనిప
ల్కితివోకదహాతనూభవా॥ క॥ అనియివ్విధమునవిజనం। దనుడగుహరిగూర్చి
వగచుదల్లినితండ్రిం। గనిహలియోగాలోకన। మొనసీవచించెన్వివేకహితవాక్య
ములన్॥ మీరింత యుంగలార్చెద రూరకకృష్ణునిసుతునిగనూహింపకుడీ। నా
రాయణుండులోకా। ధారుడతనిమాయదెలియదరమేరికగున్॥సీ॥ పసికూననా
డురకసిచన్నులవిసంపుపాలతోనసువులుగ్రోలలేదొ। పిమ్మటబండిరేద్రిమ్మరి
నరకాలు జాడించిచిరునుగ్గుసల్పలేదొ తరువాతనలచుట్టుకరువలి రాకాసికు
త్తుకబిగియించిగూల్పలేదొ। యావెన్కనడుమగోలడ్డంబుగానీడ్చిపొడవులౌ మ
ద్దులుగెడపలేదొ। చంచువులజీల్చిబకునిమాయించలేదొ।కాళియోరగుమదమూ
డ్చిదోలలేదొ। యవిమనుష్యకృతంబులేయరుకదప్పి। కృష్ణుగూరిచివగవంగ।నేల
మీకు॥ ఉ॥ ఆతెరగైననీవరకహస్కరచంద్రులుబండిగండ్లుగా। భూతలమందు
డొల్లరెనభోవలయంబునమోతపుట్టదే। భీతిలరేహరిద్వరులు బెగ్గలమందవెది
గ్గజంబులు। భూతలొసంగవేధరకుడుతరముల్గతిదప్పికూలవే। సీ॥ అఘటిత
ఘటనావిహారుడంటకుజచ్చి। ప్రతికినసాందీపసుతుడుసాక్షి। యఖిలభారధురీ
ణుడగుటకుపసులకై కరమందునిల్పినగిరియెసాక్షి।సృష్టికరుండటంచెన్నుటకజహ్వా
తార్భకవత్సకప్రతిరచనసాక్షి। జగదవనుండనినెగడుటకడవిచిచ్చుమ్రింగిస
ఖులబ్రోచుటయెసాక్షి। ప్రళయసంరంభుడనుటకు బలవదసుర। మారణము
సేయుటయెసాక్షిమరచినారె। కృష్ణుడుజనించునెడజూపుస్వోర్ధరూప। మతడు
హరియనియూహింపుడాత్మయందు॥ వ॥ ఇట్లుబోధించినబలభద్రువచనంబులా
కర్ణించిదేవక్యానకదుందుభులూరడిల్లి కృష్ణోపసర్పణసమర్పితాత్మదృగ్వ్యా
పారులై యుండిరంత రాధాదిగోపవధూజనంబుఖేదోన్మాదులై వీడినకచభరం
బులతోవాడినమోముదామరలతోవడిబారుకజ్జలాశ్రుఝరంబులతోదిగజారునీ
వీబంధంబులతో పెకపెకలాడువేడినిట్టూర్పులతోతుకతుకనుడుకుపాటలాధరం
బులతోచిక్కులైనహారవల్లికలతో పెక్కువయిననిజసఖీసముచితాలాపంబులం

చేరికృష్ణకృష్ణేతివాక్యంబుల వెక్కివెక్కి వాపోవువారును తొల్లియదువల్లభుతో జూదంబులాడుతఱియతండోడిన క్రమాగతైణాంకముఖీ సురతంబు మానినిజపర్యంకంబునకే తెంచునట్లుదమరోటుపడ్డతదాజ్ఞావశంబుననుండునట్టులనుడిపికొని తారుజయించివిజయసఖుతోభోగించిన దంత్తయున్ దలంచివిలపించువారును। యదురాజన్యనందన్యకన్యాశ్లేష దోషంబాపాదించి పరాన్ముఖంబుగా బరున్నయెడనావెన్నుండు మన్ననచేలాలించి గాఢోపగూహనంబొనర్చుటలెంచియుమ్మలించువారును। చరమాంగంబునగిల్లంటునటింపమేఘులాదిపరిష్కారంబులుఁబొదలిడసల్పినపురుషాయితంబునకానందించి నందనందనుండు మెచ్చి బలుకుసల్లాపంబులూహించి యాహాకారంబులుసల్పువారును ఘనసారకృష్ణసారమదకాశ్మీరద్రవంబులతో జగన్మోహనుండగు ఖగాశ్వుండుస్వకపోలపాళికాకుచోపములరచించిన మకరికాపత్రనికాయంబులసోయగంబులు స్మరించి బురబురబొక్కువారును సారమసారవిభాసారస్యంది శరీరుండునుసుందరమందస్మితుండునుకురువిందకందళరదనుండునుశుండాలశుండాదండోపమానభుజాదండుండును। కుశేశయవిశాలనయనుండును। మణిఖచితమకరకుండలఘృణిధగద్ధగితగండయుగళుండును। నగునగధరునీజన్మంబున జూతుమేయనువారును। యీసత్రాజిత్తుగల్పించినయపవాదంబింతకు దెచ్చె నేయనువారును। నైపూర్వంబునశార్వాణీ సపత్న్యాధుర్యతనహార్యధారిని ప్రాణేశ్వరునిగా బడయుటంజేసి తత్ప్రసాదంబున యేతదాపదపనోదనంబగుననిదలంచి పంచముఖప్రియాకాంచనావసథంబునకే తెంచి విద్యుక్తప్రకారంబుగా బూజించికరకమల ఘటితనిటలతటులై తటిదాలోకనలప్పుడు॥

క॥ అంబేందుసుందరానన। బింబేమృదుగమన విజితపేచకవరకా। దంచేవసితకదంబక। దంబేనఃపాహియనుచుదండములిడుచున్॥ చ॥ గళములసుస్వరాళి సెలగన్వచియించిరి దేవిమాకమం। గళముగదమ్మమద్విభుడుగ్రమ్మరనింటికిరాకయున్నన। గ్గలముగదమ్మనీమహిమగాఢతదాశ్రితదుఃఖవార్ధికిన్। గలముగదమ్మనీకృపతమంగలకాలముసర్వమంగళా॥ శా॥ ఆలాపేందుముఖీరమాద్యమరకన్యాభవ్యసీమంతసం। ఘాలీధారుణకుంకుమాకృతపదోద్యద్దీధితీచంద్రమో। హేళీకుండలిధూమ్రలోచననరాశింద్రాసుదంభాసుర। వ్యాళకాళినతాళికింసురనగంబె నీకటాక్షంబిలన్॥ నిన్నసూయాదృష్టిగన్న కిన్నెరనాడుకన్నుగుడ్డుబుకదేగవ్వమాటికి। త్వన్మహాత్వంబుభావమున మెచ్చనిభృంగిదిటుదప్పితూడేతృణముభంగి। నీకపకారంబునేరపినదేవతల్నిరపత్సతాయో గమిరవ్వుకొన

రె। నీతోడకలహానకే తెంచినట్టి భండాసురప్రముఖులుహతులుగారె। తల్లినుత
దేవకాంతామతల్లి నీదు। పదము లెదనిల్పకున్న సంపదలుగలవె। పంచజనపాళి
కాపత్ప్రపంచమూడ్చి। సదయవై బ్రోవగదవమ్మ సదయమొనగి॥ చ॥ యిటు
లనుతింపుచుఁ జలరుహేక్షణలాగిరిధన్విరాణిచెం। గటనిడినట్టి ధూపములు
గారొనఁధూమపరంపరల్విశం। కటముగజేజరిల్లెవర గంధవహోచ్ఛలభర్తృది
క్పతీ। పటలకపోలపాళికలవ్రాసిన సన్మకరీచ్ఛదంబులై॥ క॥ వెండియుభర్తినో
నర్చన। ఖండార్చనకంబ మెచ్చిగరితలకనిచెన్। కుండలిశయనుడుయాదవ। మం
డనుడే తెంచునికరమణితో మణితోన్॥ గీ॥ అనవుడాగోపకాంగనాజనులుప్రా
వృ। డంబున స్తనితారవాహ్లాదినీల। కంఠములమాడ్కి నతులితోత్కంఠలైరి।
పార్వతీమందిరోజ్వలప్రాంగణమున॥ క॥ నింపారగనాపురిఘం। టాపదమున
పౌరజను లెనసిఘనవాద్యో। ద్దీపితరతు లెసగకుభ్ర। చ్చాపసతీమణికిమహాము
సాగించుతరిన్॥ సీ॥ మొదటప్రత్యగ్రణమదసంకుమదభూరిగంధగంధవహం
బుగ్రమ్ముకొనియె। దదనంతరమునను ద్గాడగుంజన్మంబు ఘణఘణత్కారసంఘ
ములుబలసె। నట్టిబిమ్మటనున మోహరయేముకుందాయయను నసలాపంబు
లావరించె।నాపిఱుందపురందరాశోదయారుణారుణఘృణిసమకాంతులుల్లసిల్లె।
సింగినాకకొంతవరకు మానిన్పపేత। హరియనుచుఘంటికాచ్ఛటలనుచునార।
దాదులనుచు మణివ్యోమయానమనుచు। జనములుగ్రీవులై చూడ శౌరివచ్చె॥
క॥ ద్వారకపీటిగజారి। ద్వారకనత్ప్రాంగణమునకల్లనజలద। ద్వారకమార్గ
మునజగ। ద్వారకరుడుశౌరిడాసె। సకుతూహలుడై॥ ఉ॥ డాసియురోహణా
చలవిటంకముడిగ్గుసచంచలాభ్రమ। ట్లాసుగుణాభిరాముడుమురాసురభేది ఖగ
ధ్వజుండురా। మాసముపేతుడైయలవిమానముడిగ్గిననాశ్రితుల్ సఖుల్। త్స్మ
నురులేగు దెంచియరుసంబలరారగగాంచి రత్తరిన్॥ క॥ కనుగొనిదండములా
లిం। గనములుదీవెనలొసంగనా కృష్ణుండం। గనతోనారోహించెన్।శినవీరానీ
తగంధసింధురవరమున్॥సీ॥కంసరక్షోవీరగంధేభహర్యక్షజయజయయనిభటు
ల్ సన్నుతింప।నఖిలదిశాకుడుంగాంతరంబులు వీరలనతులఢక్కోగ్రఘాంకృతులె
సంగ। నారట్టజాదివాహారోహులై పార్శ్వములను రాహుత్తుకోటులు నెలంగ-
తపనీయరౌప్యవేత్రంబు లెత్తుకుని ముందరకంచుకులు బరాబరులుసల్ప। సాత్యకి
సుపత్తమాత్తికఛత్రమూన। దండలను జేకితానుడుద్ధవుడుచామ। రములువీ
వంగద్వారకారాజధాని। రాజమార్గంబువట్టినారాయణుండు॥ రాజపథము
నరాగవారసతులాడ। నాడముంగలనాడ పౌరాళు లెల్ల। నడువసాగిరిసందీక

గడుముదంబు। దనరహార్మ్యస్థితాంగనాజనులు జెలగ॥ సీ॥ విధునిమీదను మంచివిమలతా కాసీకములుజల్లి జెల్లునంచలరెనొకతె। నీరదమూర్తిపై నెలతయొకర్తె తెఘనపుష్పంబులిడియెయిబిబోలుననియె। సర్వజ్ఞనౌదలచంద్రఖండములొకర్తె యతివవిదిర్చిబాగనుచునవ్వె। నలధనుంజయమిత్రనందుగంధముజిలికె। క్రమమిదియనిమెచ్చె కలికియోర్తు। మరియులాజాక్షతాదికమహితవస్తు। సమితిమేడలపైనుండిసకలభామి। నీమణులువృష్టిగావింపనిరుపమాన। విభవమునజేరె హరినిజలేశ్మమునకు॥ ఉ॥ స్వాయతనంబుజేరినరకాసురమర్దనుడాప్తబంధులం। బాయనికూర్మికౌగిటనుబట్టుచు తల్లినిదండ్రిడాసిబే్రి। మాయితబుద్ధివారిచరణాంబుజముల్నొసలంటమొక్కె-శ్రీ। రాయుధుపాదయుగ్మమునకంజలిసల్పెను భక్తియుక్తుడై॥ క॥ చచ్చిమరలజీవితుడై। వచ్చినవానిగనినట్లువసుదేవాదుల్। జెచ్చెరనక్కనజేర్చిరి। పచ్చనిదూవల్వదొరను। పరమప్రీతిన్॥ వ॥ వెండియు హేమచేలున్ గనికామపాలుండిట్లనియె॥ చ॥ రతనముదేదలంచివనరాజికిబోవుటయుంగతాసువయి। క్షితిబడియున్నవాజినిబ్రసేనుశవంబుభ్రమితవారణా। హితతనువుంగనుంగొను చగేంద్రబిలాంతరమందుజంటభ్భ। త్సతతివచింపవింటిమనుజాతదనంతరవార్తదెల్పు మీ॥ మ॥ అమరీసంఘములంగణింపదురగశ్యామాతతిస్మెచ్చదు। త్తమవిద్యాధరకాంతలందెగడు సిద్ధస్త్రీలనగ్గింపదీ। రమణీరత్నమునిస్తులాకృతినిగోత్రామధ్యమందీపెజ। న్మమునన్ధన్యతగాంచినట్టిఘనునిం। బద్మోదరా చెప్పుమా॥ క॥ అనవుడుమధుసూదనుడ। న్ననుజూచివచించె వినుమునావృత్తాంతం। బనఘాజెప్పెదనాగవి। జనిజనిబొడగంటినొకర్తెసరసిందొలుతన్॥ ఆ॥ దానిపాటిపోవగానంగబడెనొక్క। సాలమందుజొచ్చిసనగహారసౌధమెదుటదోచెజనియెకర్తె యలశమంతకముగంటినందుధర్మచరిత॥ ఉ॥ మానికమేగ్రహింపనొకమానినిరద్దియొనర్చెనంతజాం। బూనదశైలధైర్యుడునభోమణితేజుడునీరజాతభూ। సూనుడుజాంబవంతుడను శూరుడుడాకగపెకర్తె నాళ్ళుబో। రైవదదాహవంబున జయంబొదవెన్ దుదినాకునగ్రజా॥ క॥ ననుబ్రస్తుతించిస్వప్రియ। తనయనుమణినిచ్చి ఋతుధవుడంపగవ। చ్చినవాడననుచుసకలం। బును జెప్పిననచటివారుబొంగిరిమివులన్॥

క॥ ఆదటకృష్ణుడుజాంబవ। తీదేవినిపెండ్లియయ్యెదిరమగుగర్గా। వాదితశుభలగ్నమునబ। లాదియదుప్రభువులెల్లనానందింపన్॥

అంత॥ సీ॥ బంధురైశ్వర్య ధౌరంధర్యబంధూకృ తాంధకపరులకునం ధకపరులరిభుజాగర్వదుస్తరవనీహరణక్రియాదవులయినట్టియాదవులును। సకల ధర్మక్రమేచ్ఛలసస్యచయ వృష్టిపావనులగు వృష్టిపావనులును। ప్రకటాత్మకీర్తిందు ముకుళితాహితముఖాంభోజరాజులయినభోజరాజు। లాదిగాలతగవరులయినపార్థివ। వాగ్రణులు భాంధవులుహితులార్యవర్యు। లందరాస్థానమున దన్నునధికభక్తి। కలితులయికొల్వపేరోలగంబుదీరి॥ శా॥ రాజీవాయతపత్ర లోచనుడుసాంద్రప్రేమతోనపుడుసత్రాజిత్తుఁ స్వసభాంతరాళమునకుఁ రావించిమర్యాదగా। నోజింజారుసువర్ణపీఠమునఁగూర్చుండఁ నియోగించివే। రాజన్యాధికసభ్యులెల్లవినసత్రాజిత్తుతోనిట్లనుఁ॥ వ॥ అయ్యాభవదనుజువనిదునిమిశమంతంబుహరించినాడనని నీవొనర్చునిందాభారంబుభరింపనోపక తదన్వేషణాయత్తచిత్తుండనై కాంతారంబునకరిగితినందొకట సింహంబువిధివశంబుననీసహోదరుందెగటార్చి తదీయరత్నంబుగొనిపరచిననాహార్య ఖుంబుబుఖుమలాధ్యక్షుండగు జాంబవంతుండు జెండాడితద్గతంబగు శమంతంబుగైకొనియెనవ్వీరవరుపరాక్రమంబునజయించితదీయరత్నంబుదెచ్చి తినిదుగొగొనుమిచ్చెద దనదియొసంగినసాదివ్యరత్నంబు బుచ్చుకునిసిమ్మనంచనుండునితాంతత్రపాభరంబునలజ్జావతియునుంబోలె శిరంబువంచుకుని పశ్చాత్తాపంబు నొందుచుగృహంబునకుంజనిమనంబున॥

క॥ బలవంతునితోవైరము। కలిగెగదామెట్లుబ్రతుకకలవాడనికఁ। జలజాక్షునకప్రియముఁ। సలిపియవండైనమనగశక్తుండగునే॥ క॥ దురితాత్ముల దురితంబులు। దొరగించుమురారిమీదదురితంబిడు। దుష్కరశీలునిదురితపరంపరకునహో మేరకలదెపరికింపంగఁ॥ మ॥ ఇలనెవ్వారెటువంటివారయిన దూహింపగవేకూరక। జ్జలజాక్షేక్షణునేలదూరితిధనాసక్తుండుపైగోరముఁదెలియంజాలునెనర్ధలోభుడమదాంధీభూతచేతస్కుఁడం। గలుషాత్ముండజడుండనేమిటికినీకాయంబయోకాల్ప నే॥క॥భగవంతుడైనహరికిం। బగతుడనైతింజగంబుబదరగబడితిఁ। దెగువంజేసినఫలమిది। దిగులేటికిజేసుకున్నదిగుడువవలదే। శా॥ దూరాన్వేషణమాచరింపకహరిఁమర్వాక్యముల్బలికిదు। ర్వారాఘంబు ఘటించుకొంటినికనేభంగిఁ దదీయ్యాపముఁ। దీరుంనాయపరాధమేకరణిదైతేయారిసైరించునిం। పారంనాయడనాత డెప్పగిదినిత్యంబుఁ దయాళుండగుఁ॥ వ॥ అనిచింతించిసత్రాజిత్తుండు క్రమ్మరనెమ్మనంబున॥ ఉ॥ మామకమంతుంశాంతిగశమంతమణిఁ మరికన్యకామణిఁ। బ్రేమశుభాచరిష్ణునకుగృష్ణునకి

చ్చితదంఘ్రులందును। ద్దామప్రభక్తివార్లినకదా బ్రతుకటు సేయుచున్నని౦। కే
మిటిచకర్కా గాదితరవృత్తిని నాకిజనిశ్చయంబుగ౯॥ చ॥ అనితలపోశియంతసుష
మాత్తదిగంతమునాశమంతము౯। ననుచుజగామిటారిరతినాథుకటారినిసత్య
భామవా। ననుగుకుమారిదోడుకొని యాదవముఖ్యులుగొల్వరీవిషే। ర్కాన
గొలువున్నశౌరికడకుంజని మొక్కి వచించిదీనత౯॥ సీ॥సహచరీకృతగోపశాబ
కదంబకబక నైత్యభూధరప్రబలశంబ। శంబరాసురవైరిసంజననాస్పదపదయో
గపుణ్యీభవత్కువలయ। కువలయాపీడనకూర్రేభనాశకశకటదానవరాజజయ
నివాస। వాసవవర్షితోపలవృష్టివారణవారణరిపుసన్నిభప్రతాప। తాపకర
ఘోరతరదావదహనశమన। శమనజాదికబాంధవసఖ్యపరత। పరతమోస్త్రగ్ర
కంససంహరణకరణ।కరణజిన్నుతసద్గుణాభరణకృష్ణ॥

శా॥ దేవ స్తవ్యచరిత్రమునింవినుమదాంధీభూతత్తుండనై। భావంబందుభ
వత్పాభావముదలంప౯ లేకనిర్వ్యాజ్యమి। ధ్యావాదంబొనరించితి౯ మదపరా
ధంబు౯ గృప౯ సైచవే కావా చాళునినర్ధలోభుని తమోగ్రస్తు౯ ననుంబ్రోవవే॥
క॥ చేసినతప్పెడలగనే। దాసునినై తింకనన్ను దయజూడదగు౯। దాసునితప్పి
దివండము।తోసగియనుమాటనిజముదొరయింపుమయా॥ క॥ భక్తజనవత్సలుం
డవు। భక్తుండొనరించునట్టిపాపనిదానా। వ్యక్తాలోపములుదయా। సక్తి౯మ
రువంగవలయుజగదవనకరా॥ చ॥ ఇదెయపరాధశాంతికయిచ్చెద మత్ప్రి
యకన్యసద్గుణా। స్పదశుభలక్షణాంగి కులపావనినీచెలి నర్కాదత్తము। స్వదఖి
లవైభవాకరము చారుశమంతము గొంమటంచుభ। క్తిదనియనిమ్నసూనుశా
సగన్నారికి౯దనయామణిం మణి౯॥ చ॥ తమినతడట్లొసంగహరితత్తనయా
మణులంగ్రహించిహా। షణమునకుమారికామణినొసంగితి మాకిదిచాలుమాని
శాం। తమునననేకరత్నసము దాయములున్నవి గొమ్మటంచు బేర్చి। మమెసగని
మ్నసూతికిశమంతకరత్నమునిచ్చెగ్రమ్మర౯॥ఉ॥ అంతటసత్యభామనుపయామ
ముగావసుదేవరేవతీ। కాంతముఖాత్మబాంధవనికాయమునానతిగర్గముఖ్యకా।
ర్తాంతికకోటిచేత విదితంబుగనిమ్నజుసమ్ముఖంబునం। దెంతయుదైత్యసంహార
ణుడేర్పరుపించెనుసన్ముహూర్తము౯॥ మ॥ దనకు౯శౌరిప్రసన్నుడయ్యెదనసా
త్పర్యంబుసిద్ధించె।నంచువితాంతప్రముదాబ్ధిదేలుచునచ్చోవాసుదేవాజ్ఞనై। కొ
నియుద్వాహశుభప్రయత్నమును జేకూర్పంగ దానింటికిం। దనపేర్మింపుతనూ
జదోడుకొని సత్రాజిత్తుడేగె౯ వెస౯॥ క॥ ఇరుదెరగులవారపుడే। వ్వరివైపు
నవారవేయ వైభవమెసగం। బరువడిసమకూర్చిరిభా। సురవైవాహికస

మస్తశుభసామగ్రిన్॥మ॥అపుడప్పట్టణమొప్పెనున్నమితహర్మ్యస్వర్ణకేతూత్క-
రం।బుపవిత్రీకృతరంధ్రితేట్పథముసంఫుల్లస్రగాళీనిబ। ద్ధపురద్వారముభూరిచి
త్రరచనోద్యత్కుడ్యముద్వేలవా। ద్యపరీతంబుపయామవీక్షణస ముత్కంఠీభ
వత్పౌరమై॥వ॥ మఱియునిమ్మనందనుమందిరంబుచందన పంకపంకిలతలంబునుజ
లధరాయనసముచ్ఛ్రాయామేయకాయమాన నికాయప్రాపితంబును మౌక్తి
కరంగవల్లీతరంగితప్రాంగణంబున జారుగారుత్మతద్వారతోరణంబును విశం
కటరాంకపవితానసందానితంబును నక్షీణగవాక్షనిర్గతాగరుసామ్రాణికాధూ
పధూమఘనీభవద్ధూమస్తోమసందర్శనోదితాదభ్రనవాభ్రభ్రమసంభ్రమితపో
షితమయూరకలకాకలీకేకారవసంకులంబును అఖండపుండ్రేక్షుదండప్రకాం
డమండితంబును సముత్తంభితరంభాస్తంభవిలాసంబున నాభోగపూగనాగవ
ల్లీమతల్లికావేల్లితంబును వివిధసుహృద్బాంధవవసుంధరాసుధాంధస్సందోహ
బంధురంబును నశేషభూషావిశేషపుణ్యయోషాభూషితంబునుజారవారమనో
హరమనోహరాపారవార వారణగామినీనాట్యచాతురీవిరాజితంబును ననవ
ద్యవాద్యనిర్ఘోషణఘోషితంబును నై యగణ్యకళ్యాణమహోత్సవవితానంబున
కుదానకంబై సుమనఃపరిష్కృతంబుగావునసురాలయంబును ముక్తాభిరామం
బుగావునవైకుంఠంబును సహంసకగణక్వణనీపద్మినీభాసురంబుగావున సరోవ
రంబునురాజకుమారభూషితంబుగావుననలకాపురంబునుబోలియొప్పెనప్పుడు॥
క॥ సత్రాజిత్తునసుజ్ఞన్।సాత్రాజితిపెండ్లికూతుసగివినొనర్పన్।గోత్రామరపు
ణ్యాంబుజ।నేత్రల్సమకట్టుమిగులనెయ్యంబెసగన్॥చ॥ స్తుతమతిసత్యభామనువి
శుద్ధగృహాంతవిశాలవేదికాం। చితమణిపీఠసంస్థితనుజేసిధరాత్మభవాధరాత్మ
జా। పతిపరిణీతిగానములుపాడుచుబోడిమిశోభనంపుటారతులిడిశోభనాక్షత
పరంపరనౌదలరాల్చిరంతటన్॥గీ॥ కమ్మనూనియదలయంటెగొమ్మయోర్తు।నవ్య
గంధామలకమునలుగుబెట్టె।గలికియోర్తువిశుద్ధోదకములజలక। మార్చెనాస
త్యభామకునతివయోర్తు॥చ॥ పలువిడినొక్కనాతినునుపావడమైచడియొత్తిస
న్నపున్।వలిపెమొసంగెనొక్కతెసువర్ణమయాసనవాసమైనతో। య్యాలికివిని
లకుంతలములార్చినవాగరుధూపమిచ్చె వే।నలిఘటియించెనోర్తుమృగనాభికబొ
ట్టులలాటమందిడెన్॥చ॥ కలికియొకర్తుచందనపుగంధముమేననలంచెజగ్గుని। గ్గుల
దులకించుకాంచనదుకూలమునోర్తుకటిన్ఘటించెద। ళుక్కులగనిజంటముత్తియ
పుకుట్లజగాకుబుసంబునొక్కప। ల్కులవగలాడిచన్నుగవగుత్తముగాదొడిగెం
గుమారికిన్॥సీ॥ బాలికామణిశోణపాదనఖశ్రేణిలాక్షారసముబూసెలలనయో

ర్తు।జలరుహాననపాదములయందుమంజీరములుఘటియించె బైదలియొకర్తు। నెల
తగౌనునగింకిణీకనత్కనకకాంచీదామమమరించె జెలియయొకర్తు।చెలిభుజాపా
ణ్యంగుళులవరాంగదకంకణోర్మికల్ గ్రాసె సెనువిదయొకర్తు। వెలదికంఠంబునందు
గ్రైవేయకాచ్ఛహారవల్లులుగీలించెనతివయొకర్తు । మెలతసీమంతవీథిధమ్మిల్లమం
దు। జేరుచుక్కయుననసరుల్ జెరివెనొర్తు॥చ॥ క్రమమునబక్ష్మవీధికలకజ్జలరేఖలు
దీర్చెనొర్తుక।ర్ణములసువర్ణకర్ణికలొనర్చెనొకంగననాసికాగ్రమం।దమలపుటా
ణిముంగరలతొంగియొకర్తుఘటించెనిల్వుట। ద్దమురహిజేతికిచ్చెనొకతామరసే
క్షణసత్యభామకున్॥క॥ యీకరణిశుభోచితనా। నాకల్పాలంకృతాంగియై పా
ణిగతా।స్తోకాదర్శమునందా। త్మాకృతిగనుగొనుచునిమ్నజాత్మజయుండెన్॥వ॥
అట్లవైవాహికోత్సవోచితాపారపరిష్క్రియాపరిష్కృతంబును।బహుళసుహృ
ద్బాంధవాదిజనపరంపరాభరితంబును।నసాదవాదిత్రనినాదమేదురంబునగునిజ
భవనంబునభువనాధ్యక్షుండగు పుండరీకాక్షుండఖండకౌతుకంబున భవ్యగీతో
పేతమంగళారాత్రికాపూర్వకంబుగాసరసహరిద్రామలకచూర్ణాది శోభన
స్నానీయద్రవ్యంబులబున్యాంగనలొనరించునభ్యంగనంబంగీకరించిపీతాంబరధ
రుండును నాలేపితాంగరాగుండును నవీనహరిణమదతిలకాలంకృత లలాటఫల
కుండును చూళికావలద్బర్హిబర్హావతంసుండును వ్యక్తముక్తాదామకాముక్త
కౌస్తుభమణీధురంధరకంధరుండును మకరకుండలకేయూరకంకణకిరీట ప్రము
ఖనిఖిలభూషణభూషితావయవుండును వనమాలికాకీలితవక్షోభాగుండును నై
మొగంబునజిరునగవంకురింపబెండ్లికొడుకై యొప్పెనప్పుడు॥చ॥ కవిసెముహూ
ర్తమంచు వెసగర్గముఖద్విజులెచ్చరింపయా।దవపతితూర్యముల్ మొరయదారక
కీలితసైన్యముఖ్యసైం।ధవగరుడధ్వజంబగురథంబునమైకనకాంబరంపుచా।యవ
రలనెక్కిబొల్చెకుధరాగ్రవసత్సతటిద్ఘనాకృతిన్॥ శా॥ మ్రోలన్ భూర్యనివా
ర్యతూర్యచయముల్ మ్రోయంగనమ్మేటిపా। ర్శ్వాలన్ స్రగ్వ్యుతపుండ్రదండము
లుజంచచ్చామరవ్రాతముల్।గ్రాలంబ్రోన్నమితంబులై యుపరిభాగంబందుము
క్తాతప।త్రాళుల్ దీండ్రిలబెండ్లికిందరలెనబ్జాక్షుండుహర్షంబునన్॥క॥ ఆకరణిర
థారూఢుం।డైకృష్ణుడుదరలుటయురయంబునధృతనా।నాకల్పులగుచుబ్రేమో।
ద్రేకతనొండొరులదీవరింపుచుగూర్మిన్॥సీ॥ సొంపైనమాహురీకెంపుటంచారీల
నింపారుగొరులనెక్కువారు।నాణెముత్తెపుకుచ్చుటంచులపింజరీలేపారుపల్లకీలె
క్కువారు। హొంబట్టుపల్లాలహురుమంజికైజాలనెసగుహుమాయీలనెక్కు
వారు।నెరిరవల్ జెక్కినగొరెలునాగల్ గలచొక్కంపుటరదంబులెక్కువారు। నగు

చువను దేవనందోద్ధవాచ్యుతా।గ్ర।జాతశైనేయమకరధ్వజప్రధాన।యాదవప్ర
భులందరా మోదలీల।దానవాంతకువెను వెంటదరలిరపుడు॥ వ॥ ఇత్తెరంగునను
త్తుంగమాతంగతురంగశతాంగాదులారోహించి నిజపితృభ్రాతృప్రముఖనిఖిల
బంధుసందోహంబులిరుగెలంకులసమ్మదమ్మునగ్రమ్మికొనిచను దేర దేవకీరోహి
ణీరేవతీరుక్మిణీప్రభృతిశుద్ధాంతసంతతికమనీయతపనీయ డోలికాపాళికలుచర
మరస్థలినరుదేర నతితుములతమధపూమికాతమ్మ టపటహభేరికాశంఖ కాహ
ళ వేణువీణాద్యనవద్యసముద్యద మోఘనిర్ఘోషణంబులుదిక్కులబికటిల్ల। మం
జులంపుటపరంజిపళ్ళెరంబులబరిణయక్రియాసముచితాభంగమంగళద్రవ్యంబు
లుబూనివివిధప్రసాధనప్రభాప్రదీప్రతరవిప్రసువాసినీకాంత లేకాంతకాంతం
బుగగ్రంతగొనిపురోభాగంబుననురాగంబున రాగనకుంతితోతఱంరనుతఱం
తులగుచు వేదవిద్విద్వద్వతంసంబులుసజలజలధరధ్వానగంభీరభాషాఘోషణం
బులనస్తోకశ్రుతిస్వస్తులుచ్చరింప నందందవందిమాగధవైతాళికవారంబు దార
విరావంబులు దైవారకైవారంబులాచరింప భరతకళాప్రవీణగణికావధూమ
ణులుపొంగితాభంగురమృదంగదింధిమిధ్వనిపరంపరాపురస్సరంబుగదారమం
ద్రమధ్యమ త్రిస్థానజ్ఞానేరితగానపూర్వకంబుగనఖర్వపర్వధూర్వహతా మృదు
చరణకరకమలవిన్యాసంబులతోనఖండతాండవంబు మెండుకొనంజేయనమేయ
క్షణనిరీక్షణసమాయాతాపారపౌరజానపదప్రధాన ప్రజాబృందంబుసందడు
లజడియుదండనాథులభుజాదండమండితమండలాగ్రప్రకాండంబుల తళత్తళలు
చూపరులచూపులకుమిరుమిట్లుగొలుప బాంధవానుబంధధురంధర వసుంధరా
పురందరకుమారకపరస్పరోక్షిప్తంబులగునిద్దంపుగందవొళ్ళెల్లెడనుల్లెడల వడు
వునడరింప నింపునగృతవర్మాకౄరాద్యాత్మీయ ప్రియసఖులుబంగరుబెత్తంబు
లబరాబరులొనరింప నిట్లపరిమితవైభవుండై గోవిందుండమందానందంబునని
జనందనుమందిరంబుడాయఘంటాపథంబునజను దెంచునెడ॥మ॥తెనునిపాఱర
డించినజడున్దండింపకీభంగిమై। త్వాత్మనుబంధంబుసచాస్థిరంబుగదదీయ
క్స్వీకరించెనహో యిట్టిమహామహుండుకలడే చింతింపనంచజ్జలో
ర్విరిసేసజల్లిరిపురీసౌధాగ్రవుణ్యాంగనల్॥ ఉ॥ యాదవభర్తనిన్న
గానతిదప్పియిబంధుముఖ్యులా। మోదముతోగృతాదరణపూర్వముగానె
గుదెంచిమ।ర్యాదగదమ్మదోడుకొనిరాజను దెంచితదీయశోభనా। సాదని
నంపుమొగసాలశతాంగముడిగ్గివేడ్కతోక్॥ క॥ గవనిగలకాకలీరుతి।ధవ
ళింబులుచాడుచున్మదంబునముత్తై।దువలిడుశుభనీరాజన।నివహములంగీకరించి

నెరిహరాయతెసగన్॥ఉ॥ నిండినభక్తితోనఫ్రుఘునిమ్నజమంత్రివరుండొకండుకై।
దండయొసంగ నెయ్యమున దాగురుసోదరముఖ్యబంధుయు। క్తుండయిమందమం
దగతిగొన్నిబవంతులతిక్రమించిక్రృ।ష్ణుండరుదెంచెచి త్రమయసుందరభర్మవివా
హశాలకున్॥క॥ ఆలీలనువైవాహిక।శాలకుజనుదెంచినిమ్నజాతానుమతిన్।నా
ళీకాత్ముడుతపనీ।యాలఘుపీఠంబునందునధివసియించెన్॥చ॥పనివినిపేరటాండ్రె
లమిబాటలుబాడుచుగర్గునాజ్ఞమై।ననఘగుణాభిరామనుముఖార్జవనిర్జితసోమని
మ్నసం।దనతనయాలలామతనుధాళధళీపరసీమసత్యభా। మనుగొనితెచ్చిరార్య
జనమండలపూర్ణవివాహవేదికిన్॥క॥ సత్రాజిత్తుండంబుజ। నేత్రలఃప్రతిసీరబట్ట
నిఖిలమహావా। దిత్రంబులుభోరకొనం। బత్రివరధ్వజునకొసగెమధుపర్కం
బున్॥చ॥బహుప్రతిబంధమయ్యెదెరపద్మముఖింగనకుండనంచహా। యహర
హామున్నమస్తభువనౌఘములన్నిజదర్శనాప్తికై। తహాతహనొందజేయుహరి
దాదరుణింగనరామినంతలో।దహాతహనొందసాగనికతన్విలాసమునెన్నబో
లునే॥మ॥ దనుజారిశ్వశురుండనైతిననియాత్మంబొంగుచున్నిమ్నసం। దనుడాత్మ
ప్రియయిచ్చుక్రొంబసిడినిద్దాగిండిపన్నీటగాం।చనపాత్రన్జరణాబ్జముల్గడిగి
యాస్థందారవోసెన్గన। త్తనుభాధన్యననుంగుకన్యద్రిజగద్వ్యాపారికిన్శౌరి
కిన్॥చ॥ గొలగొలలాడుచున్గుములుగూడినధూటులుగొందరిచ్చతో। గెలకుల
జేరినిక్కి-దిలకింపుచునుండగగొందరింతులిం। పలరగనవ్వధూవరులనాణికడాని
మెరుంగురంగుల।గ్గలమగు మెట్టుపాలపుటికల్లదియించిముదంచితోన్నతిన్॥ క॥
చెలువల్జవనికవంపగ।గలికిజగానెమ్మొగంబుగానంబడియెన్।లలితశరజ్జలదా
వృతి।వెలువడివిలసిల్లుచంద్రబింబమువోలెన్॥చ॥ హరిగజగామినింగనియయారె
యొయారిముఖాంబుజంబునన్।సరవినిరీక్షణభ్రమరజాలములొప్పభుజామృణా
ళికల్।నెరయసురోజకోకములునిక్క-నఖాంకురకోరకావళుల్।బరగనెసంగునీ
తరుణిపద్మినిగాదెయటంచునెంచుచున్॥ఉ॥ భావిసమాగతప్రణయవైరహార
నునయాభిసూచకం। బైవెలయంద్రపానతముఖాంబుజమెత్తికరంబుసాశి
ప్రావలినుండితీసిగళమందునగర్గబుధోక్తమంత్రసం। భావనశౌరికూర్చె
మంగళసూత్రముగట్టెనిత్తికిన్॥చ॥కరముశుభతరంబెపయిగావలెనం
గువారుద।మ్మిరవురనెచ్చరింపుచువహించుహిరణ్మయపాత్రలందుని। ర్భర
మౌక్తికోత్కరపరంపరదోయిట్రగుచ్చియెత్తియెం। డారుదలబ్రాలుబోసు
నిఘృక్షళికన్హరియుంగుమారియున్॥శా॥భావ్యంఘ్రిగ్రహణక్రియాదిమము
బాదద్వయంబట్టెద। క్కేవుండచ్యుతుడింతిసన్నకలుదొక్కించెన్భవిష్యద్విత్తా।

సవ్యాహాహుతిసూచకంబుగనిశానాథాస్యతోడఁ మణే| దివ్యత్వీరివసించి ప్ర
ల్చెశిఖిభక్తిన్నాజముఃఖ్యాహతుల్ ॥ మ ॥ జలదాంతంబునసొప్పుజంచలగతి
శ్యామాచలోపాంతమం| దలిజ్యోతిర్లత లీలనీలమణిపొంతంబొల్చు క్రొంజ
ళువా| తళుకుఁ దీపవలెఁ మృగీమదము చెంతంగ్రాలుకాశ్మీరరే| ఖలలింకృష్ణ
నిపజ్జసత్యరహిమై గన్పట్టెనప్పట్టునఁ॥ సీ॥ పరిణమించిరిగర్గ గురుకులగ్రామ
ణి పరికరలితపటాగ్రబంధగరిమ । గావించిరతికౌతుకమునబ్రదక్షిణత్రయి
నాహుతిజ్వలత్పావకునకు| నంగీకరించిరి శృంగారిణీదత్త రాజోపచారనీరా
జనములు । ధన్య చిరుర్వరామరసమూహార్పిత సాశీర్వచోమంగళాక్షత
ములు । స్వీకరించి... శమపేళ్ళబంధు । వితతులుబురోధచేజదివించువీళ్ళు।
మొగ్గిరుభయప్రసు... ంఖ్యవృద్ధ । సకలబంధుద్విజాళికి సతియుబతియు॥
మ॥ వెలయఁ రెండుతెరంగులఁ గలదారల్ వియ్యంపుమర్యాదశో । భిలబ్రా
ధోక్తుల నొండొరుంబలుకుచుఁ బెండ్లిల్లనాళింపుసొం| పులబువ్వానుభుజించి
కప్పురపుతాంబులచ్ఛటాచర్వణం । బులుగావింపుచునిష్టకేళికలనా మోదాత్ము
లైరందరుఁ ॥ మ ॥ స్వసుతాకృష్ణులకుఁ వివాహమహమంచ్ఛచ్ఛేషహోమ
క్రియై| కసమాప్తింబరిపూర్తినొందుటయునా గామీశగేహప్రవే| శసమగ్రా
ర్తినతాశ్యమైవనరునా సత్రాజితిఁ స్వాంకమ । వ్యసమాసీనను జేసిగద్గతిక
సత్రాజిత్తుతానిట్లనుఁ॥

క॥ తల్లీసమస్తసుగుణమ| తల్లీనాయల్లుడయ్యె దనుజారిజగ| ద్వల్లభు
డుయుష్మదుదయము| వల్లనహోమతుకులంబు పావనమయ్యెన్॥ క ॥ పుట్టిని
లుగల్గు నెడసిరి| యిట్టులమగునత్తవారి యిల్లాదవెజగ । త్పట్టభద్రుండు దేవకి|
పట్టిమగండయ్యెనీకు భాగ్యముగాదే॥ ఉ ॥ ఉమ్మరనేలనమ్మయొక యూరిన
యుంటమికాదటమ్మమా । యమ్మభవత్సుఖంబనయమారయుచుండెదమమ్మనీ
కభీ| ష్టమ్మగుసొమ్ములెల్ల ననిశంబొనగూరిచిపుత్తునమ్మవే| గ్రమ్మరనిన్నునిచ్చటి
కొనివచ్చెదనమ్మపుత్రికా॥ వ ॥ అనియూరడంబల్కి వెండియునిమ్మజుం
॥ సి ॥ పాంసులగానివిశ్వంభరాసతిలీలబంకమొందని సురాపగవిధ
వేళ్ళజూపబడకొప్పిన యరుంధతిపోల్కె చపలగానిసరోజసదనభంగి|
నఘ్నతబొరయని సతి రేవస్వపతినివీడని సంజ్ఞపగిది| పెనిమిటివిడిధాత్రి
సతవిధానమాట పాల్గానిబ్రాహ్మణికరణి । శాంతినచ్ఛతసచ్చర్యసంప
యనతిశయప్రేమ సాధ్వీతనతులచతుర । వచనరచనలబాగడొందవలెగద
మ్మ| తనయయత్తింట సువివేకతానిరూఢి॥ చ ॥ పరగనినాభినందనమ్మెపద్మిని

సరాగదృష్టితో। వరసహకారవృత్తి నెడబాయని దేకలకంఠిచా(ప్రయ।
నోవికాసమును జెందిన దేలతకూనసన్నునో। హరుకళలంటిగూడున దె
ధ యశ్యామగదమ్మకోమలీ॥ సీ॥ ప్రాణేశుతోడ నేపట్టున నెదిరించిమాఱు
పలుకకుమత్తమామలకును। సమధికశ్రద్ధనిచ్చలు సేవ సేయుముచావమరుదులప
ట్లభయముకలిగి వర్తింపుమింపలరసపత్నులతో మైత్రిసల్పుముత్సుకతవదినె।
మరదం(డ్రచోటసన్మార్గంబుపాటింపు మెలమి నేరాం(డ్రతో గలసిమనుము। బాం
ధవులయందు ననురక్తిబాటింపు మ్మాణ(ప। వరులయందుననతిభక్తి నెరపుమాత్మ।
నెట్టిసంపద్విపత్తులనేనిధర్మ। తత్పరతమానకమ్మ నాతల్లికాన॥క॥ అనిబుద్ధిగ
రిపి(ప్రేమం। బునబెక్కరణంబులనుగుపుత్రికినిడిపు। త్రానిదేవకికిన్వసుదే। వున
కున్। (మొక్కించితమిదవుల్కాననియెన్॥మ॥ భగవంతుంగలుషాపహర్తను
జగద్భర్తజగత్కర్తనే। సుగుణాత్ముల్గనిరట్టిలోకవిదితుల్సుశ్లోకులైనట్టిమీ
దగువియ్యంబులభించెనాకు నహహాధన్యుండనైతిం (బ్రియం। బుగనైకొండనియ
ప్పగించెనుపధా పూర్వంబుగానాత్మజన్॥

ఉ॥ఆవిధిబుత్రి దేవకికినవ్వసుదేవునకొప్పగించి। చింతావృతబాష్పవార్ణ
యనమ్మెతనకున్ వెసమ్రొక్కుపుత్రికిన్।దీవనలిచ్చితద్విరహదీనతనుండినమాను
గారిచే।నావనజాక్షుడింపెసగనానతిగైకొనిసంభ్రమంబునన్॥ శో॥ సంతోషి
భవదాత్మవర్గమును(బస్థానంబు సేయించియే। కాంతోద్ధర్షితవృత్తిదానునుశ
తాంగంబెక్కగా నేస్తవుం। గాంతల్వేడుకసత్యనాహరిశ తాంగంబందు నెక్కిం
ప గా।నెం తేవెల్వడిశౌరిబాంధవచమూబృందంబులే తేరగన్॥ సీ॥ ఉపరిప్రదేశ
సాంద్రోన్నమితస్వచ్ఛముక్తాతపత్రసమూహమెసగ। నూరెలగజతురంగాగో
హులైయాత్మబంధువర్గంబులుబలసిరాగ।ప్రాగ్భాగమందునపాణివిన్యాసాదు
లవరలాసికలులాస్యంబుసలుప। రోదసీకుహరంబుభేదిల్లభోరునవివిధవాద్యధ్వ
నుల్విస్తరిల్ల।దండనాధులుహుంకృతిధ్వనులసంద। డులనడంచుచునెల్లరండున
పింప।గృష్ణుడానందవిభవవర్ధిష్ణుడగుచు।మందగతియెప్రవేసించెమందిరంబుము
వ్విఘంబునగృశావలగ్నతో శుభలగ్నంబున గృహప్రవేశమంగళంబంగీకరణీర
హప్రవేశోత్సవంబు సేయించి వందిగాయకనాటకజనకోటులకు మంత్రిమో।
తదండనాధయూధంబులకు హితప్రియబాంధవవర్గంబులకు తత్తదుచితచారీల
రంబుల నవీనతారహారజాంబూనదాంబరమణికాంచన వస్తువాహనాద్యకీల
దానంబులసత్కరించెనంత॥ చ॥ తరుణియుసుందరాంగియునుతన్వియునా
యునాటచేగదా।ధరుడెదసత్యభామ మెడతద్దయుగూరిమిహత్తియుత్తలో। దవ

యెపుడేమిగోరునదితప్పకయప్పుడెసంఘటింపుచా। గరితనుగూడికామిత
బులనొందుచునుండెనెంతయుఞ్॥ సీ॥ రుక్మిణీవంభసరోజినీహేళిసత్యా
యోదాగమంబు। జాంబవతీవశాసమదేభమరఱకన్యామల్లికానిదాఘావసర
ము। లక్షణోత్పలినీకళానిధిమిత్రవిందాసరసీవిశదచ్ఛదంబు। భద్రాతరంగిణీపా
దోసిధానోత్తమముసుదంతాపుష్పమాలికాళి। సకలగోపవధూటీమృషావనీప।
రంపరామధుమాసమైప్రబలసౌఖ్య। వైభవంబనుభవించెనవ్వాసుదేవు। డఖిల
లోకావనపరాయణాత్ముడగుచు॥క॥ అనియేతదఖిలచరితము। వినయంబునసూ
తుడార్యవినుతగుణుడుతె। ల్పినవినిహర్షోత్కర్షం। బునదేలిరిశౌనకాదిమునికుల
వర్యుల్॥క॥ శమనీశమంతకోదం। తముచదివినవినినవ్రాసినఞ్వారలకుఞ్। సమధి
కశుభవిభవంబులు। కమలదళాక్షునికటాక్షగలనలభించుఞ్॥ఆశ్వాసాంతము॥ఉ॥
యక్షపమిత్రమిత్రతనయస్మయశిక్షణదక్షదక్షయ। జ్ఞక్షయకారికారిపరిషజ్జయ
ధామనికామకామధ। గ్వీక్షణహేతిహేతినిధివిఘ్నవిలాస్తవిలోకలోకసం। రక్షణ
ధీరధీరవనరంజనమాధవమాధవప్రియా॥క॥ కటకదురగరజతాచల। కటకచర
సమచ్ఛకీర్తికలితాఖిలది। కఱటకపటుశరవిదారిత। కటకత్రయదనుజవారకలు
షనివారా॥తోటకవృత్తము॥ కరుణావరుణాలయకర్మరహ్యా। చ్ఛరణాశరణాగ
తసంస్తుతిత। మ్యరుణాయరుణద్యుతిహాటిజటా। భరణాభరణాశనపాండు
విభా॥

గద్య॥ ఇతి, శ్రీమతఱవితాచతురతురగా వెంకయామరవాది
రామయోభయకవి ప్రణీతంబయిన శమంతకోదంతం
బను మహాప్రబంధంబునందు సర్వంబును
తృతీయాశ్వాసము సంపూర్ణము.